ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం
: fb.com/vaartha Digital

కపిల్ చిట్స్ మీ వెంట ఆనందం మీ ఇంట
KAPIL GROUP
కపిల్ చిట్స్
Visit Us: www.kapilchits.com
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam
16-11-2025 ఆదివారం సంపుటి: 31 సంచిక: 285 పేజీలు: 10+4 వెల: 8.00

# ఇంధన రంగంలో సైబర్ భద్రత


శనివారం విశాఖలో ఎనర్జీ సైబర్ రెజిలియన్స్ సెంటర్ ఎంఒయు కార్యక్రమంలో పాల్గొన్న సిఎం చంద్రబాబు, మంత్రులు నారా లోకేష్, గొట్టిపాటి రవికుమార్, ఫ్రాంటియర్ టెక్నాలజీస్ ఎండి జెరెమీ జర్గెన్స్, సిఎస్ కె.విజయానంద్

## ఎఐ ద్వారా విద్యుత్ పంపిణీ, సరఫరా నష్టాలు తగ్గించే చర్యలు

## ఎక్కడికక్కడే విద్యుత్ ఉత్పత్తికి ప్రణాళికలు

## సిఇసిఆర్‌సి ఏర్పాటుపై ఎంఒయు కార్యక్రమంలో సిఎం చంద్రబాబు

## వరల్డ్ ఎకనమిక్ ఫోరంతో రాష్ట్రం కీలక ఒప్పందం

## తక్కువ ఖర్చుతో నాణ్యమైన విద్యుదుత్పత్తి: మంత్రి లోకేష్

**విశాఖపట్టణం, నవంబరు 15, ప్రభాతవార్త:** ఇంధన భద్రత కోసం మెరుగైన రక్షణ విధానాన్ని ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. ఇదే సమయంలో టెక్నాలజీని వినియోగించి ప్రజలకు లబ్ది కలిగేలా విద్యుత్ ఉత్పత్తి, సరఫరా వ్యవస్థలు ఉండాలని అభిప్రాయపడ్డారు. శనివారం సీఐఐ భాగస్వామ్య సదస్సులో భాగంగా ఇంధన భద్రత, విద్యుత్ రంగంలో అధునాతన టెక్నాలజీ వినియోగం కోసం రాష్ట్ర ప్రభుత్వం వరల్డ్ ఎకనమిక్ ఫోరంతో ఒప్పందం కుదుర్చుకుంది. సెంటర్ ఫర్ ఎనర్జీ, సైబర్ రెజిలియన్స్ సెంటర్ ఏర్పాటుపై జూనినీతో ప్రభుత్వం ఎంఓయూ చేసుకుంది. సీఎం చంద్రబాబు సమక్షంలో ఈ ఒప్పందం చేసుకుంది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ 'ఇంధన రంగంలో అవసరమైన సైబర్ రక్షణ వ్యవస్థలను కూడా తయారు చేసుకోవాలి. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు జూనినీ ముందుకు రావడం సంతోషం. ప్రపంచం అంతా గ్రీన్ ఎనర్జీ వినియోగం గురించే ఆలోచన చేస్తోంది. 160 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీని ఏపీలో ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. అతితక్కువ వ్యయంతో విద్యుత్ ఉత్పత్తి చేసి సరఫరా చేయాలనేది ప్రభుత్వ ఆలోచన. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ సంస్కరణలు చేసి వినియోగాన్ని పెంచగలిగాం. ఏఐ లాంటి టెక్నాలజీ వినియోగం ద్వారా విద్యుత్ పంపిణీ నష్టాలు, సరఫరా వ్యయం తగ్గించాలి. అప్పుడే ఇంధన రంగంలో సుస్థిరత సాధ్యం అవుతుంది. వ్యవసాయం, వాణిజ్యం, పరిశ్రమలు, గృహాలు ఇలా అన్నిటికీ ఇలా ప్రతి రంగానికీ విద్యుత్ అవసరమే. ఈ మేరకు విద్యుత్ డిమాండ్‌ను >>2



# ఇంటికో పారిశ్రామికవేత్త ప్రభుత్వ లక్ష్యం

## ఎపిని భారత్ టెక్ రాజధానిగా మారుస్తాం

## ఆర్‌టిఐహెచ్ సమ్మిట్‌లో మంత్రి లోకేష్

## ఆరు సంస్థలతో ఎంఒయు

**విశాఖపట్నం, నవంబరు 15 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ ఇప్పుడు ఒక కీలక మలుపులో ఉంది. అభివృద్ధి, పరిపాలన, భాగస్వామ్యాన్ని నేడు ఇన్నోవేషన్ నిర్ణయిస్తోందని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఆర్ టిఐహెచ్ – వన్ ఫ్యామిలీ వన్ ఎంటర్ ప్రెన్యూర్ –ఇన్నోవేషన్, ఇంక్లూజన్ అండ్ ఇంపాక్ట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అనే అంశంపై సిఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్‌లో జరిగిన సదస్సులో మంత్రి లోకేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ కుటుంబానికి ఒక పారిశ్రామికవేత్త తయారు కావాలన్నది మా విజన్. దీనిని కొంతమందికి మాత్రమే దక్కే హక్కుగా కాకుండా ఆచరణీయ మార్గంగా చూడాల్సి ఉంది. 2029నాటికి ఆంధ్రప్రదేశ్‌ను ఇన్నోవేషన్ ఆధారిత రాష్ట్రంగా మార్చాలని మేము కోరుకుంటున్నాం. ఈ రంగంలో 20వేలకు పైగా స్టార్టప్‌లు, లక్ష ఉద్యోగాలు, 10 ప్రధాన రంగాల్లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లను ఏర్పాటు చేయడం మా లక్ష్యం. ఇది కేవలం స్టార్టప్ ల సంఖ్య గురించి మాత్రమే కాదు. విద్యార్థులు, ఎంఎస్‌ఎంఇలు, భారీ పరిశ్రమలు, ప్రభుత్వంతో సహా అందరిలోనూ ఇన్నోవేషన్ మైండ్ సెట్ కల్పించే మా ప్రధాన ధ్యేయం. మీ కలలు నిజం కావాలంటే ముందు కలలు కనాలిమీ కలలు నిజం కావాలంటే ముందు కలలు కనాలని ఏపీజే అబ్దుల్ కలాం గారు చెప్పారు. 90వ దశకంలో చంద్రబాబునాయుడు గారు కూడా ఇంటికో ప్రొఫెషనల్ గురించి మాట్లాడారు. ఈ రోజు కుటుంబానికో పారిశ్రామికవేత్త గురించి మాట్లాడుతున్నారు. ప్రతిభను గ్రామ స్థాయిలోనే గుర్తించి వారి ఆలోచనను పెంచడంతో పాటు వాటిని అమలుపరిచే విధంగా >>2

## ఎర్రచందనం అక్రమరవాణా నిరోధానికి

# ప్రత్యేక టాస్క్‌ఫోర్స్



## పోలీసు, అటవీశాఖల మధ్య సమన్వయం ప్రధానం: డిసిఎం పవన్

**విజయవాడ,నవంబరు15,ప్రభాతవార్తప్రతినిధి:** ఎర్రచందనం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రకృతి ప్రసాదించిన అమూల్యమైన సంపద అని ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. పర్యావరణపరంగానూ, ఆధ్యాత్మికంగానూ, ఆర్థికంగానూ దీనికి ఉన్న ప్రాధాన్యం అపారమైందని ఏపీ ఉపముఖ్యమంత్రి అన్నారు. దీన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉంది. పవన్ కళ్యాణ్ శనివారం మధ్యాహ్నం అటవీశాఖ ఉన్నతాధికారులతో ఎర్ర చందనం పరిరక్షణ, అక్రమ రవాణా నిరోధానికి ఉన్న మార్గాలపై టెలీకాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడు >>2

# సిఐ సతీష్‌ది హత్యేనా!

## సీన్ రీకన్‌స్ట్రక్షన్ చేసిన పోలీసులు

## ఘటనా స్థలంలో మరిన్ని ఆధారాల కోసం అన్వేషణ


వివరాలపై ఆరా తీస్తున్న సీఐడీ డీజీ రవిశంకర్ అయ్యన్నార్

**తాడిపత్రి, నవంబరు 15, ప్రభాతవార్త:** తిరుమల పరకామణి చోరీ కేసులో కీలకంగా ఉన్న సీఐ సతీష్ కుమార్‌ది హత్యేననే దిశగా పోలీసులకు పలు ఆధారాలు లభిస్తున్నాయి. అనంతపురం జిల్లా తాడిపత్రి సమీపంలోని కోమలి వద్ద శుక్రవారం ప్రాణాలు కోల్పోయిన పూర్వ అసిస్టెంట్ విజిలెన్స్ సెక్యూరిటీ అధికారి(ఎవిఎస్‌వో) సతీష్ కుమార్ కేసును పోలీసు ఉన్నతాధికారులు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. పరకామణి కేసును విచారిస్తున్న >>2



# నేడు విజయవాడకు సిజెఐ గవాయ్

**విజయవాడ,నవంబరు 15,ప్రభాతవార్తప్రతినిధి:** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ ఆదివారం విజయవాడకు రానున్నారు. ఉదయం 11 గంటలకు >>2



VIJAYAWADA: ANDHRA PRABHA COLONY: MITHRA AUTO AGENCY: 7337540033. 8886063544 | VARUN MOTORS: RING ROAD: 9885701729 ENIKEPADU: 9885104222, 9885706831 | KANURU: SANTOSH AUTO: 7799787967 | ELURU: REDDY & REDDY MOTORS: 9533290285 | BHIMAVARAM: NOVELTY REDDY & REDDY MOTORS: 9948424555 | GUNTUR: JAYALAKSHMI AUTOMOTIVES: 7396669031 | VARUN MOTORS: 8977752604 | NELLORE: VISHNU CARS: 7995088876 | BHARGAVI AUTOMOBILES: 9848357778 | ONGOLE: JAYALAKSHMI AUTOMOTIVES: 9949033433
*T&C Apply. For detailed T&C kindly visit nearest dealership. **Verified Car History & Warranty applicable on True Value certified cars. Free service is applicable on labour charges only. Images used are for illustration purposes only.



శనివారం విశాఖలో వరల్డ్ ఎకనామిక్ ఫోరం ఎండీ జెర్మీ జర్గన్స్‌తో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు

# ఇంధన రంగంలో సైబర్ భద్రత

>> తట్టుకునేందుకు మరింత విద్యుత్ ఉత్పత్తి చేయడం ద్వారా ప్రజలకు లాభాలుకల్పించేలా, మరింత మేలు జరిగేలా ఎక్కడికక్కడే విద్యుత్ ఉత్పత్తి చేసుకునేలా విధానాలను కూడా తయారు చేసుకుంటున్నాం. ట్రాన్స్ మిషన్ నష్టాలను కూడా గణనీయంగా తగ్గించుకునేందుకు చర్యలు చేపట్టాం. పునరుత్పాదక విద్యుత్ రంగంలో ప్రజలకు ప్రయోజనాలు కలిగేలా వ్యవస్థలు ఉండాలి. ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన కింద ఏపీలో సోలార్ రూఫ్ టాప్ ప్రాజెక్టులనుచేపట్టాం అని ముఖ్యమంత్రి వివరించారు.

**డేటా సెంటర్లకు విద్యుత్ తక్కువ ఖర్చులో ఇవ్వగలగాలి: నారా లోకేష్:** ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో ఏపీ అభివృద్ధి దిశగా దూసుకువెళ్తోంది. 6 గిగావాట్ల సామర్ధ్యంతో డేటా సెంటర్ విశాఖకు తీసుకురావాలని ఆలోచన చేశాం. ఇప్పుడది సాకారం అయ్యింది. ఇలాంటి డేటా సెంటర్లు వినియోగించే విద్యుత్ తయారు చేయటం ఓ సవాలు. అలాగే తక్కువ వ్యయంతో నాణ్యమైన విద్యుత్ తయారు చేయటం కూడా ము ఖ్యమైన అంశం. అధిక ధరలకు విద్యుత్ ఉత్పత్తి చేసి డేటా సెంటర్లకు సరఫరా చేస్తే ఖర్చులు పెరిగిపోతాయి. అందుకే ఆధునిక టెక్నాలజీలపై ఆలోచన చేసిన సీఎం చంద్రబాబు వాటిని నిజం చేస్తున్నారు. సెంటర్ ఫర్ ఎనర్జీ అండ్ సైబర్ రెజిలియన్స్ సెంటర్ అనేది విద్యుత్ వ్యవస్థల రక్షణకు పనిచేస్తుంది. సీఎం ఆలోచన చేసే దానిని తక్షణం అమలు చేయాలని ఆదేశిస్తారు. అందుకే మంత్రులుగా మేమూ అధికారులు అంతా వాటిని సాకారం చేసేందుకు ప్రయత్నిస్తున్నాం. ఏపీ అభివృద్ధి ప్రయాణంలో భాగస్వాములు కావాలని పారిశ్రామిక వేత్తలను కోరుతున్నాను." అని లోకేష్ చెప్పారు.

**గ్రీన్ ఎనర్జీలో ఏపీకి భారీగా పెట్టుబడులు : మంత్రి గొట్టిపాటి:** ఈ సందర్భంగా విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ టెక్నాలజీ కోసం మాత్రమే కాకుండా ఇంధన వ్యవస్థల రక్షణ కోసం CECRC ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఏపీ 160 గిగావాట్ల గ్రీన్ విద్యుత్ ఉత్పత్తి దిశగా భారీ పెట్టుబడులు వస్తున్నాయని వివరించారు. ఈ సమయంలో విద్యుత్ వ్యవస్థల సెక్యూరిటీ చాలా ముఖ్యమని మంత్రి గొట్టిపాటి అభిప్రాయ పడ్డారు. వరల్డ్ ఎకనామిక్ ఫోరం ఎండీ జెరేమీ జర్గన్స్ మాట్లాడుతూ ఏఐ ట్రాన్సిషన్ సమయంలో ఇంధన వ్యవస్థల భద్రత అత్యంత కీలకమైన అంశంగా మారిందని చెప్పారు. ఏపీలో ఇంధన భద్రత, సైబర్ సెక్యూరిటీ అంశాల్లో జాగ్రత్తలు తీసుకోవటం అభినందనీయమని చెప్పారు. విద్యుత్ ఉత్పత్తి, ఇంధన భద్రత విషయంలో భారత్‌లో వేగంగా నిర్ణయాలు జరుగుతున్నాయని.. ఇలాంటి సమయంలో వ్యవస్థల రక్షణ అత్యంత కీలకమైన అంశమని వివరం చారు. సామాజికంగా, ఆర్ధికంగా స్వావలంబన సాధించాలంటే ఈ తరహా కేంద్రాలు అవసరమవుతాయని జెరేమీ సూచించారు. ఈకార్యక్రమంలో సీఎస్ విజయానంద్ పాల్గొన్నారు.

# సిఐ సతీష్‌ది హత్యేనా!

>> సీఐడీ డీజీ రవిశంకర్ అయ్యన్నార్ స్వయంగా సంఘటనా స్థలానికి వచ్చి పరిశీలించి కొన్ని వివరాలను ఆరాతీశారు. ఆయనతో పాటు ఘటనా స్థలానికి వచ్చిన డీఐజీ షిమోషి, ఎస్పీ జగదీష్, ఏఎస్పీ రోహిత్‌కుమార్ చౌదరిలను ఆయన పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. సీన్ రీ కన్‌స్ట్రక్షన్‌లో భాగంగా 50 కిలోల మనిషి ఆకార బొమ్మను రైలు నుంచి పడదోసి ప్రయోగాత్మక ప్రక్రియను చేపట్టమని ఆయన సూచించినట్లు తెలిసింది. అలాగే సతీష్ కుమార్ ప్రయాణించిన బోగీలోని సహ ప్రయాణీకుల వివరాలు ఆరా తీయాలని ఆయన పోలీసు అధికారులకు సూచించారు. సతీష్ కుమార్ చరవాణితో పాటు ఆయన భార్య మమత చరవాణిల్లోని కాల్ లిస్ట్‌ను పరిశీలించడానికి వాటిని ఎఫ్ఎస్ఎల్‌కు పంపాలని ఆయన సూచించారు. సంఘటనా స్థలమంతా పోలీసు అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి వివిధ అంశాలను నమోదు చేసుకున్నారు. సతీష్ కుమార్ మృత దేహంతో పాటు కిందపడిపోయిన ఆయన చరవాణి ఏ మాత్రం పగిలిపోకపోవడం కూడా పోలీసు అధికారుల్లో పలు అనుమానాలను రేకెత్తించింది. సీన్ రీకన్‌స్ట్రక్షన్‌లో భాగంగా అదే రైలు అదే వేగంతో వెళుతుండేలా బొమ్మను కూర్చోబెట్టి, నిల్చోబెట్టి, తోస్తున్నట్లు వివిధ ప్రక్రియలు నిర్వహించి పరిశీలించారు. వాస్తవగా సతీష్‌కుమార్ మృతదేహం పడి ఉన్న దూరం, బొమ్మలు వివిధ ప్రక్రియల్లో పడిన దూరాలకు పోలికే లేకపోవడంతో సతీష్ కుమార్‌ది హత్యేననడానికి ఇప్పటి వరకు లభించిన ఆధారాలకు మరింత బలం చేకూరినట్లయిందని పోలీసు వర్గాలు పేర్కొంటున్నాయి. సతీష్ ప్రమాదవశాత్తు రైలు నుంచి పడినా, ఆత్మహత్యకు పాల్పడినా మొహం వైపు తీవ్రగాయాలు కావాలి కాని, తల వెనుక వైపు, వీపు వైపు గాయాలు కావడం పలు అనుమానాలకు తావిస్తోందనే వాదనలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే పోలీసులు దీన్ని హత్యగా పరిగణించి ఆ కోణంలోనే దర్యాప్తు ముమ్మరం చేయడంతో త్వరలోనే ఓ నిర్ధారణకు రావచ్చని తెలుస్తోంది. సతీష్ మృతి విచారణ మరింత వేగవంతం చేయడానికి ఇప్పటికే 10 పోలీసు బృందాలను ఏర్పాటు చేసినట్లు పోలీసు ఉన్నతాధికారులు చెబుతున్నారు. రాష్ట్రస్థాయిలో సంచలనం రేకెత్తించిన పరకామణి కేసులో కీలక అధికారి మరణం కూడా అంతే స్థాయిలో సంచలనంగా మారడం గమనార్హం.


సంఘటన పునర్నిర్మాణ(సీన్‌రీకన్‌స్ట్రక్షన్) తీరును పరిశీలిస్తున్న పోలీసులు

# సిఐ సతీష్‌కుమార్ మృతిపై కేసు నమోదు

## తాడిపత్రి సబ్‌డివిజన్‌కు కేసు బదలాయింపు

**గుత్తి, నవంబరు 15 ప్రభాతవార్త:** అనంతపురం జిల్లా గుంతకల్లు రైల్వే రిజర్వుడు సిఐగా విధులు నిర్వహిస్తున్న సతీష్‌కుమార్ శుక్రవారం తెల్లవారుజామున గుత్తి జిఆర్‌పి పరిధిలోని కోమలి రైల్వే స్టేషన్ సమీపంలో మృతి చెందిన సంఘటనలో స్థానిక రైల్వే పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. కర్నూల్ జిల్లా పత్తికొండకు చెందిన బ్రహ్మయ్య, చిదంబరమ్మ కుమారుడైన సతీష్‌కుమార్ గతంలో తిరుమలలో ఏవిఎస్‌ఓగా విధులు నిర్వహించేవారు. గత మూడు నెలల క్రితం గుంతకల్లు రైల్వేకు బదిలీ అయ్యారు. ఈ నేపథ్యంలో ఆయన తిరుమల దేవస్థానం పరకామణి కేసు వ్యవహారంలో సాక్ష్యం ఇచ్చేందుకై గురువారం రాత్రి రాయలసీమ ఎక్స్‌ప్రెస్ (ట్రైన్‌నెంబర్ 12794)లో ఏ1 కోచ్ సీటు నెంబర్ 29లో గుంతకల్లు నుండి తిరుపతికి ప్రయాణమయ్యారు. ఈ నేపథ్యంలో శుక్రవారం ఉదయంకోమలి రైల్వే స్టేషన్ సమీపంలో కి.మీ.373/911 సమీపంలో మృతుడిగా అగుపించాడు. గమనించిన రైల్వేకీ మెన్ షంషేర్ ఈ సమాచారాన్ని కోమలి రైల్వేస్టేషన్ మేనేజర్ రమేష్‌బాబుకు అందించాడు. ఆయన జిఆర్‌పి ఏఎస్ఐ ప్రేమ్‌కుమార్‌కు సమాచారం ఇచ్చారు. తదుపరి మృతుడి వద్ద ఉన్న ఐడీ కార్డు మేరకు ఆయన వివరాలను తెలుసుకున్నారు. తదుపరి మృతుడి సోదరుడు హరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు జిఆర్‌పి ఇన్‌చార్జ్ ఎస్ఐ చంద్ర కేసు నమోదు చేశారు. ఈ వ్యవహారంపై దర్యాప్తు అధికారి గుంతకల్లు రైల్వే సిఐ అజయ్‌కుమార్ మాట్లాడుతూ రిజర్వుడు సతీష్‌కుమార్ మరణం ప్రమాదవశాత్తు కాదని హత్య జరిగినట్లు వైద్యనివేదికలో తెలుస్తోందన్నారు. దీంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కేసును తాడిపత్రి పోలీస్‌సబ్ డివిజన్ తాడిపత్రి రూరల్ పోలీస్‌స్టేషన్‌కు కేసు బదలాయించామని తెలిపారు. అయితే ఈ సంఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపింది.

# టెక్స్‌టైల్స్‌లో రూ.4380కోట్ల పెట్టుబడులు

## సీఎం చంద్రబాబు, మంత్రి సవిత సమక్షంలో ఒప్పందాలు

## కుదిరిన 7ఎంఓయులు, 6,100ఉద్యోగాల రాక

### విశాఖ,చిత్తూరు.గుంటూరు,శ్రీసత్యసాయి,అనకాపల్లిలో పరిశ్రమల ఏర్పాటు

### రూ.4వేల కోట్లతో ఫిన్లాండ్‌కు చెందిన ఇన్ఫినిటెడ్ ఫైబర్ సంస్థ పెట్టుబడులు

**విశాఖపట్నం, నవంబరు 15,ప్రభాతవార్త:** విశాఖలో జరిగిన సిఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్‌లో టెక్స్‌టైల్స్ రంగంలో రూ.4380.38కోట్ల మేరక 7ఎంఓలు జరిగాయి.ఈ ఒప్పందాలతో ప్రత్యక్షంగా 6100ఉద్యోగాలు లభించనున్నాయి.విశాఖ సమ్మిట్‌లో శనివారం మంత్రి సవిత సమక్షంలో ఈ ఒప్పందాలు కుదిరాయి.టెక్నికల్ టెక్స్‌టైల్స్,రీసైక్లింగ్,గారె మెంట్స్,సిల్క్ అప్పారెల్స్ రంగాల్లో ఈ పెట్టుబడులు పెట్టడానికి ఇన్వెస్టర్స్ ఆసక్తి చూపారు.విశాఖపట్నం,చిత్తూరు,గుంటూరు,శ్రీసత్యసాయి,అనకాపల్లి జిల్లాల్లో పరిశ్రమల ఏర్పాటుకు పెట్టుబడిదారుల ముందుకొచ్చారు.కామధేను సటికా సంస్థ రూ.90కోట్లతో కృష్ణాజిల్లా మచిలీపట్నంలో పరిశ్రమ ఏర్పాటు చేయనున్నారు.ఈ పరిశ్రమతో 650మందికి ఉద్యోగాలు రానున్నాయి.చిత్తూరు జిల్లా గంగ్రాజుపల్లిలో జీనియస్ ఫిల్టర్స్ సంస్థ రూ.120కోట్లు,దీంతో 250మందికి ఉపాధి లభించనుంది.శ్రీసత్యసాయి జిల్లా హిందూపురంలో అరవింద్ అపెరల్ పార్క్ రూ.20కోట్లు పెట్టుబడులు పెట్టనుంది,దీనివల్ల 2వేల ఉద్యోగాలు రానున్నాయి.గుంటూరులో వామిని ఓవర్సీస్ ప్రైవేట్ లిమిటెడ్: రూ.35కోట్లు,విశాఖలో ఎంవిఆర్ టెక్స్‌టైల్స్ రూ.105.38కోట్ల మేరక పెట్టుబడులు పెట్టడానికి ఆ సంస్థ యాజమాన్యం ముందుకొచ్చింది.ఈ సంస్థ ఏర్పాటుతో 900ల మందికి ఉద్యోగాలు లభించనున్నాయి. అనకాపల్లిలో బిసీయుబిఈ టెక్స్‌టైల్స్ యాజమాన్యం రూ.10కోట్ల పెట్టుబడులు పెట్టనుంది.దీంతో 100మందికి ఉపాధి కల్పించనుంది. సీఎం చంద్రబాబు సమక్షంలో రూ.4వేల కోట్ల పెట్టుబడులకు ఒప్పందం ఫిన్లాండ్‌కు చెందిన ఇన్ఫినిటెడ్ ఫైబర్ సంస్థ ఏపిలో రూ.4వేల కోట్లు పెట్టుబడులు పెట్టడానికి ముందుకొచ్చింది.ఈ మేరకు సీఎం చంద్రబాబు,మంత్రి సవిత సమక్షంలో ప్రభుత్వంతో ఇన్ఫినిటెడ్ ఫైబర్ సంస్థ ఒప్పందం చేసుకుంది.ఈ సంస్థ విశాఖలో ఏర్పాటుకానుంది,టెక్స్‌టైల్స్ రీసైక్లింగ్ టెక్నాలజిని ఈ సంస్థ భారత్ కు తొలిసారి తీసుకొస్తుంది.మొత్తం 7ఒప్పందాలు ద్వారా ఏపి టెక్స్ టైల్స్ రంగంలో రూ.4380.38కోట్ల మేర పెట్టుబడులు తరలివచ్చాయి.ఈ పరిశ్రమల ఏర్పాటుతో 6100ఉద్యోగాలు రానున్నాయి.

**టెక్స్‌టైల్స్ రంగానికి ఊతం : మంత్రి సవిత**
విశాఖ పార్టనర్‌షిప్ సమ్మిట్‌లో చేసుకున్న ఒప్పందాతో ఏపి టెక్స్‌టైల్స్ రంగానికి ఊతం లభించిందని రాష్ట్ర చేనేత,జౌళిశాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు.సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన నూతనటెక్స్‌టైల్స్ విధానంతో ఏపిలో పెట్టుబడులు పెట్టడానికి పలువురు పారిశ్రామికవేత్తలు ముందుకొచ్చారన్నారు.వారే కాక మరింత మంది రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి చూపుతున్నారని తెలిపారు.ఈ పరిశ్రమలను ఆరు నెలల్లో నెలకొల్పనున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు.

# ఇంటికో పారిశ్రామికవేత్త ప్రభుత్వ లక్ష్యం

>> కృషిచేయడం జరుగుతుంది. పెద్ద కంపెనీలు ఎప్పుడూ పెద్ద పెద్ద కార్యాలయాల్లో ఉద్భవించలేదు. సమాజంలోని సమస్యల నుంచి ఉద్భవించాయి. ఇక్కడ కూడా అలాంటి ఎంతోమంది ఉన్నారు. మాకు కావాల్సింది కూడా అదే. ఈ ప్రయాణంలో భాగస్వామ్యం కావాడం, యువ వ్యాపారవేత్తలను నడిపించడం, వారికి శిక్షణ ఇవ్వడం, తగిన వేదిక కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం. మా దార్శనికతకు కార్యరూపం ఇచ్చే సంస్థగా రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ (RTIH) పనిచేస్తుంది. ప్రభుత్వం, పరిశ్రమ, విద్యాసంస్థలు, పెట్టుబడిదారులు ఆవిష్కర్తలను కలిపే ఒక వేదిక ఇది. వీటిద్వారా డీసెంట్రలైజ్డ్ ఇన్నోవేషన్ ను ప్రోత్సహిస్తాం. ప్రతి హబ్ అండ్ స్పోక్ కేంద్రాలు కార్పోరేట్, అకడమిక్ పార్టనర్ల ఆధ్వర్యంలో ఉంటాయి. దీనివల్ల ప్రజా-ప్రైవేట్ భాగస్వామ్యంతో బలమైన ఇన్నోవేషన్ నెట్‌వర్క్ రూపుదిద్దుకుంటుంది. ఆర్ టిఐహెచ్ ద్వారా మన దగ్గర ప్రస్తుతం పూర్తిస్థాయిలో స్టార్టప్ లైఫ్‌సైకిల్ ఉంది. ఐడియా డిస్కవరీ, ఫ్యూచర్ ఫౌండర్స్, కేటలిస్టు, వెలాసిటీ ల్యాబ్స్ ద్వారా వేగంగా అభివృద్ధి సాధించడమే మా లక్ష్యం. APIC, MIవిని ద్వారా ప్రోటోటైపింగ్, గ్రామీణ ప్రాంతాల్లో మొబైల్ యూనిట్ల ద్వారా ఇంక్యుబేషన్ చేపడతాం. ఆంధ్రప్రదేశ్‌ను భారత్ కు టెక్ రాజధానిగా మారుస్తాంమేం పరిపాలనలో కొత్తధనాన్ని నేరుగా ప్రవేశపెడుతున్నాం. ఆంధ్రప్రదేశ్‌ను భారత్ కు టెక్ రాజధానిగా మారుస్తాం. కోఇన్నోవేటర్స్, స్టార్టప్‌లకు ప్రభుత్వం తొలి కస్టమర్ గా ఉంటుంది. ఆర్ టిఐహెచ్ GovTech ద్వారా వాస్తవిక సమస్యలను గుర్తించి వెనువెంటనే పరిష్కరిస్తాం. హ్యాకథాన్‌లు నిర్వహించి స్టార్టప్‌లు అమలు, స్కేల్ చేయగలిగే సొల్యూషన్‌లు అందిస్తాం. ఇది కొత్త మోడల్ !! ప్రజా సమస్యల ఆధారంగా పరిష్కారాలకు ఇన్నొవేషన్స్ ను ప్రోత్సహిస్తాం. ఆంధ్రప్రదేశ్ ప్రపంచంలో గుర్తింపు పొందాలన్నదే మా లక్ష్యం. ముఖ్యంగా ఇక్కడ ప్రారంభించి ప్రపంచాన్ని గెలవాలనుకునే మహోన్నత లక్ష్యం కలిగిన కొత్తతరం ఎంటర్ ప్రెన్యూర్స్ కోసమే ఈ ప్రయత్నం.

వన్ ఫ్యామిలీ - వన్ ఎంటర్ ప్రెన్యూర్ అన్నది కేవలం నినాదం కాదు. ఇది కొత్త అభివృద్ధి నమూనా. దీన్ని సాధించేందుకు, AP Innovation !! Startup Policy 2024 ను ప్రవేశపెట్టాం. విద్యార్థి దశ నుంచి వ్యాపారవేత్తగా ఎదిగేందుకు ఇందులో స్పష్టమైన మార్గాలు ఉన్నాయని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. నారా లోకేష్ సమక్షంలో 6 సంస్థలతో ఎంవోయూమంత్రి నారా లోకేష్ సమక్షంలో 6 సంస్థలతో ఎంవోయూలు కుదుర్చుకోవడం జరిగింది. ఏపీ వాగ, స్టార్టప్ యూఏఈ, క్వాంటమ్ ఏఐ, AIM/AIG, స్టార్టప్ రన్ వే, ఆర్‌ఆర్ పీ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ కంపెనీలతో ఒప్పందాలు చేసుకోవడం జరిగింది. ఆర్‌ఆర్ పీ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ రూ.10వేల కోట్ల పెట్టుబడి పెట్టనుంది. ఈ కార్యక్రమంలో ఆర్ టిఐహెచ్ సిఇఓ పి.ధాత్రి రెడ్డి, టాటా ఇన్నొవేషన్ గ్రూప్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ రవి అరోరా, బ్లాక్ బక్ కో ఫౌండర్ రాజేష్ యాబాజీ, ఎండియా పార్టనర్స్ ఎండి సతీష్ ఆంధ్ర, ప్రొఫెసర్ రమేష్ లోకనాథన్, గ్లోబల్ అలయెన్స్ ఫర్ మాస్ ఎంటర్ ప్రెన్యూర్ షిప్ (GAME) కో ఫౌండర్ మదన్ పాడకి తదితరులు పాల్గొన్నారు.

# సత్యసాయి బోధనలు మార్గదర్శక కాంతి పుంజాలు

## కేంద్ర మంత్రి పీయూష్ గోయల్

**శ్రీసత్యసాయి జిల్లా, నవంబర్ 15, ప్రభాతవార్త ప్రతినిధి:** సత్యసాయి బాబా బోధనలు సమాజానికి మార్గదర్శక కాంతి పుంజాలు అని భారత ప్రభుత్వ వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయుష్ గోయల్ పేర్కొన్నారు. ఆయన శనివారం భగవాన్ సత్య సాయి బాబా మహా సమాధి నీ ప్రత్యేకంగా దర్శించుకుని భక్తిపూర్వక ప్రార్థనలు చేశారు. భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి జన్మ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా శ్రీ సత్య సాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె. రత్నాకర్ ఆయనకు ఆత్మీయ స్వాగతం పలికారు. భగవాన్ సందేశాన్ని, వారి పవిత్ర సేవా మిషన్‌ను ప్రపంచానికి చాటుకోవడంలో శ్రీ సత్య సాయి సెంట్రల్ ట్రస్ట్ చేస్తున్న నిరంతర కృషిని పీయూష్ గోయల్ హృదయపూర్వకంగా అభినందించారు. అనంతరం సత్యసాయి భక్తులను ఉద్దేశించి కేంద్రమంత్రి పీయూష్ గోయల్ మాట్లాడుతూ, 2016లో తొలిసారి ప్రశాంతినిలయానికి వచ్చినప్పుడు అనుభవించిన ఆ దివ్యానుభూతి, తిరిగి అడుగు పెట్టగానే మళ్లీ తన హృదయాన్ని అలుముకుందని ఆయన సంతోషంగా పంచుకున్నారు. భగవాన్ శ్రీ సత్య సాయి బాబా ప్రతి హృదయంలో నాటిన మానవత విలువలను కొనియాడారు. ముఖ్యంగా "అందరినీ ప్రేమించండి, అందరినీ సేవించండి (లవ్ ఆల్ సర్వ్ ఆల్) అందరికీ సహాయం అందించు ఎవరిని బాధ పెట్టకు" (హెల్ప్ ఎవర్ హర్ట్ నెవెర్ ) అన్న దివ్య సందేశాల్ని ఎంతో ప్రేమగా స్మరించారు. ఈ విలువలను సమాజంతో పంచుకోవడం ఎంతో ముఖ్యమని, ఇవే భారతదేశానికి నిజమైన బలం , మార్గదర్శక కాంతి గా అభివర్ణించారు. భగవాన్ వారి జన్మ శతాబ్ది ఉత్సవాలలో పాల్గొనడం తనకు ఎంతో ఆనందంగా ఉందని , భవిష్యత్తులో పుట్టపర్తికి మరింత తరచుగా రావాలని ఉందన్న తన ఆకాంక్షను వ్యక్తం చేశారు. సేవాదళ్ సభ్యులు, భక్తులు మరియు శ్రీ సత్య సాయి సెంట్రల్ ట్రస్ట్ చేస్తున్న విశిష్ట సేవలను ప్రత్యేకంగా ప్రశంసిస్తూ, భగవాన్ ప్రేమ మరియు నిస్వార్థ సేవా సందేశాన్ని ప్రశాంతినిలయం ద్వారా , అనేక కార్యక్రమాల ద్వారా ప్రపంచ మంతటా వ్యాప్తి చేయడం అభినందనీయమన్నారు.


సత్యసాయి మహాసమాధి వద్ద పూలమాలలు సమర్పిస్తున్న కేంద్రమంత్రి పీయూష్ గోయల్, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

# ప్రత్యేక టాస్క్‌ఫోర్స్

>> తూ ఎర్రచందనం అక్రమ రవాణాను పూర్తిగా నిరోధించాలి. ఎర్ర చందనం విక్రయాల ద్వారా సమకూరే ఆదాయంలో నిర్దేశిత శాతం ఎర్ర చందనం విత్తనాలు జల్లడం, ఎర్ర చందనం వనాలు అభివృద్ధి, సంరక్షణకు కేటాయించే ఆలోచన చేస్తున్నామ్ము అని చేశారు. శేషాచలం అడవుల నుంచి ఒక్క ఎర్రచందనం దుంగ కూడా అక్రమంగా బయటకు వెళ్లకూడదనీ, దీని కోసం ఓ పటిష్టమైన ప్రణాళికను రూపొందించాలని ఆదేశించారు. వ్యవస్థలన్నీ సమన్వయంతో పని చేస్తే అక్రమార్కుల ఆటకట్టించడం అసాధ్యం కాదన్నారు. ఎర్రచందనం అక్రమ రవాణాను ప్రధాన ఆదాయ వనరుగా మార్చుకొన్న కింగ్ పిన్స్ ను చట్టం ముందు నిలపడానికి ప్రత్యేక బృందాలను పోలీసుఅటవీ అధికారుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

చెట్లను నరకడానికి వస్తున్న కూలీలు, మేస్త్రీలు, సూపర్ వైజర్లు, గోదాము కీపర్లు వంటి కిందిస్థాయి వారిని గుర్తించి, వారికి చట్టంపై అవగాహన కల్పించి కౌన్సిలింగ్ చేసి, ఇతర ఉపాధి మార్గాలు చూపించాల్సిన అవసరం ఉందన్నారు. .2015లో ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధానికి అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం చొరవ తీసుకుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అప్పట్లోనే దీని కోసం ప్రత్యేకంగా ఆలోచించి రెడ్ సాండర్స్ యాంటీ స్మగ్లింగ్ టాస్క్ ఫోర్సును ఏర్పాటు చేస్తూ జీవో విడుదల చేశారు. కార్యకలాపాలను విస్తృతం చేశారు. ఐజీ స్థాయి అధికారిని టాస్క్ ఫోర్స్ కు నియమించి, అటవీపోలీసు అధికారులతో ప్రత్యేకంగా దళం ఏర్పాటు చేయించి ముందుకు వెళ్లారు. 2019లో ప్రభుత్వం మారిన తర్వాత టాస్క్ ఫోర్సును ఓ పద్ధతి ప్రకారం నిర్వీర్యం చేశారు. తత్ఫలితంగా అక్రమ రవాణాకు ద్వారాలు తెరిచినట్లయింది. ఫలితంగానే 2019-24 మధ్య లక్షలాది ఎర్రచందనం చెట్లను నరికి అక్రమంగా తరలించారు. నేను ఇటీవల సందర్శించిన తిరుపతిలోని 8 గోదాముల్లో 2,63,267 ఎర్రచందనం దుంగలున్నాయి. కేవలం పట్టుబడిన దుంగలను బట్టి చూస్తేనే సుమారు 2 లక్షల చెట్లు నరికినట్లు అర్ధమవుతోంది. మరి అక్రమ మార్గాల్లో ఎన్ని లక్షల చెట్లను నరికివేశారో ఊహకు అందటం లేదు.

ఎర్రచందనం అనేది పర్యావరణహితమైన చెట్టు. అత్యంత పటిష్టంగా శేషాచలం అడవుల్లో మాత్రమే పెరిగే అరుదైన వృక్షం. ఇక నుంచి ఎర్రచందనం ఒక్క దుంగ కూడా బయటకుపోకుండా చేయాలి. దీనికి మన ముందున్న దారులన్నీ వినియోగించుకుందాం. మళ్లీ టాస్క్ ఫోర్సుకు జీవం పోసి, అక్రమ రవాణా నిరోధించే ప్రణాళికపై ముఖ్యమంత్రితో మాట్లాడుతాను. స్మగ్లర్లపై పెట్టిన కేసుల్లోనూ న్యాయస్థానాల నుంచి వేగంగా తీర్పులు రావడం శుభసూచకం. అటవీ శాఖ సిబ్బంది ఎర్ర చందనం సంరక్షణను ఒక సంకల్పంలా తీసుకోవాన్నారు.

# ప్రభుత్వోద్యోగాల్లో ట్రాన్స్‌జెండర్లకు రిజర్వేషన్లు కల్పించండి


## రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ హైకోర్టు తీర్పు

**విజయవాడ,నవంబరు 15,పభాతవార్త ప్రతినిధి:**ప్రభుత్వ ఉద్యోగాల్లో ట్రాన్స్‌జెండర్లకు రిజర్వేషన్లు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ హైకోర్టు కీలక తీర్పు ఇచ్చింది. తీర్పు ప్రతి అందిన ఆరు నెలల్లో ఈ ప్రక్రియను పూర్తి చేయాలని స్పష్టం చేసింది. పిటీషనర్‌ను స్కూలు అసిస్టెంట్ పోస్టుల్లో నియమించే వ్యవహారాన్ని పరిగణలోకి తీసుకోవాలని పేర్కొంది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్.విజయ్ ఇటీవల ఈ తీర్పు ఇచ్చారు. మెగా డీఎస్సీలో ట్రాన్స్‌జెండర్లకు రిజర్వేషన్ కల్పించకపోవడాన్ని సవాలు చేస్తూ ఏలూరుజిల్లా జంగారెడ్డిగూడేనికి చెందిన ట్రాన్స్‌జెండర్(ఉమన్) కె.రేఖ హైకోర్టులో వ్యాజ్యం చేశారు. ట్రాన్స్‌జెండర్లకు పోస్టులు నోటిఫై చేయకపోవడంతో అధికారులు తనను ఉద్యోగానికి ఎంపిక చేయలేదన్నారు. పోస్టులు కేటాయించకపోవడం సుప్రీం కోర్టు తీర్పునకు విరుద్ధమన్నారు. పిటీషనర్ తరపున న్యాయవాది ఎం.సాల్మన్‌రాజు వాదనలు వినిపించారు. ఈ వాదనలను పరిగణనలోకి తీసుకున్న న్యాయమూర్తి రిజర్వేషన్లు కల్పించాలని తీర్పు ఇచ్చారు. కుటుంబం,సమాజం నుండి ఎదురవుతున్న వివక్ష కారణంగా ట్రాన్స్‌జెండర్లు సాంఘిక,ఆర్థిక, సాంస్కృతిక,రాజకీయ రంగాలకు దూరమయ్యారు. వారిని తిరిగి జనజీవనంతో మిళితం చేయాలి.వారికి ప్రభుత్వ ఉద్యోగాల్లో,అన్ని రంగాల్లో అవకాశం కల్పించడానికి సమగ్ర విధానం అవసరం అని న్యాయమూర్తి అభిప్రాయపడ్డారు. కేంద్ర ప్రభుత్వం ట్రాన్స్‌జెండర్ల హక్కుల పరిరక్షణ చట్టం 2019 తీసుకొచ్చింది. ఈ చట్టాన్ని అనుసరించి రాష్ట్ర ప్రభుత్వాలు ట్రాన్స్‌జెండర్లకు విద్య,ఉద్యోగ అవకాశాల్లో రిజర్వేషన్లు కల్పించాలి' అని జస్టిస్ ఎన్.విజయ్ తన తీర్పులో పేర్కొన్నారు.

# లిక్కరు స్కామ్ నిందితుడు అనిల్ చోకరాకు 21 వరకు రిమాండ్

## రిమాండ్ రిపోర్టులో అనేక కీలకాంశాలు వెల్లడి

**విజయవాడ,నవంబరు 15,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ మద్యం కుంభకోణం కేసు లో ఏ49 అనిల్ చోకరాను ముంబైలో అరెస్టు చేసి విజయవాడ సిట్ కార్యాలయానికి తరలించారు. శనివారం విచారణ చేపట్టారు. అయితే ఈ విచారణలో పలు కీలక విషయాలు వెలుగులోకి వచ్చినట్లు సమాచారం. ఈ కేసులో కీలక నిందితుడుగా ఉన్న అనిల్ చోక్రా రిమాండ్ రిపోర్ట్ సంచలన అంశాలు పొందుపర్చారు. అనిల్ చోక్రా.. లిక్కర్ స్కాం కేసులో ఏ1 రాజ్ కేసిరెడ్డి, ఏ7 ముప్పిడి అవినాష్ రెడ్డితో చేతులు కలిపి మనీ ల్యాండరింగ్‌కు పాల్పడ్డారని పేర్కొన్నారు. ముంబై కేంద్రంగా షెల్ కంపెనీల ద్వారా



నిధులను చట్టవిరుద్ధంగా అనిల్ చోకరా మళ్లించినట్లు సిట్ అధికారులు గుర్తించారు. ఆ ధనాన్ని మద్యం సిండికేట్‌లకు, అప్పటి ప్రభుత్వ పెద్దలకు ముడుపులు చెల్లించడానికి ఉపయోగించారని దర్యాప్తులో నిర్ధారిం చారు. రూ.77.55 కోట్లను ఆదాన్, లీలా, స్పై నుంచి ముంబైకి చెందిన నాలుగు షెల్ కంపెనీల ద్వారా బ్లాక్ మనీ మార్పిడి చేసినట్లు సిట్ అధికారుల దర్యాప్తులో తేలింది. లిక్కర్ స్కాం కేసులో బ్యాంకు ఖాతాలను సృష్టించి, డబ్బులరూటింగ్ చేయడంలో అనిల్ చోక్రా కీలక పాత్ర పోషించారు. తాజాగా ఏ49గా ఉన్న అనిల్ చోక్రాను ఏసీబీకోర్టు రిమాండ్ విధించింది.ఈనెల 21వ తేదీ వరకు రిమాండ్ విధిస్తూ ఏసీబీ కోర్టు ఆదేశాలు ఇచ్చింది.

# నేడు విజయవాడకు సిజెఐ గవాయ్

>>మంగళగిరిలోని సీకే కన్వెన్షన్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొంటారు. ఇండియా అండ్ ది లివింగ్ ఇండియన్ కాన్స్టిట్యూషన్ ఎట్ 75 ఇయర్స్ అనే అంశంపై ప్రసంగిస్తారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్ల పూర్తయిన సందర్భంగా ఏపీ హైకోర్టు న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్, హైకోర్టు న్యాయమూర్తులు, రాష్ట్ర అడ్వొకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్, న్యాయవాదులు పాల్గొంటారు. సీజేఐ పర్యటన నేపథ్యంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి, సెషన్ జడ్జి బి.సాయి కల్యాణ చక్రవర్తి, హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చిదంబరం, గుంటూరు జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా, ఎస్పీ వకుల్ జిందాల్ సీకే కన్వెన్షన్‌లో ఏర్పాట్లను పరిశీలించారు. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, సమన్వయంతో పనిచేసి సీజేఐ పర్యటనను విజయవంతం చేయాలని సూచించారు. జేసీ అశుతోష్ శ్రీవాస్తవ, తెనాలి సబ్‌కలెక్టర్ సంజనా సింహా తదితరులు పాల్గొన్నారు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్, హైకోర్టు న్యాయమూర్తులు, అడ్వొకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్, పలువురు న్యాయవాదులు పాల్గొంటారు.

## వారం - వర్జ్యం

16-11-2025, ఆదివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఆశ్వయుజ మాసం, దక్షిణాయణం
శరదృతువు, కృష్ణపక్షం
ద్వాదశి తె.4.48
హస్త రా.2.11
వర్జ్యం : ఉ.11.08 - 12.55
దు.మ.3.59-4.44
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం:** ఏ కార్యక్రమాన్ని చేపట్టినా ఆలోచించి నిర్ణయాలు తీసుకోండి. బంధువుల నుండి వచ్చిన ఆహ్వానాలు ఆనందం కలిగిస్తాయి.

**వృషభం:**పెద్దల అభీష్టం మేరకు మాత్రమే స్థిరాస్తి వ్యవహారాలలో ముందడుగు వేయండి. వృత్తి, వ్యాపారాలలో లాభాలు పొందుతారు.

**మిథునం:** వృత్తి, వ్యాపారాలకు సంబంధించి ఫలప్రదమైన చర్చలు కొనసాగిస్తారు. పారిశ్రామిక రంగాలవారికి విజయవంతమైన కాలం.

**కర్కాటకం :**ఎదుటివారు మీతో సంభాషించేటప్పుడు వారి మాటలలోని మంచిని మాత్రమే గ్రహించండి. వాహనాలు కొనుగోలు చేస్తారు.

**సింహం:** మీరు ఎదురు చూస్తున్నా ఉత్తర్వులు చేతికి అందుతాయి. సన్నిహితుల నుండి కీలక సమాచారం అందుతుంది.

**కన్య :** భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని గోప్యతకు ప్రాధాన్యతనిస్తారు. సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు.

**తుల :** ఎవరికి తెలియకుండా రహస్య కార్యాచరణ సాగిస్తారు. సంగీత సాహిత్యాలపై ఆసక్తి చూపుతారు.

**వృశ్చికం:** అనుకోని అవకాశాలు లాభిస్తాయి. స్థిరాస్తి వివాదాలు తీరి లబ్ధిపొందుతారు. ఇంటా బయటా ప్రోత్సాహం లభిస్తుంది.

**ధనుస్సు:** నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. అనుకోని అవకాశాలు లభిస్తాయి. క్రయ విక్రయాలలో ప్రోత్సాహం పొందుతారు.

**మకరం:** కుటుంబ సభ్యులతో కలిసి తీర్థ యాత్రలు చేస్తారు. ఇంటా బయటా ప్రోత్సాహం. వృత్తి, వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి.

**కుంభం:** సంఘ సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. జీవిత భాగస్వామి నుండి అన్ని లాభాలు పొందుతారు.

**మీనం :** మీలో లోటుపాట్లు సరిదిద్దుకొని ముందుకు వెళ్తారు. వ్యాపారులకు లాభాలు.

శ్రీమతి ములుగు శివజ్యోతి, కొం, హైదరాబాద్

# వంతెన కూలి కాలువలో పడిన టిప్పర్

**విజయవాడ,నవంబరు 15,ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణాజిల్లా పెదపారుపూడి మండలం పాముల పాడు గ్రామంలో ప్రమాదవశాత్తు వంతెన కూలింది. దోసపాడు చానల్ కాలువలో టిప్పర్ లారీ పడిపోయింది. అధిక లోడుతో టిప్పర్ లారీ రావడంతోనే వంతెన కూలింది. ఈ ప్రమాదంలో టిప్పర్ డ్రైవర్ అదృష్టవశాత్తు స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. వంతెన కూలడం వల్ల మండలంలోని పలు గ్రామాలకు వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బంది ఏర్పడింది. గతంలో సైతం: పెదపారుపూడు మండలం ఈదుల మద్దాలి గ్రామ సమీపంలో వంతెన మధ్య భాగం కూలి ట్రాక్టర్ బోల్తా పడింది. దీంతో పెదపారుపూడి నుంచి విజయవాడకు వెళ్లే మార్గంలో రాకపోకలు నిలిచిపోయాయి. 8 నెలల కిందట వంతెన కుంగిపోవటంతో భారీ వాహనాలు ప్రయాణించకుండా అధికారులు చర్యలు చేపట్టారు. గుడివాడకంకిపాడు రహదారి అధ్వానంగా ఉండడంతో వాహనదారులు ఈ రహదారినే రాకపోకలు సాగిస్తున్నారు.

# అతిపెద్ద గ్రీన్‌ఫీల్డ్ సిటీగా అమరావతి

## న- విశాఖ భాగస్వామ్య సదస్సులో మంత్రి నారాయణ - దేశవిదేశాల నుంచి హాజరైన పెట్టుబడిదారులకు అమరావతి గురించి వివరించిన మంత్రి

**విశాఖపట్నం,నవంబర్ 15,ప్రభాతవార్త :** అమరావతి రాజధాన్ని ప్రపంచస్థాయి ప్రమాణాలతో దేశంలోనే అతిపెద్ద గ్రీన్ ఫీల్డ్ సిటిగా నిర్మిస్తున్నామని పురపాలక శాఖ మంత్రి నారాయణ స్పష్టంచేశారు.అమరావతి నిర్మాణం ద్వారా భవిష్యత్ తరాలకు స్థిరమైన రాజధాన్ని అందిస్తున్నామన్నారు.విశాఖలో జరుగుతున్న 30వ సిఐఐ భాగస్వామ్య సదస్సులో ప్లీనరీ సెషన్‌లో స్థిరమైన నగరాలు - ఫ్రం విజన్ టు ఇన్వెస్ట్‌మెంట్స్ అనే అంశంపై మంత్రి నారాయణ ప్రసంగించారు.అమరావతి ప్రజా రాజధానిని ప్రపంచ స్థాయి రాజధానిగా నిర్మించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను దేశ విదేశాల పారిశ్రామిక వేత్తలకు మంత్రి నారాయణ వివరించారు.అటు అమరావతిపై నిపుణులతో పాటు పెట్టుబడి దారులు తమ అభిప్రాయాలను పంచుకున్నారు.సదస్సులో మంత్రి నారాయణ అమరావతిపై ఇంకా ఏమన్నారంటే..అమరావతి ప్రజారాజధాని 217చకిమీ విస్తీర్ణంతో దేశంలోని రాజధాని నగరాల్లో ప్రత్యేకంగా నిలుస్తుంది.దేశంలోని అతి పెద్ద ల్యాండ్ పూలింగ్ పథకం లో స్వచ్ఛందంగా పాల్గొన్న 29వేల కంటె ఎక్కువ మంది రైతులు నుంచి అమరావతి జన్మించిందన్నారు.అఖండ మద్దతు నుంచి జన్మించింది.అమరావతిని ఆర్థికంగా, శక్తివంతమైన,పర్యావరణ పరంగా స్థిరమైన, రాబోయే తరాలకు అవకాశాలను సృష్టించేలా నిర్మిస్తున్నామన్నారు. 2050నాటికి 3.5మిలియన్ల జనాభాతో 35బిలియన్ డాలర్ల జిడిపితో 1.5మిలియన్ల ఉపాధి అవకాశాలు కల్పించాలనేది లక్ష్యంగా పెట్టుకున్నాం.సింగపూర్ ప్రభుత్వం ఇచ్చిన మాస్టర్ ప్లాన్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు మార్గదర్శకత్వంలో ప్రపంచస్థాయి ప్రమాణాలతో అమరావతి నిర్మాణం జరుగుతుందని మంత్రి చెప్పారు.సుమారు 90కిమీ పొడవైన ఇన్నర్ రింగురోడ్డు,190కిమీ మేర ఔటర్ రింగ్‌రోడ్డు నిర్మాణానికి ఇప్పటికే అనుమతి వచ్చింది.దేశంలోనే రద్దీగా ఉండే విజయవాడ రైల్వే స్టేషన్ కేవలం 10కిమీల మేర ఉండగా,కొత్తగా నిర్మిస్తున్న హైదరాబాద్-నంబూరు రైల్వే లైన్ కేపిటల్ సిటిని ఆనుకొని వెళ్తుందన్నారు.గన్నవరం ఎయిర్‌పోర్టుతోపాటు కొత్తగా మరో అంతర్జాతీయ విమానాశ్రయంతో పాటు మచిలీపట్నం పోర్టు కనెక్టివిటీ అమరావతికి ఉంది.30శాతం బ్లూ గ్రీన్ రాజధానిగా 7సహజమై ద్వీపారు, 21కిమీ నదీతీరం అమరావతిని అత్యంత అనుకూల వాతావరణం ఉన్న రాజధానిగా మారుస్తాయన్నారు. అమరావతి నివాసయోగ్యమైన ప్రజాకేంద్రిత రాజధానిగా నిర్మిస్తున్నామని మంత్రి తెలిపారు. 5-10-15నిమిషాల నివాసయోగ్యంగా ప్రణాళికా బద్ధంగా నిర్మాణం జరుగుతుందన్నారు. అమరావతిలో ఉండే ప్రజలు అత్యవసర సేవలకు 5నిమిషాలు,వినోద ప్రదేశాలకు 10నిమిషాలు,పని ప్రాంతాలకు 15నిమిషాల్లో చేరుకునేలా నివాసయోగ్యంగా అమరావతి నిర్మాణం ఉంటుందన్నారు.360కిమీ ట్రంక్ రోడ్లు,1500కిమీ రోడ్డు నెట్వర్ క్‌తో ట్రాఫిక్ సజావుగా సాగేలా ప్రణాళికలు రూపొందించినట్లు మంత్రి చెప్పారు.




# ఎపిలో సెమి కండక్టర్స్, చిప్ డిజైనింగ్ యూనిట్ ఏర్పాటుచేయండి

## సిలికాన్ జెన్ చైర్మన్ చిదంబరంతో మంత్రి నారా లోకేష్

**విశాఖపట్నం,నవంబరు 15:** ఎలక్ట్రానిక్స్ సిస్టమ్ డిజైన్ !! తయారీ - సెమీకండక్టర్స్ లో పేరెన్నిగన్న సిలికాన్ జెన్ సంస్థ చైర్మన్ చీదా చిదంబరంతో మంత్రి నారా లోకేష్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... ఎపిలో కోలొకేటెడ్ ఓశాట్ తో సెమీ కండక్టర్స్ ఫ్యాబ్రికేషన్ (ఫ్యాబ్), చిప్ డిజైనింగ్ సెంటర్ ఏర్పాటు చేయాలని కోరారు. ఎపి ఐటి, సెమీ కండక్టర్స్ పాలసీ 2.0లో దేశంలోనే అత్యుత్తమ ప్రోత్సాహకాలు ఉన్నాయని తెలిపారు. సంస్థ చైర్మన్ చీదా చిదంబరం మాట్లాడుతూ.... ఇంటిగ్రేటెడ్ సిస్టమ్‌ఇన్‌ప్యాకేజ్ సొల్యూషన్స్ కోసం అధునాతన 3డీ వేఫర్ స్టాకింగ్‌పై తాము దృష్టి సారించినట్లు చెప్పారు. తి। బిశిగేలు, దిశిగేలు, హైబ్యాండ్‌విడ్త్ మెమరీ, పవర్ మేనేజ్‌మెంట్ ।దిలు తయారీపై తమకు ఆసక్తి ఉందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ప్రతిపాదనలపై తమ సంస్థలో చర్చించి సానుకూల నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

# మైనింగ్ లీజుల్లో సిఎఫ్ఓ సరిహద్దుల తనిఖీ


ఐదు మైనింగ్ లీజుల హద్దులనుతనిఖీ చేస్తున్న సిఎఫ్ఓ

**డి.హిరెహాళ్ నవంబరు 15 ప్రభాతవార్త** కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ లోని బళ్లారి రిజర్వ్ ఫారెస్ట్ లో సంతరించుకున్న వివాదాస్పదంగా మారిన ఇనుప గనులు లీజులు సరిహద్దుల బౌండరీలను సర్కిల్ ఫారెస్ట్ అధికారిని యశోదాబాయి తనిఖీ చేశారు. శనివారం ఆమె సోషల్ ఫారెస్ట్రీ డిఎఫ్ఓ గురుప్రభాకర్ స్థానిక అటవీ శాఖ అధికారులతో కలిసి అనంతపురం జిల్లా డి.హిరెహాళ్ మండలం ఓబులాపురం వన్, ఓఎంసీ వన్, హెచ్ సిద్దాపురం వన్, మలపనగుడి వన్ లీజు గనులతో పాటు కర్ణాటక మైనింగ్ లీజులను చూపే సరిహద్దు బౌండరీలను పరిశీలించారు. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు 6 మంది కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో గత 15 రోజులు వివాదాస్పదమైన ఐదు మైనింగ్ లీజుల్లో నిర్వహించిన సర్వే తో పాటు ఇరు రాష్ట్రాల సరిహద్దులను సర్వే బృందం చరవాణిలో నిక్షిప్తం చేసిన సర్వే చిత్రాలు, రికార్డుల మేరకు మ్యాప్ చిత్రపటాలను ఆమె పరిశీలించినట్లు తెలిసింది. సుప్రీంకోర్టు పునర్నియమించిన 6 మంది సభ్యులకు కమిటీ ఈనెల 26న వివాదాస్పద గనుల లీజులను క్షేత్రస్థాయిలో నిర్ధారించేందుకు రానున్న సందర్భంగా సిఎఫ్ఓ పరిశీలనకు ప్రాముఖ్యత సంతరించుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. సర్వే ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో రాష్ట్రానికి చెందిన సర్వే ఆఫ్ ల్యాండ్ రికార్డ్స్, గనులు భూగర్భ శాఖ, అటవీ శాఖలు అధికారులు, సిబ్బంది వివాదాస్పద మైనింగ్ లోని ఐదు లీజుల్లో డ్రోన్, లిడార్ సర్వేను క్షేత్రస్థాయిలో 15 రోజులపాటు సరిహద్దుల బౌండరీల సర్వేను నిర్వహించారు. ఓఎంసీ, బిఐటిపి, వైఎం, ఏజీఎం, ఏఎంసీ లీజు గనుల్లో మూడు శాఖల ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహించిన సరిహద్దు బౌండరీల సర్వేను నిజనిర్ధారణ కమిటీ ఓఎంసీ యజమాని గాలి జనార్దన్ రెడ్డి ఆయా లీజు మైనింగ్‌ల్లో అన్యాక్రాంతం, అక్రమ తవ్వకాలు, అవినీతికి పాల్పడ్డారా లేదన్న అంశాలను తేల్చాల్సి ఉంది. ఈనెల 26 తర్వాత నిజనిర్ధాలను కమిటీ ఎలాంటి నివేదికలను సుప్రీంకోర్టుకు సమర్పించనుందని ఆయా మైనింగ్ లీజుల యజమానులతో పాటు కర్ణాటక కు చెందిన మైనింగ్ లీజుల యజమానులు, స్థానిక ప్రాంతం ప్రజలు, కార్మికులు వేచి చూస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఆర్ఓ రామచంద్రుడు, డిఆర్ఓ దామోదర్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

# విశాఖ సాగర తీరాన పెట్టుబడుల సునామీ

## ఫలించిన చంద్రబాబు కృషి - సిఎం సమక్షంలో రూ. 7,63,210 కోట్ల పెట్టుబడులకు ఎంఒయూలు - మంత్రుల సమక్షంలో రూ. 5,62,506 కోట్ల పెట్టుబడులకు ఎంఒయూలు - 3 రోజుల్లో రూ. 13,25,716 కోట్ల పెట్టుబడులు - విశాఖ సమ్మిట్‌ను బిగ్ హిట్ చేసిన పారిశ్రామిక వేత్తలు

**విశాఖపట్నం, నవంబర్ 15 ప్రభాతవార్త** విశాఖ సాగర తీరానికి పెట్టుబడుల సునామీ వచ్చింది. సీఐఐ భాగస్వామ్య సదస్సుకు అంచనాలకు మించిన స్థాయిలో పెట్టుబడులపై ఎంఓయూలు కుదిరాయి. ఒకటి కాదు.. రెండు కాదు.. వందల సంఖ్యలో ఎంఓయూలు కుదిరాయి... లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి... అదే స్థాయిలో ఉద్యోగాల కల్పనపై కంపెనీల నుంచి హామీలు వచ్చాయి. రెండు రోజుల పాటు జరిగే 30వ భాగస్వామ్య సదస్సులో ఎంఓయూలు కుదుర్చుకోవాలని భావిస్తే... పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామిక వేత్తలు పెద్ద ఎత్తున ముందుకు రావడంతో మూడు రోజుల పాటు ఎంఓయూలు కుదుర్చుకోక తప్పని సరైంది ప్రభుత్వానికి. మూడు రోజుల పాటు కుదుర్చుకున్న ఒప్పందాల విలువ రూ. 13,25,716 కోట్ల పెట్టుబడులు కాగా వీటి ద్వారా 16,31,188 ఉద్యోగాలు కల్పించేందుకు అవకాశాలు కన్పిస్తున్నాయి. వాస్తవానికి భాగస్వామ్య సదస్సులో భారీగా పెట్టుబడులు వస్తాయని ప్రభుత్వం ముందుగానే అంచనా వేసింది. రెండు రోజుల్లో సుమారుగా రూ. 10 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తాయని భావిస్తే... పారిశ్రామిక తగ్గేదెలే అన్నట్టుగా విశాఖ నగరానికి పోటెత్తారు. ఒప్పందాల విలువ రూ. 13 లక్షల కోట్లకు పైగా చేరింది. దీంతో ప్రభుత్వ వర్గాల్లో సంతృప్తి వ్యక్తమవుతోంది.అంచనాలకు మించి 30 శాతానికి మించి అదనంగా పెట్టుబడులుకూటమి ప్రభుత్వం ఏర్పడి నాటి నుంచే చంద్రబాబు నేతృత్వంలోని సర్కార్... పారిశ్రామికాభివృద్ధి మీద ఫోకస్ పెట్టింది. ప్రతి 15 రోజులకోసారి కెబినెట్ సమావేశాలు పెట్టుకున్న తరహాలో ఎస్ఐపీబీ సమావేశాలు పెట్టుకుంది. వివిధ సంస్థలకు పెద్ద ఎత్తున అనుమతులు ఇచ్చింది. ఈ క్రమంలో విశాఖ భాగస్వామ్య సదస్సు నాటికే సుమారుగా రూ. 10 లక్ష కోట్ల పెట్టుబడులు వచ్చాయి. ఏపీపై పారిశ్రామిక వర్గాల్లో నమ్మకం కలగడానికి ఇదే నిదర్శనం అని ప్రభుత్వం వివిధ సందర్భాల్లో చెబుతూనే ఉంది. దీన్ని మరింతగా కొన సాగించాలని... రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో పెద్ద ఎత్తున పరిశ్రమలు తీసుకువచ్చేలా చూడాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం విశాఖ తీరాన భాగస్వామ్య సదస్సును చేపట్టాలని ప్లాన్ చేసింది. దీనికి అనుగుణంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సింగపూర్, యూఏఈ, లండన్ వంటి దేశాల్లో పర్యటించారు. అక్కడి పారిశ్రామిక వేత్తలను ఆహ్వానించారు. పెట్టుబడులు పెట్టాల్సిందిగా కోరారు. దీంతో భాగస్వామ్య సదస్సు నిర్వహించిన రెండు రోజుల్లో భారీగా పెట్టుబడులు వచ్చేలా ఉన్నాయని ప్రభుత్వం కూడా అంచనాతో ఉంది. అయితే మూడు రోజుల పాటు రాష్ట్ర ప్రభుత్వంతో కుదుర్చుకున్న ఒప్పందాల విలువ రూ. 13 లక్షల కోట్లకు పైగా చేరడంతో అంచనాలను 100 శాతం చేరుకోవడంతో పాటు... అదనంగా మరో 30 శాతం మేర పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చేలా మార్గం సుగమం అయింది. ముఖ్యమంత్రి సమక్షంలోనే సగానికి పైగా పెట్టుబడులకు ఒప్పందాలుమూడు రోజుల పాటు జరిగిన ఒప్పందాల్లో మొత్తంగా రూ. 13,25,716 కోట్ల ఒప్పందాలు జరిగితే... అందులో సగానికి పైగా ఒప్పందాలను ముఖ్యమంత్రి సమక్షంలోనే జరిగాయి. మూడు రోజుల పాటు చంద్రబాబు సమక్షంలో కుదుర్చుకున్న ఒప్పందాల విలువ రూ.7,63,210 పెట్టుబడులు. 123 ఎంఓయూల ద్వారా ఈ పెట్టుబడులు వచ్చాయి. మూడు రోజుల పాటు జరిగిన ఎంఓయూల మేళాలో తొలి రోజున రూ. 3,65,304 కోట్ల మేర పెట్టుబడులకు ఒప్పందాలు జరిగాయి. రెండో రోజున రూ. 3,49,476 కోట్లు.

# గ్రీన్ ఎనర్జీ, సైబర్ సెక్యూరిటీ రంగాల్లో సహకారం అందించండి

## స్వదేశీ సైబర్‌సెక్యూరిటీ నిపుణులను మేమే తయారు చేస్తాం

## వరల్డ్ ఎకనమిక్ ఫోరం ఎండి జెరెమి జుర్గెన్స్‌తో మంత్రి లోకేష్ భేటీ




**విశాఖపట్టణం, నవంబర్ 15, ప్రభాతవార్త** :వరల్డ్ ఎకనమిక్ ఫోరం సెంటర్ ఫర్ ఫ్రాంటియర్ టెక్నాలజీస్ మేనేజింగ్ డైరక్టర్ జెరెమీ జుర్గెన్స్ తో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... 2070 నాటికి భారత్ నెట్‌జీరో ఉద్గారాలు సాధించేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తోంది. 2040 నాటికి దేశంలో విద్యుత్ అవసరం రెట్టింపు అవుతుంది. ఈ నేపథ్యంలో బలమైన గ్రీన్ ఎనర్జీ వ్యవస్థను నిర్మించడం అత్యవసరం. ఆంధ్రప్రదేశ్ లో మేము మార్పుకోసం ఎదురుచూడటం లేదు. మార్పును తెచ్చే క్రమంలో మేం ముందు వరుసలో ఉన్నాః మా రాష్ట్రాన్ని ప్రపంచ గ్రీన్ ఎనర్జీ హబ్‌గా మార్చేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నాం. పునరుత్పాదక ఇంధన రంగంలో !!115 బిలియన్ల పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో ముందుకు సాగుతున్నాం. భారతదేశ గ్రీన్ హైడ్రోజన్ లక్ష్యంలో 30!! ఆంధ్రప్రదేశ్ లోనే సాధించాలన్నది మా ధ్యేయం. ఇవి కేవలం గణాంకాలు మాత్రమే కాదు. విద్యుత్ భద్రత, ఆర్థిక పోటీ, పర్యావరణ సంరక్షణకు మేం చిత్తశుద్ధితో కృషిచేస్తున్నాం. మా లక్ష్యసాధనకు మీ వంతు సహకారం అందించండి.ఈరోజు ప్రపంచం పరస్పరం అనుసంధానమైన నేపథ్యంలో సైబర్‌సెక్యూరిటీ జాతీయ భద్రతలో కీలకం. అక్టోబర్ 2023 నుండి సెప్టంబర్ 2024 వరకు, భారతదేశంలో 369 మిలియన్లకి పైగా సైబర్‌సెక్యూరిటీ ఘటనలు గుర్తించారు. ప్రపంచవ్యాప్తంగా 2033 నాటికి సైబర్‌దాడులు సుమారు !!1 ట్రిలియన్ నష్టాలను కలిగించనుందని అంచనా. ఇవి చాలా ఆందోళనకరమైన అంశం. ఇవి కీలకమైన మౌలిక సదుపాయాలకు అడ్డంకులు సృష్టించి, ఆర్థిక అభివృద్ధి ప్రతిబంధకంగా మారతాయి. ఆంధ్రప్రదేశ్ ఐటి హబ్ గా అభివృద్ధి చెందుతోంది. మా రాష్ట్రంలో పరిశ్రమలు, రవాణా, విద్యుత్ రంగాలు వేగంగా అభివృద్ధి సాధిస్తున్నాయి. ఈ ప్రయాణం సజావుగా సాగాలంటే బలమైన సైబర్ సెక్యూరిటీ అవసరం. ఇదే సమయంలో, మాకు ఒక అనుకూల అంశం కూడా ఉంది. మా విద్యార్థుల 70!! శీగినిలీ కార్యక్రమాల్లో చేరారు. ఇది స్వదేశీ సైబర్‌సెక్యూరిటీ నిపుణులను తయారు చేసుకునేందుకు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న 40 లక్షల ప్రొఫెషనల్ సైబర్ నిపుణుల లోటును తీర్చే అవకాశం మాకు ఉంది. చమురు సహజ వాయువు, విద్యుత్, సప్లయ్ చెయిన్ వంటి కీలక రంగాల్లో సైబర్ సెక్యూరిటీ మూల్యాంకన నమూనాలను అమలు చేయడంలో సహకారాన్ని అందించండి.

## ఎల్జీ కెమ్ చీఫ్ సస్టైనబిలిటీ స్ట్రాటజీ ఆఫీసర్ యున్జోకోతో సిఎం చంద్రబాబు భేటీ


**విజయవాడ,నవంబరు 15,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని కాకినాడ, మూలపేటల్లో నాఫ్తా క్రాకర్ కాంప్లెక్స్, పాలిమర్స్ మాన్యుఫాక్చరింగ్ యూనిట్ నెలకొల్పేందుకు ముందుకు రావాలని ఎల్జీ కెమ్ సంస్థకు సీఎం ప్రతిపాదన జేఎస్ డబ్ల్యూతో కలిసి ఎల్జీ కెమ్ ఏర్పాటు చేయదలిచిన కాథోడ్ యాక్టివ్ మెటీరియల్ తయారీ యూనిట్‌కు పూర్తి సహకారం అందిస్తామన్న ముఖ్యమంత్రి ఏపీ సర్క్యులర్ ఎకానమీ పాలసీలో భాగంగా ప్లాస్టిక్ రీసైక్లింగ్ యూనిట్లను ఏర్పాటు చేసేందుకు వీలుందని సూచించిన సీఎం డేటా సెంటర్, ఏఐ, క్వాంటమ్.. రంగాల్లో ఏపీ ముందుకెళ్తోందని, ఏఐ యూనివర్సిటీ ఏర్పాటులో భాగస్వామి కావాలని కోరిన సీఎం.

# పరకామణి కేసు రాజీలో అసలు 'దోషు' లెవరు?

## - పూర్వ ఎవిఎస్ఓ హత్యతో తేలని దర్యాప్తు సందిగ్ధత

**తిరుమల,నవంబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి భక్తులు సమర్పించిన కానుకల లెక్కింపు పరకామణి భవనంలో చోరీ కేసును అనుకూలంగా మలచుకుని రాజీచేసిన ఉదంతంలో ఫిర్యాది,పూర్వ ఏవిఎస్ఓ వై.సతీశ్‌కుమార్ హత్యతో కర్త,కర్మ,క్రియ ఎవరనేది తేల్చడంలో సిఐడి అధికారులు తలలుపట్టుకునే పరిస్థితి ఎదురైంది. ఈ కేసు దాదాపు ఓ కొలిక్కి వచ్చి అసలు దోషులెవరనేది తేల్చేందుకు సిద్ధమవుతున్న సమయంలో ఉన్నఫళంగా శుక్రవారం వేకువజామున అనంతపురంజిల్లాతాడిపత్రి సమీపంలో రైల్వేట్రాక్‌పై మృతదేహంగా తేలడం పెద్ద సంచలనం కలిగిస్తోంది. ఇంతటి దారుణానికి ఎవరు ఒడిగట్టారు, పరకామణి కేసులో రాజీచేసుకునేలా ఒత్తిడి చేసిన వారెవరు,నిందితుడు రవికుమార్‌నుండి లబ్ధిపొందిన వారెవరనేది తేల్చడంలో సతీశ్‌కుమార్ వాంగ్మూలం కీలకమనేది సిఐడి డిజి రవిశంకర్‌అయ్యన్నార్, ఇతర అధికారులు భావించారు. ఇప్పుడు అసలు కీలక వ్యక్తి, పూర్వ ఏవిఎస్ఓ హత్యతో దర్యాప్తు ఎలా సాగనుందనేది ఆసక్తికరంగా మారింది. టిటిడి వర్గాలు కూడా ఒకింత అనుమానం వ్యక్తంచేస్తున్నారు. 2023 ఏప్రిల్‌లో పరకామణి నుండి విదేశీ కరెన్సీని రవికుమార్ చేతివాటం చూపి చోరీచేశాడనడంలో కీలక వ్యక్తి,సాక్షి పూర్వ ఏవిఎస్ఓ సతీశ్‌కుమారే. ఆయన ఫిర్యాదుపై నమోదైన కేసును 2023 మేనెల 30న ఛార్జిషీట్ దాఖలు చేయడం, సెప్టెంబర్ 9వతేదీ లోక్‌అదాలత్‌లో రాజీకుదుర్చుకోవడం వంటివి చకచకా జరిగిపోయాయి. ఈ ఉదంతంలో కీలకవ్యక్తిగా ఉన్న ఏవిఎస్ఓ పై ఒత్తిడి తీసుకువచ్చిందెవరనేది ఇప్పుడు తేలాల్సిన మొదటి ప్రశ్న. ఆయనపై అధికారి సివిఎస్ఓగా పనిచేసిన నరసింహాకిశోర్ ప్రోద్బలం చేశారనేది వైసిపి నేతలు చెబుతున్న ప్రధాన ఆరోపణలు. అయితే ఇంకా అసలు దోషులెవరనేది తేల్చాలంటే సిఐడి డిజి ,సిఐడి బృందం , గత విజిఒ, ఇద్దరు సిఐలు, ఓ ఎస్ఐ కీలకంగానే ఉన్నారు. గత టిటిడి బోర్డులో పెద్దలు, ఓ ఉన్నతాధికారి, ఓ పోలీస్ అధికారి కీలకంగా వ్యవహరించి వాటాలు పంచుకున్నారనేది బలమైన ఆరోపణలు కూడా. ఈకేసు వివరాలు సిఐడి ఐజి ద్వారా డిసెంబర్ 2కి హైకోర్టు ధర్మాసనంకు సీల్డుకవర్‌లో నివేదిక సమర్పించేందుకు వేగంగా విచారణ చేస్తున్న సమయంలో సతీశ్‌కుమార్ మరణంతో సిఐడి అధికారులు కలతచెందారు. చోరీకేసులో నిందితుడుగా ఉన్న రవికుమార్ హైకోర్టును ఆశ్రయించి తన ఆస్తుల విచారణపై నిలుపుదలచేయాలని పిటిషన్‌దాఖలు చేసిన సందర్భంలా దారుణం జరగడం కూడా అనేక అనుమానాలకుతావిస్తోంది.





సమావేశంలో మాట్లాడుతున్న అనుముల వంశీకృష్ణ

# రూ.ఐదుకోట్లతో అదనంగా నెయ్యి నిల్వ ట్యాంకర్లు

## - రూ.2.24లక్షల కిలోల నెయ్యికి దాత సహకారం

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి నిత్యనైవేద్యాలు ,లడ్డూప్రసాదాల తయారీకోసం అవసరమైన నెయ్యిని బూందీపోటులో నిల్వచేసుకునే దిశగా తిరుమల తిరుపతి దేవస్థానం చర్యలు తీసుకుంది. ఇందుకోసం దాత సహకారంలో ఐదుకోట్ల రూపాయలతో అదనంగా నాలుగు ట్యాంకర్లు ఏర్పాటుజరిగింది. ఈ నూతన నెయ్యిట్యాంకర్లు ఆలయానికి పక్కనే ఉన్న నెయ్యిట్యాంకర్లు సమీపంలోనే ఏర్పాటు చేశారు. రానున్న రోజుల్లో నెయ్యి సరఫరాకు టెండర్లు పిలిచి కాంట్రాక్టర్లు సరఫరా చేసే నెయ్యిని ఈ నూతన ట్యాంకర్లలో నిల్వచేసేలా చూడనున్నారు. ఇప్పటికే తిరుమలలో ఆలయానికి పక్కనే బూందీపోటుకు అనుబంధంగా ఉన్న నెయ్యిట్యాంకర్లలో 85వేల లీటర్లు నిల్వచేసుకునే సామర్థ్యం ఉంది. గతంలో 24,500లీటర్ల నెయ్యి మాత్రమే నిల్వచేసుకునే సదుపాయం ఉండేది. అయితే ఇతరరాష్ట్రాల నుండి డెయిరీలు నెయ్యిసరఫరాలో జాప్యం జరుగుతుండటంతో వాటి సామర్థ్యాన్ని ఐదేళ్లక్రిందట పెంపుచేశారు. ప్రస్తుతం టిటిడి దాత సహకారంతో మరో నాలుగు నెయ్యి ట్యాంకర్లను ఏర్పాటుచేసింది. ఇందులో 2.24లక్షలు కిలోల నెయ్యినిల్వకు అవకాశం కలుగుతుంది. ప్రస్తుతం తిరుమలలో నాలుగులక్షల వరకు లడ్డూలు రోజువారీగా తయారుచేస్తున్నారు. ఇందుకు రోజుకు 500లీటర్లుపైగా నెయ్యి వినియోగిస్తున్నారు. లడ్డూల తయారీలో నెయ్యి కీలకం కావున నెయ్యినిల్వలను పెంచుకునేందుకు టిటిడిఅధికారులు శ్రద్ధ చూపారు. ఎన్.(శీనివాసన్ విరాళంగా అందించిన ఐదుకోట్ల రూపాయలతో పనులు చేపట్టారు.

# రాజ్యసభ, ఎమ్మెల్సీ రిజర్వేషన్‌లు ఇవ్వాలి

## ఆదివాసీల సదస్సు డిమాండ్

**విజయవాడ, నవంబర్ 15, ప్రభాతవార్త** :ఎస్సీ, ఎస్టీ, బిసిలకు రాజ్యసభ, ఎమ్మెల్సీ పదవులలో రిజర్వేసన్లు అమలు చేయాలని, ఈ మేరకు కేంద్రప్రభుత్వం రాజ్యాంగ సవరణ చేయాలని ఆదివాసీ రాష్ట్ర సదస్సు కేంద్ర ప్రభుతానిన డిమాండ్ చేశారు. శనివారం విజయవాడలో బిరా ్సముండా 150వ జయంతి సందర్భంగా జరిగిన ఆదివాసీల రాష్ట్ర సదస్సు లో ఆదివాసీ మేధావుల ఫోరం రాష్ట్రాధ్యక్షుడు వంశీకృష్ణ అధ్యక్షత వహించి మట్లాడుతూ ఆదివాసీలకు నామినేటెడ్ పోస్టులివ్వడంలో తీవ్ర వివక్ష నెలకొందని, రాజకీయ పార్టీలన్నీ ఆదివాసీలను నిర్లక్ష్యం చేస్తున్నాయని ఆరోపించారు. ఈ వివక్షను ఎదుర్కోవాలంటే రాజ్యసభ, ఎమ్మెల్సీ పదవుల్లో రిజర్వేషన్ కల్పించడం తప్పదన్నారు. ఈ రిజర్వేషన్ల చట ్టం కోసం పోరాటాలకు సిద్ధం కావాలని వరప్రసాద్ యాదవ్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంఆర్పీఎస్ రాష్ట్రాధ్యక్షుడు పేరుపోగు వెంకటేశ్వరరావు, ఎరుకుల హక్కుల పోరాట సంఘం అధ్యక్షుడు

# ఆంధ్రప్రదేశ్ బాలల సంఘం రాష్ట్ర అధ్యక్షుడుగా పరుచూరి లోహిత్

## ప్రధాన కార్యదర్శిగా మన్నవ రిషిత్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా తన్నీరు రెహాన్ ఎన్నిక

**విజయవాడ,నవంబరు 15,ప్రభాతవార్తప్రతినిధి:** అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ అనుబంధ సంఘం ఆంధ్రప్రదేశ్ బాలల సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా పరుచూరి లోహిత్ (ఎన్టీఆర్ జిల్లా) రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మన్నవ రిషిత్ (ఈ ఏలూరు జిల్లా) ఆర్గనైజింగ్ కార్యదర్శిగా తన్నీరు రెయిన్ (బాపట్ల జిల్లా) గౌరవాధ్యక్షులుగా మందగల సాయికుమార్ ఎన్నిక. విజయవాడలో నిర్వహించిన రాష్ట్ర బాలల సమ్మేళనం కార్యక్రమంలో విజయవాడ ఎన్టీఆర్ జిల్లాకు చెందిన పరుచూరి లోహిత్ అధ్యక్షులుగా ఏలూరు జిల్లాకు చెందిన మన్నవ రిషిత్ ప్రధాన కార్యదర్శిగా బాపట్ల జిల్లాకు చెందిన తన్నీరు రెయిన్ ఆర్గనైజేషన్ కార్యదర్శిగా మంద గళ్ళ సాయికుమార్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులుగా లంకా గోవిందరాజులు రాష్ట్ర కోఆర్డినేటర్గా ఎన్నికైనట్లు అఖిల భారతీయ యువజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పరుచూరి రాజేంద్ర బాబు తెలిపారు. ఉపాధ్యక్షులుగా బాణాల జాహ్నవి విజయవాడ, జల్లిక భగత్ గుంటూరు లాస్య శ్రీకాకుళం, మనోహర్ నెల్లూరు సహాయ కార్యదర్శులుగా పి చైత్ర ప్రియ రాజమండ్రి అప్ప రాజు శ్రీరామ్ పల్నాడు కోశాధికారిగా షణ్ముఖప్రియ.

# 'కల్తీ' నెయ్యి కేసులో గత 'పోటు' తప్పిదాలు

**తిరుమల, నవంబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** అసంఖ్యాక మంది భక్తులు గడచిన ఐదేళ్ళలో కొన్ని వందలసార్లు తిరుమల లడ్డూ నాణ్యత లేదని, రుచితగ్గిందని చేసిన ఫిర్యాదులు అప్పట్లో దుమారం రేపాయి. లడ్డూలు గట్టిగా ఉన్నాయని,పంచిపెట్టేందుకు చూసినా తునగడం లేదని కూడా ఆరోపణలు వెల్లువెత్తాయి. ప్రతినెలా శుక్రవారం జరిగే "డయల్ యువర్ ఇఒ"కార్యక్రమంలోనూ దేశవ్యాప్తంగా ఉన్న శ్రీవారి భక్తులు లడ్డూనాణ్యతపై పెదవిరిచారు. లడ్డూల నాణ్యత పెంచాలని, నెయ్యి వాసన లేకపోయిందని, పంచదార ,కలకండ పలుకులు తప్ప కుంకుమపువ్వు,జీడిపప్పు, ఎండుద్రాక్ష, పచ్చకర్పూరం మిశ్రమం అస్సలు కనిపించడం లేదని ఫిర్యాదు చేసిన సందర్భాలు కోకొల్లలు. దీనిపై అప్పట్లోనే టిటిడి అధికారులు ఆ సమయానికి ఏదో ఒక సమాధానం చెప్పి చేతులు దులుపేసుకున్నారు. అప్పుడే లడ్డూపై వస్తున్న ఫిర్యాదులు, ఆరోపణల నేపథ్యంలో ఏకంగా టిటిడి ఉన్నతాధికారులు పట్టుబట్టి ఆలయ డిప్యూటీ ఇఒ సమక్షంలో పోటు అధికారితో కలసి వైష్ణవబ్రాహ్మణులతో వైభవోత్సవ మండపంలో మీడియాకు వివరణతో కూడిన తప్పులు వెల్లడించారు. లడ్డూనాణ్యతపై "2023 డిసెంబర్ 9వతేదీ" తిరుమలలో పోటులో పనిచేస్తున్న వైష్ణవ బ్రాహ్మణులతో దిట్టంప్రకారమే లడ్డూలు తయారుచేస్తున్నామని, కొన్ని తరాలనుంచి పారంపర్యంగా స్వామివారి పోటులో సేవలందిస్తూ లడ్డూల తయారీ జరుగుతోందని పలికించారు. లక్షమందిపైగా భక్తులు వస్తున్నారని, అవసరమైన మేరకు రోజువారీగా 3.50లక్షల లడ్డూలు తయారుచేస్తున్నామని అప్పట్లో వెల్లడించారు. లడ్డూల తయారీలోరాజీలేని ధోరణితో పనిచేస్తున్నామని వైష్ణవ బ్రాహ్మణులు మనసులో మాట బలవంతంగా బయటపెట్టారు. గత అధికారులుకూడా లడ్డూ నాణ్యతపై ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారని ఆరోజు పలికారు. పోటులో వైష్ణవ బ్రాహ్మణులు కొన్ని తరాలుగా లడ్డూ తయారీలో నైపుణ్యం సాధించామని చెప్పడం కొసమెరుపు.లడ్డూ ప్రసాదం నాణ్యత తగ్గేప్రసక్తేలేదని వారిద్వారా స్పష్టం చేయించారు.

తొమ్మిదేళ్లుగా చాపకింద నీరులా వ్యాప్తిస్తున్న ఐసిస్ ఉగ్రవాదం పోలీసులను ఇబ్బంది పెడుతోంది. ఎక్కడో సిరియాలోస్థావరం కలిగి మధ్య ఆసియా దేశాలతో పాటు పలు యూరప్ దేశాలను, అమెరికానువణికించిన ఐసిస్ భారత్‌లో వేళ్లూనుకుని దేశ వ్యాప్తంగా విస్తరించాలని చేస్తున్న ప్రయత్నాలు నిఘా వర్గాలను సైతం షాక్‌కు గురిచేయసాగాయి. ఈ సంస్థ కార్యకలాపాలపై జాతీయ దర్యాప్తు సంస్థ మొదటి నుంచి అనుమానం చెంది నిఘావుంచగా 2016లో వీరి కార్యకలాపాలపై పక్కా సమాచారం అందడంతో అదే ఏడాది ముగ్గురిని, అనంతరం మరో ఆరుగురిని అరెస్టు చేసింది. ఇందులో ఎనిమిది మందికి జైలు శిక్షలుపడ్డాయి. హైదరాబాద్‌తో పాటు కేరళనుంచి పలువురు యువతీ, యువకులు ఐసిస్‌లో చేరేందుకు సిరాయాకు వెళ్లగా ఇందులో కొందరు అక్కడి యుద్ధంలో చనిపోగా ఇంకొందరు వెనక్కు వచ్చారు. యుపి, మధ్యప్రదేశ్‌లలోనూ ఐసిస్ పలుఉగ్రదాడులకు పాల్పడింది. ఇక తాజావిషయానికి వస్తేభారత్‌లో ఐఎస్ఐ ఉగ్రవాదులతోపాటు ఐసిస్ తొలిసారిగాకలిసి ఉగ్రదాడులకు పాల్పడడం పోలీసులను కలవర పరిచింది. వారంరోజులక్రితం గుజరాత్‌లో నలుగురు ఐసిస్‌టెర్రరిస్టులు అరెస్టవగా ఇందులో హైదరాబాద్‌కు చెందిన ఒక వైద్యుడు వున్నాడు. దీని తరువాత కొన్నిగంటల వ్యవధిలో జమ్ముూకాశ్మీర్, హరియాణా, ఢిల్లీలో తొమ్మిదిమంది ఐఎస్ఐ ఉగ్రవాదులు అరెస్టయ్యారు. వీరివద్ద నుంచిభారీగాఆయుధాలు, పేలుడు పదార్థాలు లభ్యమయ్యాయి. అరెస్టయిన వారిలో ముగ్గురు వైద్యులుండగా ఒక మహిళా వైద్యురాలుకూడా వుంది. వీరినివిచారిస్తున్న తరుణంలో ఢిల్లీలోని ఎర్ర కోటవద్ద కారు బాంబు పేలుడుజరిగింది. ఇది ఆత్మాహుతి దాడిగా నిర్ధారించారు. ఘటనలతో ఐసిస్, ఐఎస్ఐలు భారత్‌లో ఉగ్రదాడులకు కలిసిపని చేయాలని భావిస్తున్నట్లు నిఘావర్గాలు అనుమానిస్తున్నాయి. మొత్తం మీద భారత్‌ను 33 ఏళ్లుగాఉగ్రవాద భూతంవెంటాడుతూనేవుంది.

# భారత్‌లో ఆగని ఉగ్రదాడులు..

**డి.మురళీధర్ అమర్‌నాథ్**

ప్రపంచ పటంలో ఓవైపు అగ్రగామిగా దూసుకుపోతున్న భారత్‌ను దశాబ్దాలుగా ఉగ్రభూతం వెంటాడుతూనే వుంది. ఒకప్పుడు ఢిల్లీ, ముంబాయి నగరాలలోనే ఉగ్రవాదుల దాడులు జరగగా ఇప్పుడు అన్ని మెట్రోనగరాలు వారి హిట్ లిస్టులో చేరాయి. నిన్నటి వరకు పాక్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థలు భారత్‌ను టార్గెట్ చేయగా కొన్నేళ్లుగా ఐసిస్ కూడా ఈ జాబితాలో చేరింది. 1992 డిసెంబరులో యుపిలోని బాబ్రీ మసీదు విధ్వంసం తరువాత జంట నగరాలలో వెలుగు చూసిన ఉగ్రవాదం అనంతర కాలంలో పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థల నుంచి తాజాగా మధ్య ఆసియా దేశాలతో పాటు అమెరికా, యూరప్ దేశాలను హడలెత్తించిన ఐసిస్ రాకతో అనేక రూపాలు సంతరించుకుని 33ఏళ్ల కాలంలో అనేక విధ్వంసాలకు నిలయంగా మారింది. ఈ క్రమంలోనే మూడు ఆత్మాహుతి దాడులతో పాటు పదుల సంఖ్యలో బాంబు పేలుళ్ల ఘటనలు జరగగా ఆత్మాహుతికి పాల్పడ్డ ఉగ్రవాదులతో కలిపి అమాయకులు, పోలీసులు వెయ్యిమంది వరకు చనిపోయారు. ఇదే సందర్భాలలో రాజకీయ నాయకులు కూడా హత్యకు గురయ్యారు. ఒకప్పుడు కేవలం కొన్ని నగరాలలోనే ఉగ్రవాద కార్యకలాపాలు వుండగా ఇప్పుడు గ్రామీణ ప్రాంతాలలోనూ విస్తరించడం గమనార్హం. ఉగ్ర సంస్థలకు సిమి, పిఎఫ్ఐ వంటి మరికొన్ని ఛాందసవాద సంస్థలు సహకరిస్తుండడం విశేషం. ఈ నేపథ్యంలో జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ) తరహాలో దేశ వ్యాప్తంగా ఉగ్రవాద కదలికలను శాశ్వతంగా అణచి వేసేందుకు ప్రత్యేక విభాగం వుండాలని నిపుణులు కోరుతున్నారు. భారత్‌లో ఉగ్రవాద దాడుల వెనుక పాక్ హస్తం వుందనేది బహిరంగ రహస్యమే. ఒకప్పుడు బ్రిటీష్ వలసవాద రాజ్యంగా వున్న అఖండ భారత్ 1947లో భారత్, పాకిస్థాన్‌గా అవతరించగా ఇండియా ప్రజాస్వామ్య దేశంగా వర్ధిలి ఆర్థికంగా ఎదిగింది. పాక్ మాత్రం మిలటరీ కబంధహస్తంలో నలిగి, అవినీతికి కేరాఫ్‌గా మారి ఆర్థికంగా చితికి పోయింది. ఇదే సమయంలో 1972లో తూర్పు పాకిస్థాన్‌గా వున్న బంగ్లాదేశ్ స్వతంత్ర దేశంగా అవతరించేందుకు భారత్ చేసిన సహాయం తరువాత పాక్ భారత్‌పై శత్రుత్వం పెంచుకుంది. దీని తరువాత భారత్‌లో ఉగ్రదాడులతోపాటు నకిలీ నోట్ల చలామణికి పూనుకుంది. భారత్‌కు స్వాతంత్ర్యం వచ్చిన సమయంలో జమ్మూ కాశ్మీర్, రాజస్థాన్‌లోని జునాఘడ్, హైదరాబాద్ సంస్థానాలకు కావాలని డిమాండ్ చేసి విఫలమైన పాక్ ఆ తరువాత బంగ్లాదేశ్ కూడా కోల్పోవడంతో మరింత రగిలిపోసాగింది. దీని తరువాత అవకాశం వచ్చిన ప్రతీసారి భారత్‌లో ఉగ్రదాడులకు



పాక్ ప్రయత్నాలు చేస్తూనే వుంది. ఇందుకోసం పాక్ గూఢచార సంస్థ ఐఎస్ఐ లష్కర్ ఏతోయిబా, జైష్ ఏ మహమద్ సహా పలు ఉగ్రవాద సంస్థలను ఏర్పాటు చేసింది. ఇందులో వందల సంఖ్యలో జీహాదీలను చేర్పించి వారిని వీలు చూసుకుని భారత్‌లో పంపుతోంది. 1992 డిసెంబరులో బాబ్రీ మసీదు విధ్వంసానికి ముందు భారత్‌లో పెద్దగా ఉగ్రవాద కార్యకలాపాలు లేవని చెప్పాలి. ఒకటి అరా వున్నా ఇవన్నీ జమ్ముూకాశ్మీర్‌కే పరిమితం అయ్యేవి. అయితే 1992 తరువాత ముంబాయి, ఢిల్లీ, బెంగళూరు, చెన్నై. పూణె సహా అనేక నగరాలలో ఉగ్రదాడులు జరిగాయి. ముంబాయిలో అయితే అనేకసార్లు ఉగ్రవాదులు విధ్వంసానికి పాల్పడ్డారు. హైదరాబాద్ వరకు వస్తే 1992లో మొదట అబిడ్స్, హుమాయూన్ నగర్ పోలీస్ స్టేషన్‌పై బాంబు దాడులు జరగగా ఆ తరువాత బిజెపి నాయకులు వరుసగా హత్యకు గురయ్యారు. ఈ హత్యలకు కారకులైన ఉగ్రవాదులు తిరుమల్‌గిరిలోపోలీసు ఎన్‌కౌంటర్‌లో హతమయ్యారు. హైదరాబాద్‌తో పాటు బెంగళూరు, చెన్నై, కోయంబత్తూరు, ముంబాయి. ఢిల్లీ, పూణె నగరాలలో ఆ తరువాత ఉగ్రవాద కార్యకలాపాలు మరింత పెరిగాయి. ప్రతియేటా డిసెంబర్ ఆరవ తేదీన జరిగే బ్లాక్ డే హైదరాబాద్‌లోని పాతబస్తీతో పాటు ముంబాయి నగరాలలో పదేళ్లకుపైగా హింసకు దారితీసి ఏటా చాలామంది అమాయకులు బలవడం వరకు వెళ్లింది. ఈ క్రమంలోనే భారత్‌లో పాకిస్థాన్ ప్రేరేపిత జమ్మూకాశ్మీర్ లెబరేషన్ ఫ్రంట్ (జెకెఎల్ఎఫ్) ద్వారా మొదట ఉగ్రవాద కార్యకలాపాలకు బీజం పడింది. అప్పట్లో ఢిల్లీ, ముంబాయి. హైదరాబాద్‌లో జెకెఎల్ఎఫ్ బలంగా వుండింది. ఈ క్రమంలోనే జెకెఎల్ఎఫ్ సంస్థ ఉగ్రవాదులను పట్టుకునేందుకు టోలిచౌకిలోని బృందావన్ నగర్‌కు వెళ్లిన అప్పటి ఇంటెలిజెన్స్ అదనపు ఎస్పీ కృష్ణ ప్రసాద్‌తోపాటు గన్‌మెన్ వెంకటేశ్వరరావు ఉగ్రవాదుల కాల్పుల్లో చనిపోయారు. ఈ ఘటన అప్పట్లో దేశవ్యాప్తంగా సంచలనం రేపింది. దీని తరువాత జరిగిన పోలీసు ఎన్‌కౌంటర్‌లో పోలీసు అధికారి, ఆయన గన్‌మెన్‌ను కాల్చి చంపిన లాయక్ అహ్మద్ అనే ఉగ్రవాది హతమయ్యాడు. అనంతరం మరో ఉగ్రవాది ముజీబ్ అహ్మద్‌ను అరెస్టు చేసి అతనికి జీవితఖైదు పడేలా చేయడంలో పోలీసులు విజయం సాధించారు. దీని తరువాత లష్కర్ ఏ తోయిబా, జైష్ ఏ మహమ్మద్, హర్కతుల్ అన్సార్ వంటి పలు సంస్థలు భారత్‌ను టార్గెట్ చేశాయి. అయితే వీటి కార్యకలాపాలను భద్రతా బలగాలు సమర్ధవంతంగా ఎదుర్కొంటున్నా కొన్నిసార్లు ఉగ్రమూకలది పై చేయిగా వుంటోంది. 1993లో ముంబాయి రైల్లో జరిగిన బాంబు పేలుళ్లు, 2010లో ముంబాయి తాజ్ హోటల్‌లో జరిగిన ఉగ్రవాదుల భీతావహ దాడులు, ఢిల్లీ, ముంబాయి, పూణె, చెన్నై, కోయంబత్తూరులో జరిగిన వరుస బాంబు పేలుళ్లు ఆయా నగరాలను వణికించాయి. 2019లో జమ్మూ కాశ్మీర్‌లోని పుల్వామలో సిఆర్‌పిఎఫ్ సిబ్బంది వెళుతున్నబస్సుపై జరిగిన ఆత్మాహుతి దాడి అదిపెద్ద దాడిగా చెప్పాలి. ఈ దాడిలో 44మంది పోలీసులు బలయ్యారు. భారత్‌లో జరిగిన రెండవ ఆత్మాహుతి దాడి ఇది. అంతకు ముందు 2006లో హైదరాబాద్‌లో జరిగింది. ఇక హైదరాబాద్ వరకు వస్తేఇక్కడ కూడా పలు ఉగ్రదాడులు జరిగాయి. పలువురు నాయకులు, పోలీసు అధికారులు హత్యకు గురయ్యారు. పలుమార్లుబాంబు దాడులు, ఒక ఆత్మాహుతి దాడులు జరిగాయి. లష్కర్ ఏ తోయిబా, హుజీతో పాటు మరికొన్ని ఉగ్రవాద సంస్థలు హైదరాబాద్‌ను అనేకమార్లు టార్గెట్ చేయగా ఈ సంస్థల కుట్రలను పోలీసులు నిర్వీర్యం చేశారు. ఇదే సమయంలో పాక్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థలు నగరంలో ఐదు చోట్ల బాంబు పేలుళ్లకు పాల్పడి వంద మంది వరకు బలిగొన్నారు. ఇందులో 2006లో బేగంపేట్‌లోని అప్పటి టాస్క్‌ఫోర్స్ కార్యాలయంపై బంగ్లాదేశ్‌కు చెందిన దాలిన్ అనే ఉగ్రవాదితో పాక్ ఉగ్రవాద సంస్థలు ఆత్మాహుతిదాడి చేయించగా సత్య నారాయణ అనే హోంగార్డుతో పాటు ఉగ్రవాది దాలిన్ కూడా చనిపోయాడు. ఇక ఇదంతా ఒక ఎత్తుకాగా 2007 మే నెలలో మక్కా మసీదులో జరిగిన బాంబు పేలుడులో ఏడుగురు, అనంతరం చెలరేగిన అల్లర్లలో పోలీసు కాల్పులకు మరో 11 మంది మరణించడం దేశ వ్యాప్తంగా కలకలం రేపింది. దీని తరువాత అదే ఏడాది ఆగస్టు నెలలో లుంబినీ పార్క్, గోకుల్ ఛాట్‌లో జరిగినజంట పేలుళ్లలో 42మంది బలికాగా వంద మందికి పైగా క్షతగ్రాతులయ్యారు. మక్కా మసీదు బాంబు పేలుడు, పోలీసు కాల్పులకు ప్రతీకారంగానే ఈ జంట పేలుళ్లకు పాల్పడినట్లు పాక్ ప్రేరేపిత ఇండియన్ ముజహిదీన్ సంస్థ ఉగ్రవాదులు లేఖ వదలడం సంచలనం రేపింది. ఇదే సమయంలో మలక్‌పేట్ లో పేలకుండా వున్న మరో బాంబును పోలీసులు నిర్వీర్యం చేయడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఈ కుట్రకు కారకుడైన కర్నాటకకు చెందిన రియాజ్ భత్కల్ పాకిస్తాన్‌కు పారిపోగా మిగతా వారిలో పది మంది పట్టుబడ్డారు. దీని తరువాత 2013 ఫిబ్రవరి 21వ తేదీన దిల్‌సుక్‌నగర్‌లో సంభవించిన జంట బాంబు పేలుళ్లు మరోసారి దేశ వ్యాప్తంగా కలకలం రేపాయి. ఈ జంట పేలుళ్లలో 18 మంది మరణించగా 150 మందికి పైగా గాయపడ్డారు. ఈ ఘటనకు కూడా ఇండియన్ ముజహిదీన్ సంస్థ కారణంగా తేలింది. ఈ కేసులో కూడా కొందరు పట్టుబడగా మరికొందరు పరారీలు వున్నారు. ●

బీహార్

జడివాన వెలిసిన తర్వాతే విరిగిన చెట్లు, ఒరిగిన ఇళ్ల లెక్క తెలుస్తుంది. బీహార్‌లో తాజాగా జరిగిన ఎన్నికలు, వాటి ఫలితాలను పరిశీలిస్తే.. ఎంతో ఎత్తుకు ఎదగాలనుకొని చివరికి కదలలేని స్థితిలో కూలబడిన పార్టీగాకాంగ్రెస్ కనిపిస్తుంది. మహాగఠ్‌బంధన్ ( విపక్ష కూటమి) లో ఆర్జేడీ తర్వాత ప్రధాన పక్షంగా ఉన్న కాంగ్రెస్ అసెంబ్లీ ఫలితాల తర్వాత తిరిగి కోలుకోలేని పరిస్థితిలోకి వెళ్లిపోయినట్లుగాకనిపిస్తుంది. ఆ పార్టీ అగ్రనేత అయిన రాహుల్ గాంధీ ఈ ఎన్నికలను చాలా ప్రతిష్టాత్మకంగా తీసుకుని ప్రచారం చేశారు. ఎన్నో ఓటముల తర్వాత కూటమిని అధికారంలోకి తేవడం ద్వారానైనా రాజకీయాల్లో తలెత్తు కోవాలని భావించారు. మహాగఠ్ బంధన్ అధి కారంలోకి వస్తే కీలక భాగస్వామిగా చక్రం తిప్పాలనుకున్నారు. అయితే ఆయనవన్నీ అడియాశలేనని ఫలితాలు మరోసారి నిరూపించాయి. 243 సీట్లున్న అసెంబ్లీలో 61 స్థానాలకు పోటీ చేసినా దానిలో పదోవంతు అంటే ఆరు సీట్లనుమాత్రమే సాధించగలిగిందంటే గత వైభవాన్ని కాంగ్రెస్ పూర్తిగా కోల్పోయినట్లే భావించాలి. కనీసం గత ఎన్నికల్లో సాధించిన సీట్లనైనా నిలబెట్టుకొనలేక పోయిందంటే 'రాహుల్ ప్రభావం' ఎన్నికల్లో ఎంతగా క్షీణించిందో అర్థమవుతుంది. 2020లో జరిగిన ఎన్నికల్లో 19 సీట్లు గెలుచుకొని కనీసం తలెత్తుకు తిరిగిన కాంగ్రెస్ ఈసారి వాటి లో 13 సీట్లను కోల్పోయి అట్టడుగుకు చేరింది. మహాకూటమిలోని ప్రధాన పార్టీ ఆర్జేడీ కూడా ఈసారి 50సీట్లను కోల్పోయి 25 స్థానాల దగ్గర నిలబడింది. మొత్తం అన్ని స్థానాలకు పోటీ చేసినా, కూటమికి లభించిన సీట్లు 35 మాత్రమే కావడం చూస్తే అధికార ఎన్డీయే కూటమి ప్రభావం జనంపై ఎంత అధికంగాఉన్నదో అర్థమవుతుంది. ఎన్నికల ప్రచారంలో రాహుల్ అనుసరించిన తీరు మొదట్లో ఆశాజనకంగాకనిపించినా, రాను రాను సన్నగిల్లింది. చివరికి సొంత పార్టీ నేతలే ఆయనను విమర్శించే పరిస్థితిఏర్పడింది. రాహుల్ ప్రచారాంశంగా ఉన్న 'సర్' వ్యతిరేకత ఎటువంటి ప్రభావం చూపకపోవడం కూడా ఆలోచించవలసిన విషయం. సర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) పేరుతో ఎన్నికల సంఘం జరిపిన

# కనువిప్పు లేదా?

**ఎ.వి.వి ప్రసాద్**

ఓటర్ల జాబితా ప్రత్యేక పరిశీలనలో దాదాపు 60లక్షల ఓట్లు తొలగించారనీ, దాని వల్లమొత్తం ప్రజాస్వామ్యమే తలకిందులయ్యే పరిస్థితి ఏర్పడిందనీ విమర్శిస్తూ రాహుల్ తన ప్రచారాన్ని ఉధృతంగానే సాగించారు. అయితే ఫలితాలు మాత్రం పూర్తిగా నిరాశనేమిగిల్చాయి. ఓటు అధికార యాత్ర, దానికి ముందు పాద యాత్ర చేసి 25నియోజక వర్గాలలోని 110 అసెంబ్లీ నియోజకవర్గాలను చుట్టి వచ్చినా చివరికి ఫలితం లేకపోయింది. రాహుల్ పాదయాత్ర సాగినమార్గంలోని ఏఒక్క నియోజక వర్గంకాంగ్రెస్‌కు విజయాన్ని చేకూర్చకపోవడం గమనించవలసిన అంశం. బిజెపి, ఎన్నికల కమిషన్ పై రాహుల్ చేసిన 'ఓటు చోరీ' ఆరో పణఓటర్లపై ఎలాంటి ప్రభావం చూపలేదంటే దానిలో పసలేదనే అనుకోవాలి. రాహుల్ ఓటుచోరీ ఆరోపణ చేస్తే, ఆర్జేడీ నేత, ముఖ్యమంత్రి అభ్యర్థి అయిన తేజస్వియాదవ్ నితీశ్‌పై సీటు చోరీ ఆరోపణలు చేశారు. కానీ వాటివల్ల కూటమికి గానీ, ఆయా నేతలకు కానీ ఎలాంటి ప్రయోజనంచేకూరలేదనే తెలుస్తుంది. రాహుల్ పాదయాత్రలో కనిపించిన జనస్పందనతో ఈసారి కనీసం 100సీట్లు పైగా పోటీ చేయాలనీ, వాటిలో కనీసం 75సీట్లు సాధించాలనీ ప్రణాళిక వేసుకొన్నారు. అయితే ముఖ్యమంత్రి లేదా డిప్యూటీ సీఎం కుర్చీ అయినా ఎక్కాలని కలలు కన్నారు. కానీ ఆర్జేడీ చాలా సందర్భాల్లో అడ్డుపడుతూ వచ్చింది. కాంగ్రెస్‌ను కూటమిలో 'అనవసర భారం'గానే ఆర్జేడీ భావించినట్లు కనిపించింది. కూటమిలోని అనైక్యత వల్ల కాంగ్రెస్‌తో పాటు ఆర్జేడీకి కూడా తీవ్ర నష్టం వాటిల్లింది. చాలా నియోజకవర్గాల్లో స్నేహపూర్వక పోటీలు జరగడంతో ఆర్జేడీ, కాంగ్రెస్‌కు భారీ నష్టమే కలిగిందని చెప్పాలి. అటువంటి పోటీలు జరగడానికి తేజస్వి, రాహుల్ వైఖరులే ప్రధాన కారణం. రాహుల్ చేసిన 'ఓట్ చోర్'నినాదం కంటె, ప్రధాని మోడీ ఎన్డీయే తరపున చేసిన 'జంగిల్ రాజ్' నినాదం ప్రభావమే ఓటర్లపై ఎక్కువ పని చేసినట్లు కనిపిస్తుంది. ఆర్జేడీ, కాంగ్రెస్ కూటమి అధికారంలోకి వస్తే ఒకప్పటి జంగిల్ రాజ్ మొదలవుతుందని బిజెపి నేతలు చేసిన ప్రచారం కూడా మహాకూటమి వైఫల్యాలపై ఎక్కువ ప్రభావం చూపింది. దేశవ్యాప్తంగా చర్చనీ యాంశంగా మారినా, బీహార్‌లోనే ఓటుచోరీ నినాదం ప్రభావం లేకపోవడాన్ని చూస్తేకాంగ్రెస్ బాణం ఎక్కడ గురి తప్పిందో అర్థమవుతుంది. కాంగ్రెస్‌కు గతంనుంచి సీమాంచల్, మిథిల, మగథ, తదితర ప్రాంతాల్లో నిజానికి ఆధిక్యత ఉంది. కానీ ఈ ఎన్నికల్లో అదికూడా కోల్పోవడం గమనించవలసిన మరో అంశం. సీట్ల ఎంపికలో కూడా కాంగ్రెస్ సరైన విధానం అనుసరించలేదనే అనిపిస్తుంది. తనకు బలం లేని నియోజక వర్గాలలో ఆర్జేడీ ఒత్తిడితో అభ్యర్థులను నిలపవలసి వచ్చిందనీ, అందువల్లే చాలా తక్కువ సీట్లు వచ్చాయనీ కాంగ్రెస్‌నేతలు తాజాగాచేస్తున్నమరో ఆరోపణలో కూడా పసలేదనే చెప్పాలి. కేవలం ముస్లిం, యాదవ ఓట్లనే కాంగ్రెస్‌కూడా నమ్ముకోవడం వ్యతిరేక ఫలితాలు రావడానికి మరో కారణం. ప్రభుత్వ వ్యతిరేకత కొంతఉన్నా, దానిని తమకు అనుకూలంగా మలచుకోవడంలో ఆర్జేడీ, కాంగ్రెస్ రెండూ విఫలమయ్యాయి. ఈఎన్నికలు ముఖ్యంగా కాంగ్రెస్‌కు మరోగుణపాఠమనే చెప్పాలి. దాదాపు రెండు దశాబ్దాలు బీహార్‌ను తన గుప్పెట్లో ఉంచుకున్న కాంగ్రెస్‌క్రమంగా పూర్తిగా జారవిడుస్తోంది. తిరిగి అధికారంలోకి రాకపోయినా, కనీసం అధికారపక్షానికి గట్టిపోటీ ఇచ్చే స్థితి నుంచి కూడా కాంగ్రెస్ జారిపోయింది. ఆత్మ పరిశీలన చేసుకొనకపోతే తదుపరి ఎన్నికలకు ఆ ఆరుసీట్లు కూడామిగలక పోవచ్చు. ఇప్పటికే అధికశాతం రాష్ట్రాలు 'హస్తం' బయటకు వచ్చాయి. ఈ ఫలితాలతోనైనా పార్టీ నేతలకు కనువిప్పు కలుగుతుందా? చూడాలి. ●



రాహుల్ గాంధీ

పాకిస్థాన్

ఓపక్క ఆర్థికసంక్షోభం, మరోపక్క సరిహద్దుల నుంచి టిటిపి దాడులు సమస్యలు ముప్పేటదాడిచేస్తున్న దాయాది పాకిస్థాన్‌లో ఇప్పుడుమరో సమస్య వచ్చిపడింది. అదేంటంటే ఇక ఆదేశంలో ప్రజాస్వామ్యం దాదాపుగా కనుమరుగయినట్లే. ఇన్నాళ్లు కొంతవరకైనా ప్రజాస్వామ్యం ఉన్నట్లు కనిపించినా ఆర్మీయే మొత్తం తెరవెనుక నడిపించేది. కొంతమంది ఆర్మీచీఫ్‌లు సైనిక తిరుగుబాటుతో పాలన కొనసాగించిన తర్వాత షెహబాజ్ షరీఫ్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ఆప్రభుత్వంపైనా సైనిక ఆధిపత్యం పెరిగేందుకు ఈ రాజ్యాంగ సవరణ దోహదం చేసింది. పాకిస్థాన్ చేపట్టిన 27వ రాజ్యాంగసవరణ చట్టంతో సైన్యం సర్వశక్తివంతమైనదిగా మారింది. సైన్యాధ్యక్షుడు ప్రభుత్వంపైనా పట్టుసాధించగలుగుతాడు. సర్వశక్తిమంతుడు. ఆయనే సర్వాధికారి, ప్రభుత్వం ఇక అన్నీ ఆయనే అని చెప్పుకోవచ్చు. నిజానికి 1947లో స్వాతంత్ర్యం వచ్చినప్పటినుంచి కూడా ఆదేశంలో సైన్యం ప్రభుత్వంపై పట్టుతోనే ఉందని చెప్పాలి. చివరిసారిగా పర్వేజ్‌ముషారఫ్ సైనిక తిరుగుబాటుతో ప్రభుత్వం పాలించాడు. ఆ తర్వాత మళ్లీ చీఫ్‌ఆఫ్ ఆర్మీస్టాఫ్‌గా ఉన్నఆసిమ్ మునీర్‌కుఇప్పుడు సర్వాధికారాలు లభించాయి. త్రివిధ దళాధిపతిగా మారాడు. మొత్తం పాక్ సైన్యం ఆయన పరిధిలో ఉంటుంది. జాతీయ వ్యూహాత్మక కమాండ్ కమాండర్ అనే కొత్తపోస్టు సృష్టించారు. ఈ పోస్టులో ఆర్మీచీఫ్ సిఫారసులతోనే ప్రధానినియమిస్తారు. ఈ కమాండర్ కూడా సైన్యం నుంచే ఉంటారు. అణుఅధికారం, ఇతర సైనిక నిర్ణయాలు ప్రజాప్రభుత్వం చేతిలో ఉండేవి. అధ్యక్షుడు సర్వసైన్యాధ్యక్షుడి హోదాతో ఉండేవారు. ఇకపై పాకిస్థాన్‌లో ఆ అధికారాలన్నీ కూడా ఆసిమ్ మునీర్‌కు బదలీ అవుతాయి. ఈ కొత్త చట్టంతో మునీర్ చట్టానికి అతీతుడుగా మారాడు. ఫైవ్‌స్టార్ జనరల్స్ అధికారులు ఎలాంటి చట్టపరమైన చర్యలకు కూడా అతీతులుగా వ్యవహరిస్తారు. ఏకోర్టు కూడా ఆయన్ను విచారించి శిక్షించలేవు. పాక్ చరిత్రలో జనరల్ అయూబ్‌ఖాన్ తర్వాత రెండో ఫైవ్‌స్టార్ ర్యాంక్‌అధికారి ఆసిమ్‌మునీర్. జీవితాంతం యూనిఫామ్‌లోనే ఉంటారు. పార్లమెంటులో మూడింట రెండొంతుల మెజార్టీఉంటే తప్ప ఆయన్ను తొలగించే వీలుండదు. తమ

# ఇక సర్వశక్తిమంతుడు మునీర్

**గన్ని మోహన్**

ర్యాంక్ అధికారాలు జీవితాంతం కొనసాగించాలనుకున్నా కొనసాగించుకునే వెసులుబాటు కొత్త చట్టం ఆసిమ్‌మునీర్‌కు ఇచ్చింది. ఇకపై సాధారణ మెజార్టీతోకూడా మునీర్‌ను తొలగించేవీలులేని విధంగా రాజ్యాంగ సవరణ జరిగింది. రిటైర్‌మెంట్ తర్వాత కూడా అవసరమైతే ఆయన్ను ప్రధాని సలహాతో అధ్యక్షుడు కొనసాగించవచ్చు. అంటే సమీపభవిష్యత్తులో సైనిక పాలనకు అడుగులు వేసిన ఆశ్చర్యపోనవసరం లేదు. జియావుల్ హక్, పర్వేజ్ ముషారఫ్ ఇలా సైనికాధిపతులే పాక్‌లో పాలన సాగించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు తీసుకువచ్చిన ఈ చట్టసవరణ మెజార్టీ మద్దతుతో సాగిందా లేక మునీర్ నిర్బంధ ఒత్తిడితో జరిగిందా అన్నది తెలియాల్సి ఉంది. దేశాధ్యక్షుడు ఆసిఫ్ ఆలీజర్దారీ సంతకం చేసిన తర్వాత చట్టరూపంలోకివస్తే ఇక చీఫ్‌ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్‌గా మునీర్‌కు తిరుగుండదు. పాలన వ్యవహారాల్లో ఆయన జోక్యం మరింత మితిమీరుతుంది. ఆధునిక యుద్ధ తంత్రం అలవరుచుకునే దిశగాను, రక్షణరంగాన్ని మరింత బలోపేతం చేసేదిగాను ఈసవరణ ఉందనిపాక్‌ప్రధాని షెహబాజ్‌షరీఫ్ చెపుతున్నా గత్యంతరం లేకనే ఈ చట్టసవరణ చేయాల్సి వచ్చిందని ఆయన అంగీకరించలేని పరిస్థితిలో ఉన్నారన్నది నిజం. అంతేకాకుండా ఈ కొత్తసవరణతో సుప్రీం అధికారాలకు కత్తెరపడింది. కొత్తగా జాతీయ ఫెడరల్ రాజ్యాంగ కోర్టు (ఎఫ్‌సిసి) ఏర్పాటు చేస్తారు. ఎఫ్‌సిసి మొదటి చీఫ్‌జస్టిస్, ఇతర న్యాయమూర్తులు అధ్యక్షుడు నియమిస్తారు. అంతేకాకుండా ఇకపై సుప్రీంకోర్టు స్వతంత్ర ప్రతిపత్తిని కూడా కోల్పోతుంది. కేవలం సివిల్ క్రిమినల్ కేసులు విచారణకు మాత్రమే పరిమితం అవుతుంది. కొన్ని పరిధులకు లోబడి పనిచేసే విధానం అమలులోకి రానున్నదన్నది విమర్శకుల వాదన. 27వ రాజ్యాంగ సవరణ జరిగిన వెనువెంటనే సుప్రీం కోర్టులోని ఇద్దరు న్యాయమూర్తులు అథర్ మినల్లాహ్, మన్సూర్ ఆలీషాలు రాజీనామాచేసారు. 27వ రాజ్యాంగసవరణ పాక్ సుప్రీం కోర్టును ముక్కలుచేసిందని వారుఆందోళన వ్యక్తంచేసారు. మొత్తం 24మంది న్యాయమూర్తులున్న సుప్రీంలో ఇద్దరు రాజీనామాచేసినా మెజార్టీ న్యాయమూర్తులు ఈచట్టసవరణనుఅడ్డు కునే వీలుంది. అయితే అటు ప్రభుత్వం, ఇటు సైనిక ఒత్తిడితో అదికూడా పక్కకుపోయినా ఆశ్చర్యపోనవసరం లేదు. రాజ్యాంగపరమైన ప్రశ్నలున్న కేసులుఇకపై సుప్రీం విచారణసాధ్యంకాదని, ఆర్మీచీఫ్ అధికారాలను, పదవీకాలాన్ని పొడిగిస్తున్నదని న్యాయ వ్యవస్థలో విమర్శలు వెల్లువెత్తాయి. అంతేకాకుండా హైకోర్టుల్లోని న్యాయమూర్తులను బదలీ నిరాకరిస్తే నిర్బంధ రాజీనామా కోరే వెసులుబాటు కూడా ఈ చట్టం ఇస్తోంది. విపక్షంలో ప్రధానిగా ఇమ్రాన్‌ఖాన్ పార్టీపిటిఐ తీవ్రంగా వ్యతిరేకించింది. ఉభయసభల్లోకూడా వీరు ఈబిల్లును వ్యతిరేకించారు. మునీర్ వైఖరిని ముందునుంచే ఇమ్రాన్ దుయ్యబట్టిన సంగతి తెలిసిందే. ఆఒక్కపార్టీతప్ప ఇతర పార్టీలన్నీ కూడా బిల్లుకు మద్దతిచ్చాయి. చీఫ్‌ఆఫ్ డిఫెన్స్ ఫోర్సెస్‌గా వస్తున్న మునీర్‌కు ఇక సర్వసైన్యాధి కారాలు ఉంటాయి. ఎలాంటి న్యాయమైరమైన విచారణలను కూడా ఆయనపై ఉండవు. పాక్‌లో అంతర్గతంగా ఇప్పుడు కల్లోలం కొనసాగుతోంది. తమను స్వతంత్ర దేశంగా గుర్తించాలని బలూచి స్తాన్‌లో మిలిటెంట్ పోరాటం పాక్ ప్రభుత్వాన్ని సవాల్ చేస్తున్న సంగతి తెలిసిందే. ఖైబర్‌ఫక్తూన్‌ఖ్వా, బలూచిస్తాన్‌లలో అంతఃయుద్ధం, ఆఫ్ఘనిస్థాన్‌తో కయ్యానికి కాలుదువ్వుతుండటంతో కొత్తపదవిలోకి వస్తున్న ఆసిమ్‌మునీర్ వైఖరిమరింత కఠినంగా మారనున్నది. అసలే కఠినాత్ముడని పేరున్న ఆసిమ్‌మునీర్ ఇకపైసర్వశక్తివంతుడుగా మారుతుండటంతో ఇక పాకిస్థాన్‌లోని ప్రజాస్వామ్య యుతంగా ఎన్నికైనప్రభుత్వాలకు నూకలు చెల్లినట్లేనని చెప్పకతప్పదు. ●



ఆసిమ్‌మునీర్

# యాంత్రికంగా మారుతున్న విద్యాబోధన

'విద్యా దదాతి వినయం. లెత: సుఖం' అంటూ నారాయణ పండితుడు చెప్పిన హితోపదేశం నేడు అరణ్య రోధన అయింది. విద్య వలన వినయం, దాని నుండి అర్హత, దాని ద్వారా ధర్మం, ధర్మం ద్వారా సుఖం కలుగుతాయి అన్నది ఆ శ్లోకం అర్థం. బడిలో మొదటి వినయానికి ఎక్కువ ప్రాధాన్యతనిస్తారు. వినయశీలుడే విద్యనార్జిస్తాడనేది ఉపాధ్యాయుల నమ్మకం. మొత్తం మీద విద్య నుండి చిట్టచివరకు సుఖం కలుగుతుంది. అంటే మనిషి సంతృప్తిగా జీవిస్తాడు. పాతకాలపు గురువులు నేర్పిన విద్యకు నేటి విద్యకు చాలా తేడాఉంది. నాడు వేదాలు సకల శాస్త్రసాంకేతిక యుగంలో వాటి వాడకాన్ని ప్రయోజనాన్నికాదనలేం. కానీ విచక్షణతో కూడిన వినియోగం అవసరమనేది నిర్వివాదాంశం. కరోనా కాలం నేర్పిన పాఠం మనం అప్పుడే మర్చిపోలేం. స్మార్ట్‌ఫోన్లు ఆన్లైన్ భోజనాలు విద్యార్థులను బడికి దూరం చేశాయి. అవి కలిగించిన చేటు చెప్పనలవి కాదు. అభ్యసన ప్రక్రియ వినడం మాట్లాడడం చదవడం ఇంకా రాయడం ద్వారా జరుగుతుంది. భాషేతర విషయాలలో నేర్చుకున్న దానిని ఉపయోగించడం ద్వారా బలపడుతుంది. ఈ నైపుణ్యాలు నేర్పడానికి మొదట మెట్టు గురువే. అతడి సాన్నిధ్యంలోనే విద్య నేర్పడం ఆరంభం అవుతుంది. అతడి మాటలు చేష్టలు హావభావాలు నడక నడత ప్రవర్తన అన్ని విద్యార్థి మనసుపై ముద్రవేస్తాయి. అందుకే విద్యార్థి బాల్యంలో తన గురువులని ఇంటి వద్ద అనుకరిస్తాడు. వారి మాట ఇతడికి వేదవాక్కు, శిరోధార్యం. తల్లిదండ్రుల మాటకు కూడా అతడు అంత విలువ గౌరవం ఇవ్వడు. అందుకే ప్రాథమిక సెకండరీ స్థాయి ఉపాధ్యాయుల ప్రభావం విద్యార్థులపై మెండుగా ఉంటుంది. వారు ఆదర్శంగా క్రమశిక్షణతో సమయపాలనతో నీతి నిజాయితీలతో వ్యవహరిస్తే అది విద్యార్థుల మనోఫలకంపై చిరస్థాయిగా నిలిచిపోతుంది. ఇలాంటి పనులేవి మనం చెప్పుకునే యంత్రాలు చేయలేవు. వాటిని నడిపించడానికి మరొక మనిషి కావాలి. వాటిలో పాఠాలు, ప్రయోగాలు అన్నీ శాస్త్రం తెలిసినవాడు, బోధించేవాడు, ఆ బోధన మెళకువలు తెలిసినవాడు, సాంకేతిక పరిజ్ఞానం ఉన్నవారు అవసరం. వీటన్నింటికంటే ముఖ్యంగా విద్యుత్ సరఫరా విద్యార్థులు అందరూ కూర్చొని చూసి విశాలమైన గదులు కూడా అంతే ముఖ్యం. ఇలాంటివన్నీ మనం ప్రభుత్వ బడులలో ప్రస్తుత భవనాలలో ఊహించగలమా? అయినా ప్రభుత్వం మాత్రం పొద్దున లేస్తే కంప్యూటర్, డిజిటల్ విద్య, స్మార్ట్ తరగతులు లాంటి పడికట్టు పదాలతో సమాజాన్ని మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నది. క్షేత్రస్థాయి వాస్తవాలు తల్లిదండ్రులకు విద్యార్థులకు ఉపాధ్యాయులకు తెలుసు. సెకండరీ విద్యలో కనీసం ప్రయోగశాల లేని పాఠశాలలు వాటిలో విద్యార్థులు చూసి ఆ తర్వాత చేసి నేర్చుకుంటారు. గతంలో ఏనాడో సరఫరా చేసిన పరికరాలు తుప్పు పట్టి, లేక చెడిపోయి ఉంటాయి. రసాయనాలు వాటి కాలవ్యవధి దాటిపోయి ఉంటుంది. అసలు ప్రయోగశాల అవసరం లేదు. తరగతి గదిలో ఒక రాయి, చెట్టు, ఆకు, చెక్క ముక్క ఏదైనా ఉపయోగించి భాషలు నేర్పవచ్చు. లెక్కలు సైన్స్ సామాజిక శాస్త్రాలు అన్ని బోధించవచ్చు. అది ఉపాధ్యాయుడి స్థాయి అతడు చెప్పే పాఠాన్ని బట్టి ఆధారపడి ఉంటుంది. మన చుట్టూ ఉన్న వనరులను ఉపయోగించుకోకుండా అందని దానికై అర్రులు చాచడం మన పాలకులకు బాగా తెలుసు. ఎందుకంటే మనం పాశ్చాత్య దేశాలతో పోటీపడే జ్ఞానాన్ని అందిస్తున్నట్లు చూపించుకోవచ్చు. అందుకేనేమో విదేశస్తులు పెద్ద పెద్ద కంపెనీల సీఈఓలు సందర్శించినప్పుడు బాగా మౌలిక వసతులు అట్టహాసంగా ఉన్న పాఠశాలలకి మన అధికారులు తీసుకెళ్తారు. వాతావరణం మొత్తం యాంత్రికం లేదా కృత్రిమం చేస్తారు. యాంత్రిక బోధనపై ఎందుకింత మోజు? కంప్యూటర్ పాఠాలపై ఎందుకు ఇంత వల్లమాలిన ప్రేమ? గతంలో తెలుగు మీడియంలో చదువుకొని పెద్ద ఉద్యోగాలలో స్థిరపడినవారు జ్ఞానం సంపాదించలేదా? సాంకేతికత వినియోగంలో వారు ఎవరికీ తీసిపోని పరి

**శ్రీ శ్రీ కుమార్**




స్థితుల్లోనే ఉన్నారు. మరి వారు తమ చదువుకున్న కాలంలో ఈ పరికరాల గురించి కనీసం విన్నవారు కూడా కాదు. కొద్ది కాలపు శిక్షణ, నిరంతర వినియోగం వారిని నిష్ణాతులుగా చేస్తుంది. కానీ వారే చిన్నారులకు కృత్రిమ మేధస్సు లాంటి కోర్సులు మొదలు పెట్టడానికి ఉరకలు వేస్తున్నారు. మొదట ప్రాథమిక బోధనను బలోపేతం చేయడంముఖ్యం. తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 20వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వాటిని అర్హులైన విద్య ఉపాధ్యాయులతో నింపి బోధన సక్రమంగా జరిగేలా చూడాలి. బడులలో బయోమెట్రిక్ హాజరువల్ల ఒరిగేఫలితం శూన్యం. బోధన సజావుగా ప్రభావంతంగా జరగాలి. యంత్రాల బోధనకు విద్యార్థులు ఆసక్తిగా చూస్తుంటారు. చూసి నేర్చుకుంటారు కానీ చేసి నేర్చుకునేది. లేదు యంత్రాలకు మనసు ఉండదు. అది ఒక మూసలో పోసినట్లుగా నడిచే బోధనా ప్రక్రియ. తరగతి గదిని నియంత్రించలేవు. అజమాయిషీ చేయలేవు. విద్యార్థుల పాత్రచాలా కనిష్టంగా ఉంటుంది. నేర్చుకున్నది లేనిది యంత్రాలు ప్రశ్నించలేవు అందుకు మళ్లీ ఉపాధ్యాయుడే అవసరం అవుతాడు. ఈ యాంత్రిక బోధన వల్ల కొంతకాలానికి విద్యార్థికి అభ్యసన ప్రక్రియపై ఆసక్తి తగ్గిపోతుంది. అది ఒక రోటీన్ ప్రక్రియ లాగానే సాగుతుంది. కానీ అందులో భిన్నత్వం లేదా నూతనత్వం అంటే వెరైటీ ఉండదు. కొంతమందికి ఉపాధ్యాయుడుపాత్ర అవసరం పైన అనుమానం కలిగే పరిస్థితి ఏర్పడుతుంది, కంప్యూటర్ సాయంతో ఉపాధ్యాయుడు బోధిస్తే అది మిక్కిలి ప్రభావంతంగా ఉంటుంది. పరిమితి స్థాయిలో కంప్యూటర్లనైన స్మార్ట్‌ఫోన్లైన ఉపయోగించాలి. వాటిలోని, సమాచారానికి పరిమితం కాకూడదు. సందేహాలకు ప్రశ్నలకు అవి సమాధానం చెప్పలేవు. వినడం కన్నా చూసింది గొప్పదే. కానీ ప్రత్యక్షంగా చూసింది చేసింది ఎక్కువ ప్రభావాన్ని చూపుతాయి. అందుకే ఉపాధ్యాయులు కూడా తరగతి గదిలో వల్లే వేయించడం, రోల్ ప్లే, చిన్ననాటికల లాంటివి చేస్తే అవి విద్యార్థులకు శాశ్వతంగా గుర్తుండిపోతాయి. మనసుకు హత్తుకుంటాయి. తరగతి గదిలో జీవంఉండాలి. కనిపించే ప్రతి వస్తువును ఒక బోధనోపకరణంగాఉపయోగించగలగాలి. వాటి ద్వారా చిన్నచిన్న భావనలు విద్యార్థుల మెదడులో ఏర్పరచవచ్చు. పై తరగతులకు పోతుంటే వారే ఆ చిన్న భావనల నుండి పెద్ద భావనలను సూత్రాలను అన్వయించుకోగలుగుతారు. బోధన యాంత్రికమైనప్పుడు అభ్యసనం కూడా యాంత్రికమే అవుతుంది. ఆలోచన అవసరం లేని చోట తార్కికతకు తావు లేకుండా పోతుంది. పిల్లలకు స్వీయ అభ్యసనం కరోనా సమయంలో అలవాటయింది. దీనివల్ల వినడం చూడడమే తప్ప చదవడం రాయడం అలవాటు తప్పింది. టెక్స్ట్ పుస్తకాలు ఉపయోగించడం లేదు. జ్ఞాపకశక్తి క్రమంగా క్షీణించింది. ల్యాండ్ లైన్ ఫోన్లున్నప్పుడు ప్రతి మనిషికి కొన్ని ముఖ్యమైన ఫోన్ నెంబర్లు గుర్తుండేవి. తర్వాత కాలంలో ఫోన్లలో మెమరీ ఉండటంతో మనకు మెదడుతో పని తగ్గిపోయిన చందాన విద్యార్థుల అభ్యసనం కూడాతయారైంది. యూట్యూబ్‌లో డౌన్లోడ్ చేసుకొని అవసరమైనప్పుడు చూసుకుంటున్నారు. వాటిని మెదడులలోనికి డౌన్లోడ్ చేసుకోవడం లేదు. ఆరవ తరగతి నుండి ఐఐటి ఫౌండేషన్ క్లాసుల పేరిట స్పెషల్ కోచింగ్ ఆన్లైన్లో ఇస్తున్నారు. ఆ రకమైన అభ్యసనం విద్యార్థి ఉన్నత విద్య లేదా వృత్తివిద్య పూర్తయ్యేవరకు సాగుతూనే ఉంటుంది. ఇది ఎంతమాత్రమూ మంచిది కాదు. జ్ఞానసముపార్జన జరుగుతున్నది కానీ బౌద్ధిక వికాసం జరగడం లేదు. విద్యార్థికి మానసిక ఉల్లాసం కలిగే అవకాశాలు క్రమంగా క్షీణించాయి. మీ పాఠశాలలో ఐఐటి కోచింగ్ ఇస్తారా మెడిసిన్ కోసం స్పెషల్ తరగతులు నిర్వహిస్తారా అని తల్లిదండ్రులను చూస్తున్నామే కానీ మీ బడిలో సాహిత్య సాంస్కృతిక కార్యక్రమాలు ఉన్నాయా సంగీతం నృత్యం లాంటివి నేర్పుతారా అనే పేరెంట్స్ దురదృష్టవశాత్తు మృగ్యమైపోయారు. క్రీడలకు అవకాశం లేదు. అందుకే దేశంకూడా క్రీడల్లోచాలా వెనుకబడిపోయింది. ఇవన్నీ మనోవికాసానికి మార్గాలు. రెండు రోజులు పోతే వీటిని కూడా ఆన్లైన్లో లేదా డిజిటల్‌గాను నేర్చుకోవాలంటారేమో. అభ్యసనం పూర్తిగా కంప్యూటర్ల మీద లేక స్మార్ట్ ఫోన్ల మీదను ఆధారపడి జరగడం మంచిది కాదు. అవి నేర్చుకున్న వాటిని పునఃశ్చరణకు లేక మరింత దృఢపరచుకోవడానికి మాత్రమే ఉపయోగించుకోవడం శ్రేయస్కరం. విద్య లేదా అభ్యసనం యాంత్రికమైతే జీవితం కూడా యాంత్రికం అవుతుంది. శ్రమ, కష్టం విలువ తెలవకుండా పోతుంది. ●

# డీఎంకేతోనే కాంగ్రెస్ జట్టు

## తమిళనాట పాతపొత్తులతోనే కొనసాగించాలని నిర్ణయం



చెన్నై,నవంబరు 15: బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఎదురైన ఘోర పరాజయం, తమిళనాడు రాజకీయ సమీకరణాలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఈ ఫలితాల నేపథ్యంలో డీఎంకే కూటమి నుంచి బయటకు వచ్చి కొత్త ప్రయోగాలు చేసే ఆలోచనను కాంగ్రెస్ అధిష్ఠానం దాదాపుగా విరమించుకున్నట్లు తెలుస్తోంది. దీంతో 2026 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల నాటికి కాంగ్రెస్‌ను తమ కూటమిలోకి తీసుకురావాలని ఆశించిన నటుడు విజయ్ నేతృత్వంలోని తమిళ వెట్రి కళగం (టీవీకే) పార్టీకి పెద్ద నిరాశే ఎదురైంది. బీహార్‌లో పుంజుకోవాలని భావించిన కాంగ్రెస్ పార్టీకి అనూహ్యమైన దెబ్బ తగలడంతో ఇప్పటికే బలంగా ఉన్న పొత్తులను కొనసాగించడమే మేలని పార్టీ కేంద్ర నాయకత్వం భావిస్తోంది. తమిళనాడులో 2019 నుంచి డీఎంకేకాంగ్రెస్ కూటమి వరుస విజయాలు సాధిస్తోంది. పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికల్లో ఈ కూటమి మెరుగైన ఫలితాలు రాబట్టింది. జాతీయ స్థాయిలో పార్టీ వ్యూహాలను పునసమీక్షించుకుంటున్న తరుణంలో తమిళనాడులో విజయవంతమైన కూటమిని వదులుకోవడానికి అధిష్ఠానం సిద్ధంగా లేదని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. మరోవైపు కాంగ్రెస్‌ను కలుపుకొని డీఎంకే, అన్నాడీఎంకేలకు ప్రత్యామ్నాయంగా బలమైన కూటమిని ఏర్పాటు చేయాలని టీవీకే ఆశించింది. నటుడు విజయ్ ఇటీవల స్థిరమైన సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటు చేయాలని పిలుపునివ్వడంతో కాంగ్రెస్ తమతో కలుస్తుందని టీవీకే నేతలు గట్టిగా నమ్మారు. రాష్ట్ర కాంగ్రెస్ నాయకత్వంపై అసంతృప్తిగా ఉన్న కొందరు ఎమ్మెల్యేలు, ఎంపీలు, జిల్లా స్థాయి నేతలు టీవీకే వైపు చూస్తున్నారనే ప్రచారం కూడా జరిగింది. తమ కూటమిలో చేరితే ఎక్కువ సీట్లు, మంత్రి పదవులు దక్కుతాయని వారు భావించారు. రాష్ట్రవ్యాప్తంగా తమకు 26 శాతం ప్రజాదరణ ఉందని టీవీకే అంతర్గత సర్వేలు చెబుతున్నాయని, కాంగ్రెస్ తోడైతే త్రిముఖ పోరులో గట్టి పోటీ ఇవ్వొచ్చని ఆ పార్టీ నేతలు అంచనా వేశారు. విజయ్, రాహుల్ గాంధీ మధ్య 2012 నుంచి ఉన్న స్నేహం కూడా పొత్తు చర్చలకు దోహదపడుతుందని భావించారు. అయితే, బీహార్ ఫలితాలతో పరిస్థితి పూర్తిగా మారిపోయింది. కొత్త ప్రయోగాలతో రిస్క్ తీసుకునే బదులు, స్థిరమైన, విజయవంతమైన డీఎంకే కూటమిలోనే కొనసాగడం ఉత్తమమని కాంగ్రెస్ అధిష్ఠానం నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం.



## 100లోపు మెజార్టీతో గెలిచిన అభ్యర్థులు

**పాట్నా,నవంబరు 15:** బీహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో పలు నియోజకవర్గాల్లో పోరు చివరి వరకు ఉత్కంఠగా సాగింది. చివరి రౌండ్ వరకు హోరాహోరీగా సాగి అతి తక్కువ మెజార్టీతో గెలుపొందిన అభ్యర్థులు ఉన్నారు. మూడు స్థానాల్లో అభ్యర్థులు 100 లోపు మెజార్టీతో విజయం సాధించడం విశేషం. రాష్ట్రంలో బీఎస్పీ గెలుచుకున్న ఏకైక సీటు కూడా కేవలం 30 ఓట్లతో గెలవడం గమనార్హం. 243 స్థానాలున్న బీహార్‌లో బీఎస్పీ 192 స్థానాల్లో అభ్యర్థులను నిలబెట్టింది. రామ్‌గఢ్ నియోజకవర్గం నుంచి బరిలోకి దిగిన సతీశ్ కుమార్ యాదవ్ తన సమీప బీజేపీ అభ్యర్థి అశోక్ కుమార్ సింగ్‌పై 30ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. కౌంటింగ్ ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగింది. అర్ధరాత్రి తర్వాత ఫలితాలు వెలువడ్డాయి. సతీశ్ కుమార్ యాదవ్‌కు 72,689 ఓట్లు రాగా, బీజేపీ అభ్యర్థికి 72,659 ఓట్లు వచ్చాయి. భోజ్‌పురి జిల్లాలోని సందేశ్ నియోజకవర్గంలో జేడీయూ అభ్యర్థి రాధాచరణ్ షా సమీప ఆర్జేడీ అభ్యర్థి దీపుసింగ్‌పై 27 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. అగియాన్ నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి మహేశ్ పాశ్వాన్ సమీప సీపీఐ(ఎంఎల్) అభ్యర్థి శివప్రకాశ్ రంజన్‌పై 95 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. నబీనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో జేడీయూ అభ్యర్థి చేతన్ ఆనంద్ 112 ఓట్ల మెజార్టీతో ఆర్జేడీ అభ్యర్థి ఆమోద్ కుమార్ సింగ్‌పై గెలుపొందారు. ధాకా నియోజకవర్గం స్థానాన్ని ఆర్జేడీ అభ్యర్థి ఫైసల్ రెహమాన్ గెలుచుకున్నారు. ఇక్కడి బీజేపీ అభ్యర్థి పవన్ కుమార్ జైస్వాల్ 178ఓట్ల తేడాతో ఓడిపోయారు. ఫోర్బ్స్‌గంజ్ అసెంబ్లీ స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి మనోజ్ బిస్వాన్ 221 ఓట్ల ఆధిక్యంతో బీజేపీ అభ్యర్థి విద్యాసాగర్‌పై విజయం సాధించారు.



## ఐదు బిలియన్ డాలర్ల దావా వేస్తా

### బిబిసికి ట్రంప్ మరో షాక్

**వాషింగ్టన్, నవంబరు 15:** అమెరికాలోని క్యాపిటల్ హిల్‌పై దాడి సందర్భంగా 2021లో ప్రస్తుత అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రసంగాన్ని తప్పుడు అర్థం వచ్చేలా మార్చడంతో బిసిసి చిక్కుల్లో పడిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తన ప్రసంగాన్ని మార్చినందుకుగాను ఆ సంస్థపై 5 బిలియన్ డాలర్ల దావా వేస్తానని ట్రంప్ ఆ మీడియా సంస్థను హెచ్చరించారు. కాగా బిబిసి తన చర్యలతో ట్రంప్ పరువుకు భంగం కలిగించినందుకు పరిహారంగా బిలియన్ డాలర్లు చెల్లించాలని ఆయన న్యాయబృందం ఇప్పటికే మీడియా సంస్థకు లేఖ రాసింది. దీనిపై క్షమాపణలు చెప్పిన మీడియా సంస్థ ట్రంప్ డిమాండ్ చేసిన బిలియన్ డాలర్ల పరిహారాన్ని ఇచ్చేందుకు నిరాకరించింది. దీంతో ఆసంస్థపై దావా తప్పదంటూ అమెరికా అధ్యక్షుడు మరోసారి హెచ్చరించారు. వచ్చే వారంలో బిబిసిపై 1 బిలియన్ డాలర్ల నుంచి 5 బిలియన్ డాలర్ల వరకు కోర్టులో దావా వేయనున్నట్లు ట్రంప్ పేర్కొన్నారు. ఈ సమస్య గురించి బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్‌తో చర్చించనున్నట్లు తెలిపారు. 2021 జనవరి 6వ తేదీన వాషింగ్టన్‌లోని క్యాపిటల్ హిల్‌పై తన మద్దతుదారులు దాడులు చేసిన సందర్భంగా ట్రంప్ సుమారు గంటపాటు ప్రసంగించారు. దీనిని తన పనోరమ డాక్యుమెంటరీలో బిబిసి తప్పుగా ఎడిట్ తెచ్చారు. ప్రభుత్వ నిధులతో నడిచే బిబిసికి ఆ సంస్థ డైరెక్టర్ జనరల్ టిమ్ డేవీ, న్యూస్ చీఫ్ టర్నెస్ డెబోరా రాజీనామా చేయాల్సి వచ్చింది. దీనిపై మీడియా సంస్థ క్షమాపణలు చెప్పినా బిలియన్ డాలర్ల పరిహారాన్ని ఇవ్వాల్సిందిగా ట్రంప్ లేఖ రాశారు. అమెరికా అధ్యక్షుడి ప్రసంగాన్ని సవరించినందుకు తాను, బిబిసి సంస్థ చింతిస్తున్నట్లు ఛైర్మన్ సమీర్ షా శ్వేతసౌధానికి తిరిగి వ్యక్తిగత లేఖ పంపారు.

## నితీశ్‌తో చిరాగ్ భేటీ: కొత్త ప్రభుత్వం ఏర్పాటుపై చర్చలు



**పాట్నా, నవంబరు 15:** బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే అద్భుత విజయం సాధించిన నేపథ్యంలో కూటమిలోని లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్ పాశ్వాన్) అధినేత చిరాగ్ పాశ్వాన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. నిన్న ఫలితాలు వెలువడిన నేపథ్యంలో ఈ రోజు ఆయన ముఖ్యమంత్రి నితీశ్ కుమార్‌తో సమావేశమయ్యారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, 2020 నాటి అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను చూసిన తర్వాత తన పని అయిపోయిందని చాలామంది అనుకున్నారని పేర్కొన్నారు. ఈ విజయం తనకు ఎంతో విలువైనదని ఆయన అన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న నేపథ్యంలో తదుపరి చర్యలపై నితీశ్ కుమార్‌తో చర్చించినట్లు వెల్లడించారు. బీహార్‌లో చారిత్రాత్మక విజయం సాధించిన నేపథ్యంలో ఎమ్మెల్యేలతో కలిసి వెళ్లి ముఖ్యమంత్రిని అభినందించామని అన్నారు. ప్రభుత్వం ఏర్పాటు, అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించినట్లు వెల్లడించారు. 2005లో తమ పార్టీ ఒంటరిగా పోటీ చేసి 29 స్థానాల్లో విజయం సాధించిందని, ఆ తర్వాత ఇవే తమకు అత్యుత్తమ ఫలితాలు అని అన్నారు. తమ కూటమిలో ఎల్‌జేపీ, జేడీయూ పాత్రపై ఎన్నికల సమయంలో ఎన్నో అసత్య ప్రచారాలు చేశారని గుర్తు చేశారు. అయినప్పటికీ తాము కలిసికట్టుగా ముందుకు సాగామని అన్నారు. 2025లో మాపై నమ్మకం ఉంచి ఎన్డీయే మాకు ఐదు ఎంపీ స్థానాలు కేటాయిస్తే విజయం సాధించామని, ఒక్క ఎమ్మెల్యే లేని మాకు 29 స్థానాలు కేటాయిస్తే 19 గెలుచుకున్నామని అన్నారు. గెలవలేని స్థానాలను తమకు కావాలనే ఇచ్చారని జేడీయూపై విమర్శలు చేశారని, తద్వారా తమ మధ్య విబేధాలు సృష్టించే ప్రయత్నం చేశారని అన్నారు. కానీ ఈ ఫలితాలు ఆ ఆరోపణలను తిప్పికొట్టాయని అన్నారు. ఆర్జేడీ క్రమంగా తన ప్రాబల్యాన్ని కోల్పోతోందని చిరాగ్ పాశ్వాన్ అన్నారు. 90లలో నడిచిన జంగిల్ రాజ్‌ను ప్రజలు మరోసారి తిప్పికొట్టారని అన్నారు.

## 96 లక్షలమంది ఫాలోవర్లున్నా ఎన్నికల్లో ఓటమి..



**పాట్నా,నవంబరు 15:** బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రముఖ యూట్యూబర్ మనీశ్ కశ్యప్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. జన్‌సురాజ్ పార్టీ అభ్యర్థిగా చన్‌పటియా నియోజకవర్గం నుంచి పోటీ చేసిన ఆయన ఫలితాల్లో ఘోర పరాజయం చవిచూశారు. సోషల్ మీడియాలో 96 లక్షల మంది ఫాలోవర్లు ఉన్నప్పటికీ, రాజకీయాల్లో అనుభవజ్ఞులైన ప్రత్యర్థుల ముందు ఆయన నిలవలేకపోయారు. చన్‌పటియా నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి అభిషేక్ రంజన్ బీజేపీ అభ్యర్థి ఉమాకాంత్ సింగ్‌పై 37,000 ఓట్ల తేడాతో విజయం సాధించారు. అయితే, ఇదే స్థానం నుంచి పోటీ చేసిన 34 ఏళ్ల మనీశ్ కశ్యప్ ఏకంగా 50 వేలకు పైగా ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు. సోషల్ మీడియాలో ఉన్న ప్రజాదరణ ఎన్నికల్లో ఓట్లుగా మారలేదు. యూట్యూబర్‌గా బీహార్‌లో మంచి గుర్తింపు పొందిన మనీశ్ కశ్యప్, 2023లో తీవ్ర వివాదాల్లో చిక్కుకున్నారు. తమిళనాడులో బీహార్‌కు చెందిన వలస కార్మికులపై దాడులు జరుగుతున్నాయంటూ ఆయన రూపొందించిన కొన్ని వీడియోలు తీవ్ర కలకలం సృష్టించాయి. ఈ ఘటనపై తమిళనాడు, బీహార్ పోలీసులు విచారణ జరపగా, అవి నకిలీ వీడియోలని తేలింది. తప్పుడు సమాచారం ప్రచారం చేశారనే ఆరోపణలతో అప్పట్లో ఆయన అరెస్ట్ కూడా అయ్యారు. ఆ తర్వాత 2024లో బీజేపీలో చేరిన మనీశ్, అనంతరం జన్‌సురాజ్ పార్టీ టికెట్‌పై ఈ ఎన్నికల బరిలో నిలిచి ఓటమి పాలయ్యారు.

## భారత్‌నుంచి వెళ్లి పాక్ వ్యక్తిని పెళ్లాడిన పంజాబ్ మహిళ



**న్యూఢిల్లీ, నవంబరు 15:** పాకిస్థాన్ వెళ్లిన భారతీయ సిక్కు మహిళ అక్కడ అదృశ్యమైంది. మతంతో పాటు తన పేరు మార్చుకున్న ఆమె ఆ దేశానికి చెందిన వ్యక్తిని పెళ్లాడింది. మతపరమైన యాత్ర కోసం పాక్ వెళ్లిన ఆ మహిళ భారత్‌కు తిరిగి రాకపోవడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. పంజాబ్‌లోని కపుర్తలాకు చెందిన 52ఏళ్ల సరబ్‌జీత్ కౌర్, భర్త కర్నైల్ సింగ్ నుంచి విడాకులు తీసుకున్నది. ఆమెకు ఇద్దరు కుమారులు. గురునానక్ దేవ్ 555వ జయంతిని పురస్కరించుకుని భారత్‌కు చెందిన 1,900 మందికి పైగా యాత్రికుల బృందం నవంబర్ 4న వాఘా అట్టారి సరిహద్దు దాటి పాకిస్థాన్‌లోకి ప్రవేశించారు. పాక్ పంజాబ్ ప్రావిన్స్‌లోని చారిత్రక గురుద్వారాలను వారు సందర్శించారు. మరోవైపు నవంబర్ 13న ఈ బృందం భారత్‌కు తిరిగి వచ్చింది. అయితే ఈ బృందంతో కలిసి వెళ్లిన సరబ్‌జీత్ కౌర్ పాకిస్థాన్‌లో అదృశ్యమైంది. ఇమ్మిగ్రేషన్ ఎగ్జిట్ క్లియరెన్స్ కోసం రిపోర్ట్ చేయలేదని పాకిస్థాన్ ఇమ్మిగ్రేషన్ అధికారులు గుర్తించారు. ఆమె మిస్సింగ్‌పై దర్యాప్తు చేశారు. సరబ్‌జీత్ కౌర్ ఇస్లాం మతంలోకి మారి పాకిస్థాన్‌లోని ఒక వ్యక్తిని పెళ్లి చేసుకున్నట్లు వెలుగులోకి వచ్చింది. తన పేరును నూర్‌గా మార్చుకున్న ఆమె లాహోర్ సమీపంలోని షేక్‌పురాకు చెందిన నాసిర్ హుస్సేన్‌ను వివాహమాడింది. ఉర్దూలో ఉన్న 'నిఖానామా' (ఇస్లామిక్ వివాహ ఒప్పందం) కాపీ కూడా బయటపడింది. మరోవైపు పాకిస్థాన్ పోలీసులు ఈ విషయాన్ని భారతీయ అధికారులకు తెలియజేశారు. దీంతో సరబ్‌జీత్ కౌర్, ఆమె కుటుంబం గురించి పోలీసులు సమాచారం సేకరిస్తున్నారు. పంజాబ్‌లోని ముక్త్‌సర్ జిల్లా నుంచి ఆమె పాస్‌పోర్ట్ పొందినట్లు గుర్తించారు. పాస్‌పోర్ట్‌లో మాజీ భర్త పేరుకు బదులు తండ్రి పేరు ఉన్నట్లు కనుగొన్నారు. మాజీ భర్త కర్నైల్ సింగ్ గత 30 ఏళ్లుగా బ్రిటన్‌లో నివసిస్తున్నట్లు పోలీసులు తెలుసుకున్నారు. పాక్‌లో అదృశ్యమై మతం మారి అక్కడి వ్యక్తిని పెళ్లాడిన సరబ్‌జీత్ కౌర్ గురించి మరింతగా దర్యాప్తు చేస్తున్నారు.

## కరెన్సీనోట్ల ముద్రణకు చైనాతో నేపాల్ ఒప్పందం




### 430మిలియన్ నోట్ల డిజైన్ ముద్రణకు డీల్ ఓకే

**ఖాట్మండు, నవంబరు 15:** భారత్ పొరుగు దేశం నేపాల్ తమ కరెన్సీ నోట్లను చైనాలో ముద్రణ చేయిస్తోంది. నేపాల్ రాష్ట్ర బ్యాంక్ చైనా బ్యాంక్ నోట్ ప్రింటింగ్ అండ్ మింటింగ్ కార్పొరేషన్ తో ఒప్పందం కుదుర్చుకుంది. దీంతో నేపాల్ 1,000రూపాయల నోట్లను చైనా ప్రింట్ చేయనుంది. మొత్తం 430 మిలియన్ల నోట్లను డిజైన్ చేసి, ముద్రించి, సరఫరా చేయడానికి ఇరుదేశాల మధ్య ఒప్పందంకుదిరింది. 16.985 మిలియన్ల డాలర్ల ఖర్చుతో ఈ పని చేయడానికి అత్యంత తక్కువ ధరకు చైనా టెండర్ వేసింది. గతంలో నేపాల్ కరెన్సీ నోట్లు భారత్‌లోనే ప్రింట్ అయ్యేవి, 1945 నుంచి 1955 వరకు నేపాల్ కరెన్సీ నోట్లునాసిక్‌లోని సెక్యూరిటీ ప్రెస్‌లో తయారయ్యేవి. 2015 వరకు నేపాల్‌కు సంబంధించిన కొన్ని రకాలనోట్ల ప్రింటింగ్‌ను ఇండియా హ్యాండిల్ చేసింది. ఆ తర్వాత నుంచి నేపాల్ తమ నోట్‌ప్రింటింగ్ కాంట్రాక్టులు చైనాకు అప్పగించింది. అయితే భారత్‌ను కాదని చైనాకు అప్పగించడం వెనుక పలు కారణాలు ఉన్నాయి. గత మూడేళ్లుగా చైనా ప్రభుత్వ ఆధీనంలోని సంస్థ చైనా బ్యాంక్ నోట్ ప్రింటింగ్ అండ్ మింటింగ్ కార్పొరేషన్ నేపాల్ నోట్లను వరుసగా ఏడుసార్లు ముద్రించడానికి బిడ్లను గెలుచుకుంది. ఈ సమయంలో దాదాపు 2.38 బిలియన్ నోట్ల ముద్రణ కోసం ఈ కంపెనీ నేపాల్ నుంచి దాదాపు 63మిలియన్ డాలర్లను ఆర్జించింది. భారత్‌తో పోల్చితే చైనాలో తక్కువ ధరలో ప్రింటింగ్ అవుతోంది. అయితే నేపాల్ భారత్ నుంచి చైనాకు నోట్ల ప్రింటింగ్ షిఫ్ట్ చేయడానికి ఖర్చు మాత్రమే కారణం కాదు. నేపాల్ కొత్త కరెన్సీ నోట్లలో లిపులేఖ్, లింపియాధుర, కాలాపానీ వంటి వివాదాస్పద ప్రాంతాలు ఆ దేశంలో భాగంగా ముద్రించింది. ఇక ఈ నోట్లను భారత్‌ముద్రిస్తే రాజకీయంగా సున్నితమైన సమస్య అవుతుంది. దీంతో పాటు చైనా ఆధునిక భద్రతా ఫీచర్లను కూడా అందిస్తుండటం వల్ల నేపాల్ భారత్‌ను కాదని చైనాను ఎంచుకుంది. ప్రస్తుతం నేపాల్ అన్ని నోట్లు చైనాలో ముద్రిస్తున్నారు.ఇలా చైనా వద్ద తమ కరెన్సీని ముద్రించకుంటున్నది నేపాల్ ఒక్కటే కాదు. బంగ్లాదేశ్, శ్రీలంక, మలేషియా, థాయిలాండ్, ఆఫ్ఘనిస్తాన్ వంటి ఇతరదక్షిణాసియా దేశాలు కూడా చైనాలోనే తమ డబ్బును ముద్రించుకుంటున్నాయి. ఇక చైనాలో ఉన్న బ్యాంక్ నోట్ ప్రింటింగ్ అండ్ మింటింగ్ కార్పొరేషన్ ప్రపంచంలోనే అతిపెద్ద డబ్బును ప్రింటింగ్ చేసే సంస్థ. చైనా బిఎన్‌పిసి కాకుండా జపాన్‌లోని నేషనల్ ప్రింటింగ్ బ్యూరో, రష్యా గోజ్నాక్, అమెరికాలోని బ్యూరో ఆఫ్ ఎన్‌గ్రేవింగ్ అండ్ ప్రింటింగ్ కరెన్సీ వంటి సంస్థలు అత్యాధునిక టెక్నాలజీ ఉన్న కరెన్సీ ముద్రణతో పాటు హైసెక్యూరిటీ డాక్యుమెంట్లను ప్రింట్ చేస్తాయి.

## ఒకే కుటుంబంలోని ఎనిమిది మందిపై విషప్రయోగం

**బాగేపల్లి(కర్ణాటక), నవంబరు 15:** కర్ణాటకలోని బాగేపల్లి సమీపంలో ఒక గ్రామంలో పాత కక్షల నేపథ్యంలో దారుణ ఘటన చోటుచేసుకుంది. ఒకే కుటుంబానికి చెందిన ఎనిమిది మందిపై విషప్రయోగం జరిగింది. మధ్యాహ్న భోజనం చేసిన కొద్దిసేపటికే వారంతా తీవ్రమైన వాంతులు, కళ్లు తిరగడంతో అస్వస్థతకు గురయ్యారు. వారిని వెంటనే ఆసుపత్రికి తరలించగా, ముగ్గురి పరిస్థితి విషమంగా ఉండటంతో వెంటిలేటర్‌పై చికిత్స అందిస్తున్నారు. కుటుంబ సభ్యుల్లో ఒక బాలిక స్పృహలోకి వచ్చిన తర్వాత పోలీసులకు ఇచ్చిన సమాచారంతో ఈ దారుణం వెలుగులోకి వచ్చింది. తమకు తెలిసిన చౌడారెడ్డి అనే వ్యక్తి భోజనానికి ముందు నీళ్లు తాగే నెపంతో ఇంట్లోకి వచ్చాడని, వంటగదిలో కొంతసేపు గడిపాడని బాలిక తెలిపింది. ఆమె సమాచారం ఆధారంగా పోలీసులు చౌడారెడ్డిని అదుపులోకి తీసుకుని విచారించగా, అసలు విషయం బయటపడింది. బాధితుల పక్కింట్లో నివసించే పాపిరెడ్డి అనే వ్యక్తితో వారికి చాలా కాలంగా డ్రైనేజీ విషయంలో గొడవలున్నాయి. ఈ క్రమంలో పాపిరెడ్డి సూచన మేరకే తాను వారి భోజనంలో విషం కలిపినట్లు చౌడారెడ్డి అంగీకరించాడు. మొదట పురుగుల మందు కలిపినట్లు అనుమానించినా, విచారణలో భాగంగా సాంబారులో విషపూరితమైన ఉమ్మెత్తకాయల రసం కలిపినట్లు నిందితులు ఒప్పుకున్నారు. ఈ ఘటనపై చిక్కబళ్లాపూర్ ఎస్పీ కుశాల్ చౌక్సీ స్పందిస్తూ, ఇది పక్కా ప్రణాళికతో చేసిన చర్య.నిందితులు బాధితుల నమ్మకాన్ని దుర్వినియోగం చేశారు.



## ఉక్రెయిన్‌తో యుద్ధానికి రష్యా గ్లైడ్ బాంబులు

### సీనియర్ ఇంటెలిజెన్స్ అధికారి ధ్వజం

**కీవ్, నవంబరు 15:** మూడున్నరేళ్లుగా కొనసాగుతున్న రష్యాఉక్రెయిన్ యుద్ధం ముగింపు దశకు చేరే సూచనలు ఏమాత్రం కనిపించడం లేదు. పరస్పర దాడులు కొనసాగుతున్న ఈ తరుణంలోఒకరిపై ఒకరు తీవ్రఆరోపణలు చేసుకుంటున్నారు. తాజాగా రష్యా తన ఆయుధాల ఉత్పత్తిని భారీగా పెంచుతూ తమకు సరికొత్త ముప్పును సృష్టించేందుకు సిద్ధమవుతోందని ఉక్రెయిన్ సీనియర్ ఇంటెలిజెన్స్ అధికారి సంచలన ఆరోపణలు చేశారు. రష్యా ఈ ఏడాది చివరి నాటికి 1.20లక్షల గ్లైడ్ బాంబులను తయారు చేయడానికి ప్రణాళికలు రచిస్తున్నట్లు ఆ అధికారి వెల్లడించారు. వీటిలో సుమారు 500 కొత్త లాంగ్ రేంజ్ వెర్షన్ బాంబులు కూడా ఉన్నాయని ఇవి 12 కిలో మీటర్ల కంటే ఎక్కువ దూరంలో ఉన్న లక్ష్యాలను కూడా చేరుకోగల సామర్థ్యాన్ని కలిగి ఉంటాయని తెలిపారు. ఉక్రెయిన్ ఇంటెలిజెన్స్ అధికారి ఆరోపణల ప్రకారం రష్యన్ దళాలు ప్రస్తుతం ప్రతిరోజూ ఉక్రెయిన్ భూభాగంలోని వివిధ ప్రాంతాలపై 200 నుంచి 250 వరకు గ్లైడ్ బాంబులతో దాడులు చేస్తున్నాయి. ఈ గ్లైడ్ బాంబుల పరిధిని రష్యా క్రమంగా పెంచుకుంటూ పోతోందని భవిష్యత్తులో 400 కిలో మీటర్ల దూరంలో ఉన్న లక్ష్యాలను కూడా ధ్వంసం చేయగలిగే బాంబుల తయారీకి మాస్కో ప్లాన్ చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం రష్యా తయారు చేస్తున్న ఈ చవకైన, విధ్వంసకర బాంబుల కారణంగా ఉక్రెయిన్‌కు తీవ్ర నష్టంవాటిల్లే అవకాశం ఉందని ఆయన ఆందోళన వ్యక్తంచేశారు. వీటిని సమర్థవంతంగా ఎదుర్కోవడానికి కీవ్ సైన్యాలు సన్నద్ధమవుతున్నట్లు తెలిపారు. అయితే పౌరులను లక్ష్యంగా చేసుకొని దాడులు చేస్తున్నట్లు వస్తున్న ఆరోపణలను రష్యా ఎప్పటిలాగే ఖండించింది. ఉక్రెయిన్ ఇంటెలిజెన్స్ అధికారి చేస్తున్న ఆరోపణలపై మాస్కో వెంటనే స్పందించలేదు. 2022లో ఉక్రెయిన్‌పై పూర్తిస్థాయి దాడి ప్రారంభమైనప్పటి నుంచి రష్యా తన ఆయుధాల తయారీని భారీగా పెంచింది. సైనిక అవసరాల కోసం మాస్కోలోని రక్షణ రంగానికి చెందిన కర్మాగారాలు 24 గంటలూ అవిశ్రాంతంగా పని చేస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే రష్యా తన సైనిక శక్తిని ప్రదర్శిస్తూ అనేక విన్యాసాలు నిర్వహిస్తోంది. గత నెలలో రష్యా సైన్యం భారీస్థాయిలో అణువిన్యాసాలు నిర్వహించింది. అధ్యక్షుడు పుతిన్ స్వయంగా పర్యవేక్షించిన ఈ విన్యాసాలలో అణుశక్తి ఆధారిత సబ్‌మెర్సిబుల్ డ్రోన్ పోసిడాన్, బురె వెస్ట్‌నిక్ క్షిపణులను విజయవంతంగా పరీక్షించినట్లు పుతిన్ సైనికఉన్నతాధికారులతో జరిగిన సమావేశంలో వెల్లడించారు. ఈ భారీస్థాయి ఆయుధోత్పత్తి ప్రణాళికలు ఉక్రెయిన్‌లో ఉద్రిక్తతలను మరింత పెంచే అవకాశం ఉంది.

### శిఖాగార్గ్ విమాన ప్రమాదం కేసు..

## రూ. 317 కోట్ల పరిహారం చెల్లించాలని షికాగో కోర్టు ఆదేశం



**వాషింగ్టన్, నవంబరు 15:** బోయింగ్ విమాన ప్రమాద ఘటనలో ఓ భారతీయ కుటుంబానికి కోర్టులో ఊరట లభించింది. 35.85 మిలియన్ డాలర్లు (రూ.317 కోట్లు) చెల్లించాలని విమాన తయారీ సంస్థను షికాగోలోని ఫెడరల్ కోర్టు ఆదేశించింది. ఆరేళ్లపాటు కొనసాగిన ఈ న్యాయ పోరాటంలో చివరకు విజయం దక్కింది. అంతర్జాతీయ మీడియా కథనాల ప్రకారం.. 2019లో ఇథియోపియన్ ఎయిర్‌లైన్స్ బోయింగ్ విమానం (737 మాక్స్) ప్రమాదానికి గురైంది. ఆ ఘటనలో భారతీయ పౌరురాలైన శిఖాగార్గ్ మరణించారు. అప్పుడు ఐరాసలో కన్సల్టెంట్‌గా పనిచేస్తున్న ఆమె యుఎన్ ఎన్విరాన్‌మెంట్ అసెంబ్లీ సమావేశంలో పాల్గొనేందుకు నైరోబీకి వెళ్తున్నారు. ఆ సమయంలో ఆమె పిహెచ్‌డి చేస్తున్నారు. భారతీయ సంప్రదాయం అంటే మక్కువ చూపే శిఖ చీరకట్టులో విమానం ఎక్కారని ఆ రోజుల్ని కుటుంబ సభ్యులు గుర్తు చేసుకున్నారు. ఆ విమానం ఇథియోపియోలోని బోలె అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి టేకాఫ్ అయిన కొన్ని నిమిషాల వ్యవధిలోనే కూలిపోయింది. దాంతో 150 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. మార్చిలో ఈ ఘటన జరగ్గా దానికి ఐదు నెలల ముందే ఇండోనేసియాలో మరో ప్రమాదానికి గురైంది. ఈ రెండు ఘటనల్లో కలిపి సుమారు 340 మంది మృతి చెందారు. వీటికి సంబంధించిన కేసుల్లో పరిహారం ఇచ్చి, చాలావరకు కేసుల్ని బోయింగ్ పరిష్కరించుకుంది.

# సంక్షిప్తంగా..

## కేంద్ర మాజీ మంత్రిపై బిజెపి క్రమశిక్షణ వేటు




**పాట్నా, నవంబరు 15:** బీజేపీ అధిష్ఠానం పార్టీపై విమర్శలు చేస్తూ క్రమశిక్షణ ఉల్లంఘించిన వారిపై చర్యలు చేపట్టింది. కేంద్ర మాజీ మంత్రి, బీహార్‌కు చెందిన సీనియర్ నేత ఆర్‌కే సింగ్‌ను పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. బీహార్ రాష్ట్ర ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించిన మరుసటి రోజే ఈ చర్య తీసుకోవడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారనే ఆరోపణలతో ఆయనపై ఈ వేటు వేసినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.కొంతకాలంగా ఆర్‌కే సింగ్ ఎన్డీయే నాయకత్వంపైనా, బీహార్‌లోని నితీశ్ కుమార్ ప్రభుత్వంపైనా తీవ్ర ఆరోపణలు చేస్తూ వార్తల్లో నిలుస్తున్నారు. ఈ నేపథ్యంలో పార్టీ ఆయనకు షోకాజ్ నోటీసు జారీ చేసింది.

## రాజకీయాలనుంచి తప్పకున్న లాలూ కుమార్తె రోహిణి



**పాట్నా,నవంబరు 15:** బీహార్ ఎన్నికల్లో ఆర్జేడీకి గట్టి షాక్ తగిలిన విషయం తెలిసిందే. రెండు విడతల్లో 243 స్థానాలకు జరిగిన ఎలక్షన్‌లో నితీశ్ కుమార్ నేతృత్వంలోని ఎన్డీయేకూటమి 202 స్థానాల్లో జయభేరి మోగించింది. ఇక అధికారంలోకి రావాలనుకున్న ఆర్జేడీ నేతృత్వంలోని ప్రతిపక్ష మహాఘట్‌బంధన్ కూటమి ఘోర పరాభవం పాలైన విషయం తెలిసిందే. ఈ ఓటమి నుంచి కోలుకోకముందే ఆర్జేడీ అధినేత లాలూ యాదవ్‌కు మరో షాక్ తగిలింది. ఆయన కుమార్తె రాజకీయాలకు గుడ్‌బై చెప్పారు. ఆర్జేడీ అధినేత లాలూ యాదవ్‌కుమార్తె రోహిణి ఆచార్య సంచలన ప్రకటనచేశారు. తాను రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించారు. అంతేకాదు, కుటంబంతో సంబంధాలను కూడా తెంచుకుంటున్నట్లు వెల్లడించారు.

## దినసరి కూలీకి రూ.35 కోట్ల జీఎస్టీ బిల్లు



**మోఘా, నవంబరు 15:** పంజాబ్‌లోని మోఘాకు చెందిన కార్మికుడికి సుమారు 35 కోట్ల జీఎస్టీ బిల్లు వచ్చింది. దీంతో షాకైన ఆ వ్యక్తి సదురు శాఖను కలిశాడు. మోఘాలోని బోహ్నా చౌక్‌కు చెందిన అజ్మీర్ సింగ్ అనే రోజు వారి కార్మికుడికి 35కోట్ల జీఎస్టీ బిల్లు వచ్చింది. తిండి కోసం తిప్పులు పడే తనకు ఎలా ఆ బిల్లు వచ్చిందా అని ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశాడతను. గతంలోనూ ఓసారి అజ్మీర్ సింగ్‌కు భారీగానే జీఎస్టీ బిల్లు వచ్చింది. 2022లో అతనికి 21 లక్షల జీఎస్టీ నోటీసు జారీ చేశారు. అప్పుడు కూడా ఆయన జీఎస్టీ ఆఫీసుకెళ్లాడు. విచారణ చేయమని కోరాడు. కానీ ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ఇప్పుడు రెండేళ్లే తర్వాత 35 కోట్ల జీఎస్టీ బిల్లు రావడం గమనార్హం.

## ఒకే కుటుంబంలో ఐదుగురు మృతి



**కైలాశ్‌పూర్(యుపి),నవంబరు 15:** ఉత్తరప్రదేశ్‌లోని శ్రావస్తి జిల్లా కైలాశ్ పూర్ గ్రామంలో దారుణం చోటుచేసుకుంది. ముంబై నుంచి గ్రామానికి తిరిగి వచ్చిన ఓ కుటుంబం మృత్యువాత పడింది. భార్యాభర్తతో పాటు ముగ్గురు పిల్లలు ఇంట్లోనే విగతజీవులయ్యారు.ఒకే ఇంట్లో ఐదుగురు చనిపోవడంతో గ్రామంలో తీవ్ర భయాందోళనను రేకెత్తించింది. పోలీసుల ప్రాథమిక దర్యాప్తులో భార్యాపిల్లలను చంపి భర్త ఆత్మహత్య చేసుకున్నట్లు తేలింది. ఈ దారుణానికి భర్త ఎందుకు ఒడిగట్టాడనే విషయం ఇంకా తెలియరాలేదని పోలీసులు తెలిపారు.

## కాంగ్రెస్ ఎమ్మెల్యేపై ఇడి మనీలాండరింగ్ కేసు



**బెంగళూరు, నవంబరు 15:** కర్ణాటక కాంగ్రెస్ ఎమ్మెల్యే సతీశ్ కృష్ణ సెయిల్‌పై మనీలాండరింగ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ శనివారం స్పెషల్ కోర్టులో ప్రాసిక్యూషన్ ఫిర్యాదు దాఖలు చేసింది. కార్వార్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైన సతీశ్ కృష్ణ మల్లికార్జున్ షిప్పింగ్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్. మనీలాండరింగ్ నిరోధక చట్టం 2002 నిబంధనల కింద ఈడీ కంపెనీపై సైతం ప్రాసిక్యూషన్ ఫిర్యాదును దాఖలు చేసింది. ఇనుప ఖనిజాన్ని అక్రమంగా ఎగుమతి చేయడంతో ప్రభుత్వ ఖజానాకు రూ.44.09 కోట్ల నష్టం వాటిల్లిందని ఈడీ పేర్కొంది. ఈ నెల ప్రారంభంలో ఎమ్మెల్యే సతీశ్ కృష్ణకు చెందిన రూ.21 కోట్ల విలువైన ఆస్తులను ఈడీ జప్తు చేసింది. ఈ కేసులో సతీష్ కృష్ణను సెప్టెంబర్‌లో ఈడీ అరెస్టు చేసింది. ఆ వైద్య కారణాలతో ఆయనకు కోర్టు బెయిల్ మంజూరు చేసింది. అయితే, ఈడీ స్పెషల్ పీఎంఎల్‌ఏ కోర్టు రద్దు బెయిల్‌ను రద్దు చేసింది.

పశ్చిమగోదావరి,ఏలూరు
వార్త

# మీరు తిన్నాకే...పిల్లలకు పెట్టండి

**-నాణ్యత లోపిస్తే కఠిన చర్యలే- తరచుగా తనిఖీలు షురూ**
**- నాణ్యత విషయంలో విద్యార్థులు, తల్లితండ్రుల సూచనలు, అభిప్రాయాలను పరిగణనలోనికి తీసుకోండి**
**-జిల్లా కలెక్టర్ హెచ్చరిక**







ఏలూరు, నవంబర్, 15 : ప్రభాతవార్త : ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నాణ్యతను ఉపాధ్యాయులు పరిశీలించిన తరవాతే విద్యార్థులకు అందించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రి సెల్వి విద్యాశాఖాధికారులను ఆదేశించారు. స్థానిక అశోక్ నగర్ లోని కె.పి. డి టి హైస్కూల్ ని శనివారం కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేసి మధ్యాహ్న భోజనం నాణ్యత , విద్యా బోధనల స్థాయిలను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థినీ, విద్యార్థులతో కలిసి కలెక్టర్, డీఈఓ సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ మధ్యాహ్న భోజనం నాణ్యత విషయంలో ఏజెన్సీ వారు, ఉపాధ్యాయులు ఎటువంటి రాజీ పడవద్దన్నారు. విద్యార్థులు, వారి తల్లితండ్రుల సూచనలు, అభిప్రాయాలను పరిగణనలోనికి తీసుకోవాలని, మధ్యాహ్న భోజనం రుచి, శుచి తప్పనిసరిగా ఉండేలా ఉపాధ్యాయులు బాధ్యత వహించాలన్నారు. కె.పి. డి టి హైస్కూల్ లో భోజనం నాణ్యతను విద్యార్థులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కొంతమంది విద్యార్థులు ఇంటి వద్ద నుండి బాక్స్ లలో భోజనాన్ని తీసుకురావడంపై కలెక్టర్ వారిని పిలిచి అందుకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ విద్యార్థులతో కలిసి భోజనం చేసి, నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులను సమస్యలను గురించి కలెక్టర్ అడుగగా, పాఠశాలలో ఫ్యాన్లు తక్కువగా ఉన్నాయని, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఫ్యాన్లు ఏర్పాటుచేయాలని విద్యార్థులు కోరారు. ఈ విషయంపై వెంటనే చర్యలు తీసుకోవాలని డీఈఓ ను కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు, అంగన్వాడీ లలో అందించే మధ్యాహ్న భోజనం పూర్తి నాణ్యతతో ఉండాలని, ఎంఈఓలు, సంబంధిత ప్రతీరోజు భోజనాన్ని తనిఖీ చేయడం, పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు, భోజనం నాణ్యతను పర్యవేక్షించడం తమ పర్యటన లో ఒక భాగం చేసుకోవాలన్నారు.

**విద్యార్థుల విద్యా సామర్థ్యాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్**

పాఠశాల తనిఖీలో భాగంగా 8వ తరగతిలో విద్యార్థినులను కలెక్టర్ కొన్ని ప్రశ్నలు వేశారు. ఇంగ్లీష్ పాఠ్యాంశాన్ని చదవవలసిందిగా కలెక్టర్ విద్యార్థినులను కోరగా, చదవలేకపోవడం, ఉపాధ్యాయులను ప్రశ్నించగా వారు కూడా సక్రమంగా జవాబు ఇవ్వకపోవడంపై కలెక్టర్ ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులను వారి చదివే తరగతి కి తగ్గట్టుగా విద్యా సామర్థ్యాలను కలిగి ఉండాలని, వారికి ఆవిధంగా విద్యా బోధన అందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల స్థాయిని మరింత పెంచే విధంగా ఉపాధ్యాయులు బోధన చేయాలని కలెక్టర్ హితవు పలికారు. జిల్లా విద్యాశాఖాధికారి వెంకటలక్ష్మమ్మ, ఎంఈఓ వి. అరుణ్ కుమార్, పాఠశాల ఇంచార్జ్ ప్రధానోధ్యాయుడు నాగమునేశ్వరరావు, ఉపాధ్యాయులు, ప్రభృతులు పాల్గొన్నారు.

## మద్ది ఆంజనేయ స్వామిని దర్శించుకున్నతెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ప్రభాతవార్త జంగారెడ్డిగూడెం: ఈ రోజు కార్తీకమాసం శనివారం జంగారెడ్డిగూడెం మండలము, గురవాయిగూడెం గ్రామము నందు తెల్ల మద్ది చెట్టు క్రింద స్వయంభువులై వెలిసిన శ్రీ మద్ది ఆంజనేయస్వామి వారిని ఈ రోజు శ్రీ స్వామి వారి దర్శనార్థం తెలంగాణా రాష్ట్ర వ్యవసాయశాఖామాత్యులు శ తుమ్మల నాగేశ్వరరావు దంపతులు విచ్చేసి శ్రీ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించినారు. అనంతరం వీరికి ఆలయ ముఖ మండపం నందు వేద ఆశీర్వచన గావించి స్వామి వారి చిత్రపటమును బహుకరించినారు. ఈ రోజు మద్యాహ్నం గం.04.00 లవరకు శ్రీ స్వామి వారి ఆలయమునకు వివిధ సేవల రూపేణా రూ.5,53,300/-లు సమకూరినది. శ్రీ స్వామి వారికి స్వామి వారి నిత్యాన్నదాన సత్రం నందు సుమారు 5000 మంది భక్తులకు అన్నదానము జరుపబడినది. స్వామి



వారి దర్శనమునకు విచ్చేసిన ఎటువంటి ఇబ్బంది కలగకుండా తగిన ఏర్పాట్లు గావించినట్లు ఆలయ అసిస్టెంట్ కమీషనరు మరియు కార్యనిర్వహణాధికారిణి ఆర్.వి.చందన తెల్పినారు.

## అమరేశ్వర స్వామి ఆలయం నూతన కమిటీ ప్రమాణం





ప్రభాతవార్త నరసాపురం : నరసాపురం పట్టణంలోని 2వ వార్డులో శనివారం జరిగిన శ్రీ అమరేశ్వర స్వామి నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమంలో ప్రముఖులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్, నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ , నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు , రాష్ట్ర కార్యనిర్వాహక కారదర్శి కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడు హాజరై నూతన కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన కమిటీల కుటుంబ సభ్యులు, జనసేన, టిడిపి, బిజెపి నాయకులు, జనసైనికులు, వీర మహిళలు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. శ్రీ అమరేశ్వర స్వామి వారి ఆశీస్సులతో నూతన కమిటీ సమాజ సేవలో మరింత ముందుకు సాగాలని నాయకులు ఆకాంక్షించారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం



మొగల్తూరు నవంబర్ 15 (ప్రభాతవార్త ) పేరుపాలెం బీచ్ లో వెలసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం నందు శనివారం ఉదయం పశ్చిమగోదావరి జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యదర్శి, వీరవాసరం డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ ఆకుల లీలా కృష్ణమూర్తి, లక్ష్మీ మయూరి, మరియు హైందవ రామ్ కుటుంబ సభ్యులు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణాన్ని అత్యంత వైభవముగా నిర్వహించారు. అనంతరం ఆలయ ఆవరణలో భక్తులకు అన్నసంతర్పణ నిర్వహించారు. ఆల నిర్వహణ కమిటీ సభ్యులు ముచ్చర్ల నాగభూషణం రాజా, సుభాకర్ రాజా, రవి ప్రసాద్ తదితరులు భక్తులకు అసౌకర్యం కలగకుండా తగిన పర్యవేక్షణ నిర్వహించారు.

## దివ్యాంగులకు ఆత్మవిశ్వాసం పెంపొందిస్తున్న కృత్రిమ కాళ్ళు.



ఆగిరిపల్లి నవంబర్ 15 ప్రభాతవార్త: పుట్టుకతో గాని ప్రమాదం వల్ల గాని శరీర అవయవాలు కోల్పోయిన దివ్యాంగులకు మండలంలోని తోటపల్లి హీల్ కృత్రిమ అవయవ కేంద్రం ద్వారా అందజేస్తున్న హైటెక్ కృత్రిమ కాళ్లు వారి భవిష్యత్తుకు భరోసానిస్తూ ఆత్మవిశ్వాసం పెంపొందిస్తున్నాయని గుంటూరు ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డా. ఎస్.ఎస్.వి. రమణ అన్నారు. అమెరికా కు చెందిన సాఫ్ట్వేర్ ఇంజనీర్లు చావా రేణుశ్రీ, పొట్ల రామ్ మనోజ్, ప్రముఖ సంఘ సేవకులు చుండూరు మధుసూదనరావు ఇచ్చిన ఆర్థిక సహాయముతో తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, కృష్ణా, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాలకు చెందిన 15 మందికి గాను 17 కృత్రిమ కాళ్ళు అందచేసిన సందర్భముగా ఆయన మాట్లాడారు. వేలాది మంది బాలలకు ఉచిత విద్య నందించడంతో పాటు అంధ పాఠశాల నిర్వహిస్తూ వందలాది దివ్యాంగులకు అండగా నిలుస్తున్న హీల్ సంస్థ సేవలను ఆయన కొనియాడారు. హీల్ సీఈవో కూరపాటి అజయ్ కుమార్ మాట్లాడుతూ ఇప్పటి వరకు తమ సంస్థ ద్వారా 806 కృత్రిమ కాళ్ళను అందచేశామన్నారు. పిన్నమనేని మెడికల్ కాలేజీ పూర్వపు ప్రిన్సిపాల్ డా.సి.హెచ్.మాధవరావు, డా. పుష్పావతి, హీల్ వ్యవస్థాపక అధ్యక్షులు డా. కోనేరు సత్యప్రసాద్, చావా శైలజ, డా. చలసాని విద్యాధరరావు, డా. బసవ పూర్ణ తదితరులు పాల్గొన్నారు

## జీవన గమనంలో పుస్తకమే పురోగమనమ్

నర్సాపురం ప్రభాతవార్త : నరసాపురం ప్రథమ శ్రేణి శాఖ గ్రంథాల యం నందు 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనకు శాస్త్రవేత్త సుబ్బారావు స్వాగతం పలుకగా డాక్టర్ సాంబమూర్తి ముఖ్యఅతిథిగా పాల్గొని పుస్తక ప్రదర్శనను ప్రారంభించారు వారు మాట్లాడుతూ పుస్తకాలు కొత్త విషయాలు నేర్పుతాయి పుస్తకాలు చదవడం వలన పద సంపద పెరుగుతుంది మహనీయుల జీవిత చరిత్రలు చదవాలని మంచి ప్రేరణ కలుగుతుందన్నారు. డాక్టర్ చిన్నమిల్లి సత్యనారాయణ హెచ్ఆర్డి డైరెక్టర్ వైఎన్ కాలేజ్ చిన్ని మిల్లి శ్రీనివాస్ పుస్తక పఠన ప్రాముఖ్యతను వివరించారు మున్సిపల్ స్కూల్ హెచ్ఎం బాల కుమారి పాల్గొని పుస్తకాలుమీ నిజమైన మిత్రులు పుస్తకాలతో స్నేహం చేయాలన్నారు . తదనంతరం మాదక ద్రవ్యాల ... గురించి అవగాహన డాక్టర్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ మాదకద్రవ్యాలు వ్యక్తిని బానిసగామార్చి చదువు ఉద్యోగం,కుటుంబం అన్నిటిని నాశనం చేసే స్థాయికి తీసుకెళ్తాయి .అందుకే వాటి దుష్ఫలితాలు పై అందరికీ అవగాహన అవసరం అని తెలియజేశారు తదుపరి పత్రిక పఠ నం పోటీ ...న్యాయ నిర్ణేతలు టి కృష్ణవేణి రిటైర్డ్ తెలుగు పండిట్ డాక్టర్ ఆరేటి అమ్మాజీ.. రిటైర్డ్.ప్రిన్సిపాల్. చే వ్యాసరచన పోటీ లు నిర్వహించబడ్డాయి. గ్రంథాలయ పితామహుడు అయ్యంకి వెంకటరమణయ్య చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేయడం జరిగిందిఈ కార్యక్రమంలో స్థానిక విద్యాసంస్థల నుండి విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు, బాబు శ్రీ అల్లూరి కేంద్రం, భట్టిప్రోలు సత్యనారాయణ, సుధీర్ మోహన్, సూర్యం బాబు, సతీష్, ప్రవీణ్ ,జీవన్, మౌనిక, సునీత గ్రంథాలయ పాఠకులు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్న అందరికీ స్నాక్స్ పంపిణీ చేయడం జరిగింది రేపు గ్రంథాలయ ఉద్యమకారుల గూర్చిన



ప్రసంగ సభ మరియు క్విజ్ పోటీలు నిర్వహించబడును కావున అందరు పాల్గొని సహకరించవలసిందిగా గ్రేడ్ వన్ లైబ్రేరియన్ కే జె జెఎస్ఎల్ కుమారి కోరారు.

## గ్రంధాలయంలో "పుస్తక పదర్శన, వ్యాస రచన పోటీలు"

పెనుమంట్ర-ప్రభాతవార్త, : మండలంలోని మార్టేరు శాఖా గ్రంధాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు భాగంగా పుస్తక పదర్శన, వ్యాస రచన పోటీలు, " చదవడం మా కిష్టం ప్రోగాం నిర్వహించడం జరిగిందని గ్రంధాలయాధికారి పి. టి. శివకుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ గుడిమెట్ల రామారెడ్డి, మానవత పెనుమంట్ర మండల అధ్యక్షులు శిరం విశ్వనాధం, మానవత ఉమ్మడి ప.గో.జిల్లా కన్వీనర్ కొత్త



సత్యనారా యణ మూర్తి, విశ్రాంత అధ్యాపకురాలు పడాల సువర్ణగౌరి, యోగా మాస్టర్ పడాల రామచంద్రరెడ్డి, పాల్గొన్నారు.

# ముమ్మాటికి ఇది రాజకీయ హత్య..!

## తణుకు తెలుగుదేశం పార్టీ నేతలు ధ్వజం

తణుకు, నవంబర్ 15 (ప్రభాత వార్త): తణుకు మండలం ముద్దాపురం గ్రామంలో హత్యకు గురైన ముళ్ళపూడి నాగాహారిక కేసులో అప్పటి వైసీపీ నేతలు హస్తం ఉందని తణుకు తెలుగుదేశం పార్టీ నేతలు ధ్వజమెత్తారు. ముమ్మాటికి ఇది రాజకీయ హత్య అని పేర్కొన్నారు. శనివారం తణుకు కూటమి కార్యాలయంలో ఆ పార్టీ నేతలు ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో తేతలి సొసైటీ అధ్యక్షుడు మట్టా వెంకట్, హారిక సమీప బంధువు ముళ్ళపూడి సతీష్ మాట్లాడారు. 2022 నవంబర్ 12న నాగ హారిక హత్య వెలుగు చూసిన వెంటనే అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసిన అప్పటి పోలీసులు అనుమానితురాలు సవతి తల్లి ముళ్ళపూడి రూప, తండ్రి ముళ్ళపూడి శ్రీనులను పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి కేవలం అరగంటలోనే ఇంటికి పంపించి వేశారని గుర్తు చేశారు. ఈ కేసులో మాఫీ చేసేందుకు అప్పటి మంత్రి కారుమూరు వెంకట నాగేశ్వరరావు వెనుక ఉండి పోలీసులపై ఒత్తిడి తీసుకువచ్చారని ఆరోపించారు. ఇందుకు సంబంధించి సుమారు రూ. 50 లక్షలు చేతులు మారాయని ఈ వ్యవహారంలో అప్పటి వైసిపి నేత మధ్యవర్తిత్వం చేశారని పేర్కొన్నారు. ఇది హత్య అని ఆరోపించిన మృతురాలు మేనమామ, అమ్మమ్మ, తాతయ్యల నుంచి ఎందుకు ఫిర్యాదు తీసుకోలేదని ప్రశ్నించారు. కేవలం వీఆర్వో నుంచి ఫిర్యాదు తీసుకుని ఈ కేసును తప్పుదోవ పట్టించారని ఆరోపించారు. అప్పట్లోనే పోస్టుమార్టం రిపోర్ట్ నివేదికలు వచ్చినప్పటికీ అప్పటి అధికార పార్టీ ప్రలాభాలతో బయటపెట్టనీయకుండా అడ్డుకున్నారని అన్నారు. ఈ కేసులో నిందితురాలు ముళ్ళపూడి రూప వైసిపి మండలం మహిళా అధ్యక్షురాలుగా పనిచేస్తున్నారని ఇదే సమయంలో ఆమె సోదరుడు మాజీ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావుతో చర్చలు జరిపించిన మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. వ్యవస్థలను సైతం ప్రలోభ పెట్టి ఈ కేసు నుంచి ఆమెను తప్పించారని ఆరోపించారు. సంఘటన జరిగిన తర్వాత దాదాపు రెండేళ్లపాటు అధికారంలో ఉన్నప్పటికీ ఎందుకు ఈ కేసులో ఫోరెన్సిక్ రిపోర్టు బయట పెట్టలేదని ప్రశ్నించారు. అప్పట్లో వ్యవస్థలను ప్రలోభ పెట్టారు కనుకే ప్రస్తుతం హైకోర్టును ఆశ్రయించి పోస్టుమార్టం రిపోర్టుతో పాటు ఫోరెన్సిక్ రిపోర్టు బయటపెట్టడంతో హత్య కోణం బయటపడిందని అన్నారు. యువతిని హత్య చేసిన నిందితులను కాపాడేందుకు అప్పటి మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు కృషి చేశారని అన్నారు. రాజకీయంగా



ఈ హత్య కేసులో తమకు ఎలాంటి సంబంధం లేదని పోలీసులపై ఒత్తిడి తీసుకు రాలేదని యువతి మృతి చెందిన ప్రదేశంలోనే బహిరంగ చర్చకు రావాలని మట్ట వెంకట్ సవాల్ విసిరారు. అప్పటి సీఐ ఆంజనేయులు సైతం ఈ కేసులో పెద్ద ఎత్తున ముడుపులు తీసుకున్నారని ఆరోపించారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి చెందిన మీడియా సంస్థలో పని చేస్తున్న వ్యక్తి, నిందితురాలు రూప సోదరుడు మాజీ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరావుతో చర్చలు జరిపారని అన్నారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## తణుకు అభివృద్ధికి మార్గదర్శకులు వైటీ రాజా

తణుకు, నవంబర్ 15 ( ప్రభాత వార్త) :తణుకు నియోజకవర్గ అభివృద్ధికి మాజీ ఎమ్మెల్యే దివంగత వైటి రాజా మార్గదర్శకత్వం చూపించారని రెరా సభ్యులు మంత్రిరావు వెంకటరత్నం అన్నారు. శనివారం మాజీ ఎమ్మెల్యే వైటి రాజా వర్ధంతి పురస్కరించుకొని స్థానిక కూటమి కార్యాలయంలో ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ ఆదేశాలు మేరకు సంతాప సభ నిర్వహించారు. తొలుత వైటి రాజా చిత్రపటానికి పూలమాల వేసిన పార్టీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి రావు వెంకటరత్నం మాట్లాడుతూ వైటి రాజా రాజకీయాల నుంచి వైదొలగుతూ ఎంతో మంచి రాజకీయ విలువలు కలిగిన ఆరిమిల్లి రాధాకృష్ణను తణుకు నియోజకవర్గానికి పరిచయం చేశారని చెప్పారు. తణుకు నియోజకవర్గంలో అభివృద్ధిలో అదే ఒరవడిని ఎమ్మెల్యే రాధాకృష్ణ కొనసాగిస్తున్నారని చెప్పారు. గతంలో వైటి రాజా



ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిలో ఆయన మార్కు ఉందన్నారు. రాజకీయపరంగా ఎంతోమందిని తీర్చిదిద్దన ఘనత ఆయనకే దక్కుతుందని చెప్పారు. మున్సిపాలిటీకి ఆదాయ వనరులు కల్పించే విషయంలో వైటి రాజా చేసిన కృషి అభినందనీయమని అన్నారు ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యాతోపాటు క్రిడల్లో రాణించాలి

భీమవరం నవంబర్ 15 ప్రభాతావార్త : విద్యార్థులు చదువుతోపాటు, క్రీడల్లో కూడా రాణించాలని,ప్రతి ఒక్కరు ఏదో ఒక క్రీడలో తన ప్రతిభను చాటాలని, జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు.రాష్ట్రస్థాయిలో స్కూల్ గేమ్స్ అండర్ 14, 17 ఆర్చరీ పోటీల్లో బంగారు, వెండి పథకాలు సాధించిన పశ్చిమగోదావరి జిల్లా విద్యార్థులను అభినందించిన జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి శనివారం భీమవరం కలెక్టరేట్ లో వారితో ముచటించారు. ఆర్చరీలో పథకాలు సాధించిన క్రీడాకారులను అభినందిస్తూ, రానున్న రోజుల్లో జాతీయ స్థాయిలో ఆంధ్రప్రదేశ్ సత్తా చాటాలన్నారు. క్రీడలలో రాణిస్తే మానసిక, శారీరక ఆరోగ్యం పెంపొందించుకోవచ్చు అని, చదువులో కూడా చురుగ్గా ఉంటారని తెలిపారు. క్రీడల్లో రాణించినవారికి ఉద్యోగ అవకాశాలు కూడా ఎక్కువగా ఉంటాయని సూచించారు. ప్రతి ఒక్క విద్యార్థి వారికి ఇష్టమైన ఏదో ఒక ఆటను ఎంచుకొని గెలుపు లక్ష్యంగా సాధన చేయాలని అన్నారు. స్కూల్ గేమ్స్ అండర్ 17 విభాగంలో ఎం.సుహాస్, ఎం.సూర్య హంసిని బంగారు పథకాలను సాధించారు. వి.స్ఫూర్తి, హంసిని వెండి



పథకాలను సాధించడం జరిగింది. సబ్ జూనియర్ విభాగంలో సుహాస్ బంగారు పథకాన్ని, కనిష్క్ వెండి పథకాన్ని సాధించడం జరిగింది. స్కూల్ గేమ్స్ లో పథకాలు సాధించిన వారు వారణాసి లో జరిగే 69వ నేషనల్ గేమ్స్ లో పాల్గొననున్నారు. అలాగే సబ్ జూనియర్స్ విభాగంలో పథకాలు సాధించిన వారు అరుణాచల్ ప్రదేశ్ లో ఈనెల 23 నుండి 30 వరకు జరిగే నేషనల్స్ లో పాల్గొననున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి నూతక్కి మోహన్ దాస్, డీఈవో ఇ.నారాయణ, జిల్లా స్పోర్ట్స్ అథారిటీ కోచ్ జయలక్ష్మి, ఈ.సాహితీ, కమల కిషోర్, క్రీడాకారుల తల్లిదండ్రులు, తదితరులు ఉన్నారు.

## జీవితానికి పునాది ఒక మంచి పుస్తకమే .. కనకరాజు



భీమవరం నవంబర్ 15 ప్రభాతవార్త:ఒక మంచి పుస్తకాన్ని చదివితే .. అవే నీ జీవితాన్ని మారుస్తాయని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు వబిలిశెట్టి కనకరాజు అన్నారు. 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా భీమవరం కేజీఆర్ఎల్ కళాశాలలో గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్వర్యంలో పుస్తక ప్రదర్శన, గ్రంథాలయ ఉద్యమ నాయకుల చరిత్రపై విద్యార్థులకు వక్తృత్వ పోటీలను నిర్వహించారు. కనకరాజు మాట్లాడుతూ విద్యార్థి వ్యక్తిత్వ వికాసానికి మనో వికాసానికి గ్రంథాలయాలు మార్గ దర్శకాలని, భాషా పరిజ్ఞానం విషయ పరిజ్ఞానం, సాంకేతిక, అధ్యాత్మిక, ధార్మిక విషయాలన్నీ గ్రంథాలయాల్లో నిక్షిప్తంగా ఉంటాయన్నారు.

## బాలల దినోత్సవం కార్యక్రమం

చింతలపూడి.. ప్రభాత వార్త : ఎమ్మెల్యే రోషన్ కుమార్.బాలల దినోత్సవం మరియు 58 వ గ్రంధాలయ వారోత్సవాల్లో భాగంగా చింతలపూడి గ్రంధాలయం లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో ముఖ్య అతిధిగా శ్రీ సొంగా రోషన్ కుమార్ పాల్గొని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు, శాసన సభ్యులు ప్రసంగిస్తూ గ్రంధాలయాలకు వెళ్లడం పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలి అని తెలియజేసారు,



# స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం

చింతలపూడి.. ప్రభాత వార్త : చింతలపూడి, ప్రభుత్వం డిగ్రీ కళాశాల, స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కమిటీ ఆధ్వర్యంలో ఈ రోజు కళాశాలలో వ్యక్తిగత మరియు సామూహిక పరిశుభ్రత పై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంలో కళాశాల ప్రాంగణంలో పరిశుభ్రత కార్యక్రమం చేపట్టి, పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలను నాటారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి శ్రీనివాసరావు మాట్లాడుతూ, విద్యార్థుల్లో పరిశుభ్రత పట్ల బాధ్యతాభావం పెంపొందించడం అత్యంత



అవసరం అని, పరిశుభ్రతే ఆరోగ్యానికి పునాది అని చెప్పారు. ప్రతి విద్యార్థి తన వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు, సమాజ పరిశుభ్రతలో కూడా భాగస్వాములు కావాలని సూచించారు.

# తణుకు నుండి బిహెచ్ఇఎల్ కు స్లీపర్ బస్.

అత్తిలి -నవంబర్ 15 (ప్రభాతవార్త):తణుకు పరిసర ప్రాంత ప్రయాణికుల సౌకర్యార్థం తణుకు నుండి హైదరాబాద్ బి హెచ్ ఈ ఎల్ కు ప్రతి రోజు వెన్నెల స్లీపర్ ఏసీ బస్సు ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ సప్పా గిరిదర్ కుమార్ తెలిపారు. ఈ సర్వీస్ ప్రతి రోజు తణుకు నుండి 4933 సర్వీస్ నెంబర్ తో రాత్రి 9-30 గంటలకు బయలుదేరుతుందని, హైదరాబాద్ బి హెచ్ ఈ ఎల్ నుండి ప్రతి రోజు 4934 సర్వీస్ నెంబర్ తో రాత్రి 9-45 కు బయలుదేరుతుందని తెలిపారు.టికెట్ ధర 1430 రూపాయలు అని, ఈ అవకాశం ను తణుకు పరిసర



ప్రాంత ప్రయాణికులు వినియోగించు కోవాలని డిపో మేనేజర్ గిరిదర్ కుమార్ కోరారు.

# వరిలో ఎండు తెగులుపై శాస్త్రవేత్తలు క్షేత్రస్థాయి పరిశీలన

పెనుమంట్ర-ప్రభాతవార్త : మండలంలోని సోమరాజు ఇల్లిందలపర్రు గ్రామంలో వ్యవసాయ శాఖ, ప్రాంతీయ వరి పరిశోధనా స్థానం శాస్త్రవేత్తల బృందం వరి పంటపై వచ్చిన ఎండు తెగులును శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ ఎన్ మల్లికార్జున రావు మాట్లాడుతూ ప్రస్తుతం ఖరీఫ్ లో వరి పంట రైతులు సాగు చేస్తున్నారు ఈ వరి పంటలో బ్యాక్టీరియా ఆకు ఎండు తెగులు గుర్తించడం జరిగిందని అన్నారు. రైతులు విచక్షణారహితంగా పురుగుమందులు మరియు తెగులు మందులను పిచికారి చేస్తున్నారని గమనించడం జరిగిందన్నారు. రైతులు ఎం టి యు 13 18 రకం కోతకు వచ్చేటటువంటి వరి పంటలపై ఏ విధమైనటువంటి సస్యరక్షణ చర్యలు చేపట్టనవసరం లేదని అయితే ఈనిక దశలో ఉన్నటువంటి వరి పంట పైరు పై మాత్రమే సస్యరక్షణ చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రాపి కొనజోల్ 1ఎంఎల్/1 లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని కోత దశలో



ఉన్నటువంటి వారిపై పిచికారి చేసి డబ్బులు వృధా చేసుకోవద్దని రైతు సోదరులకు సూచించడం జరిగింది. అలాగే రైతులు అడిగినటువంటి సందేహాలను నివృత్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ భువనేశ్వరి, ప్రిన్సిపల్ సైంటిస్ట్ ,సహాయ వ్యవసాయ సంచాలకులు ఎంవి రమేష్, మండల వ్యవసాయ అధికారిని బి దేవి స్వరూప, రైతు నాయకులు, పెద్ద సంఖ్యలో రైతులు, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# వై టి రాజాకు ముళ్ళపూడి రేణుక నివాళులు.

అత్తిలి- నవంబర్ 15 (ప్రభాత వార్త):ప్రజల కోసం శ్రమను,సమయాన్ని, తన జీవితాన్నే అర్పించిన అరుదైన నాయకత్వం వైటి రాజా ప్రత్యేకత అని బిజెపి జాతీయ అధికార ప్రతినిధి ముళ్ళపూడి రేణుక అన్నారు. కోటి రాజా ఆరో వర్ధంతి సందర్భంగా ఆమె ఘనంగా నివాళులు అర్పించారు బాధలో ఉన్నవారిని ఆదుకోవడం, సమస్యలు చెప్పిన ప్రతి ఒక్కరినీ ఓదార్చడం, పరిష్కారం కనుగొనకుండా విడిచిపెట్టని మనుష్యతుఇవన్నీ ఆయన వ్యక్తిత్వానికి ప్రతీకలు అని పేర్కొన్నారు.స్వచ్ఛమైన హృదయం, నిజాయితీపై నిలిచిన రాజకీయ జీవితం, పదవి కోసం కాదు, ప్రజల కోసం పనిచేసిన సేవాభావం,తణుకు నియోజకవర్గ ప్రజలకు ఆయన అందించిన సేవలు మరువలేనివి. ప్రజల పట్ల ప్రేమ, పెద్దల పట్ల గౌరవం, యువతపై నమ్మకం ఇవన్నీ ఆయనను నాయకుడిగా కాకుండా మనవాడిగా నిలబెట్టాయన్నారు.ఇలాంటి మహానుభావుడి సేవలు, విలువలు, మానవతా ధోరణి ప్రతి ముందడుగుకూ మార్గదర్శక శక్తిగా నిలుస్తూనే ఉంటాయి అన్నారు.

## పని గంటల పెంపును వ్యతిరేకిస్తూ 17న జరిగే ధర్నాను జయప్రదం చెయ్యాలి

ప్రభాతవార్త జంగారెడ్డిగూడెం: జంగారెడ్డిగూడెం మార్కెట్ యార్డులో ఐ ఎఫ్ టు యు రాష్ట్ర కమిటీ ముద్రించిన ముద్రించిన కరపత్రాలను విడుదల చేయడం జరిగింది ఏలూరులో నవంబర్ 4వ తారీఖున జరిగిన ఐ ఎఫ్ టి యు రాష్ట్ర జనరల్ కౌన్సిల్ లో కార్మిక వర్గ డిమాండ్లతోటి ఈ నెల 17న అన్ని జిల్లా కేంద్రాలలో ధర్నాలు చేయాలని పిలుపునిచ్చింది ఈ సందర్భంగా ఐ ఎఫ్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు కెవి రమణ మాట్లాడుతూ కార్మిక వర్గం అనేక పోరాటాలు త్యాగాలతో సాధించుకున్న హక్కులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల హరిస్తున్నాయని విమర్శించారు ప్రపంచవ్యాప్తంగా పేరుగాంచిన ఎనిమిది గంటల పని పోరాటం మేడే పోరాట వీరుల స్ఫూర్తిగా నిలిచిందని అటువంటి ఎనిమిది గంటల పనిని రద్దు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం పదిగంటల పని విధానాన్ని తీసుకొచ్చిందని ఇది కార్మికు వర్గంపై పెను భారం చూపుతుందని ఆ జీవో నెంబర్ 23ని వెంటనే రద్దు చేయాలని అదే విధంగా కాంటాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులతో పాటు ఆఫ్కాస్ లో ఉన్న కార్మికుల ఉద్యోగులందర్నీ రెగ్యులర్ చేయాలని కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలని అంగన్వాడీ ఆశ వంటి స్కీం రంగాల వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కనీస వేతనం ఇరవైఅరువేలు తక్కువ కాకుండా జీతం ప్రకటించాలని ఎన్నికల ముందు హామీలు ఇచ్చిన భవన నిర్మాణ సంక్షేమ బోర్డుని వెంటనే పునరుద్ధరించాలని ఆటో మోటార్ హమాలీ రంగాలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి సంక్షేమ పథకాలు అమలు చేయాలని కార్పొరేట్లకు వివిధ సంస్థలకు విచ్చలవిడిగా ఇస్తున్న రాయితీలను ఉచిత భూములను కట్టపెట్టే విధానాలు ఆపు చేయాలని విశాఖ ఉక్కు ప్రైవేటు కరణ ఆపాలని తొలగించిన కాంట్రాక్ట్ కార్మికులు విధుల్లోకి తీసుకోవాలని ప్రజల అభివృద్ధి లక్ష్యంగా ఉపాధి కల్పన జరగాలని కార్మిక వర్గాలకు ప్రజలకు ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీ అమలు చేయాలని ప్రభుత్వం మెడికల్ కళాశాల ప్రైవేటు కర్ణ నిలుపుదల చేయాలని కర్నూలు బస్సు ప్రమాదంలో పలాస దేవాలయంలో ప్రమాదానికి ప్రభుత్వ బాధ్యత వహించి మృతులకు 25 లక్షల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్లతోటి జరుగు ఈ ధర్నాని కార్మిక వర్గం అందరూ విజయవంతం చేయాలని రమణ విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో ఇఫ్టూ నాయకులు గంపల వెంకటేష్ ముప్పిడి రాంబాబు దొండపాటి వెంకటేశ్వరరావు ఎడ్లపల్లి చిన్న శ్రీను పాల నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గ్రంథాలయ వారోత్సవాలు

ప్రభాతవార్త జంగారెడ్డిగూడెం : జంగారెడ్డిగూడెం చత్రపతి శివాజీ త్రి శతజయంతి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గ్రంథాలయ వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్ ఎన్ ప్రసాద్ బాబు అధ్యక్షత వహించారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఈ గ్రంథాలయ వారోత్సవాలను జరుపుకోవడం సముచితము అని గ్రంథాలయాలు నిజమైన స్నేహితులని పుస్తకాలను కొనుక్కో లేని విద్యార్థులు ఈ గ్రంథాలయాల ద్వారా ఎంతో విజ్ఞానాన్ని సంపాదించుకోగలరు అని మంచి పుస్తకం మంచి స్నేహితులతో సమానమని విద్యార్థులు తప్పనిసరిగా గ్రంథాలయాలకు వెళ్లి తమ మేధస్సును పెంచుకోవాలి అన్నారు ఈ సందర్భంగా గ్రంథాలయ పితామహుడైన అయ్యంకి వెంకట రమణయ్య ని అందరూ తప్పనిసరిగా గుర్తుంచుకోవాలని ఆంధ్రప్రదేశ్లో మొదటి గ్రంథాలయం విజయవాడలో వారే స్థాపించారు అని అన్నారు గ్రంథాలయాలకు వెళ్లడం ద్వారా విజ్ఞానంతో పాటు వినోదం చారిత్రక విషయాలపై అవగాహన పెరుగుతుంది అన్నారు ఈ కార్యక్రమంలో కళాశాల ఐక్యూఎసి కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్ మధు మాట్లాడుతూ గ్రంథాలయాల వల్ల విద్యార్థులకు ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని కేవలం పుస్తక పఠనం వలన మాత్రమే విద్యార్థులు తమ తెలివితేటలను పెంచుకోగలరు అని అన్నారు కళాశాల వైస్ ప్రిన్సిపల్ బి శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రంథాలయాలు విద్యార్థులకు నిజమైన ఆస్తి గా పరిగణించబడుతుంది అన్నారు విద్యార్థులు గ్రంథాలయాలకు తరచుగా వెళ్లడం వల్ల ఉపాధి అవకాశాలు సామాజిక అవగాహన రాజకీయ చైతన్యం కలుగుతాయి అన్నారు. కళాశాల గణిత శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ సిహెచ్ బద్రీనారాయణ మాట్లాడుతూ విద్యార్థులు గ్రంథాలయాలకు వెళ్ళటం ద్వారా సమకాలీన విషయాల పట్ల మంచి అవగాహన పెరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో కళాశాల బోధన బోధ నేతల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# సమాచార హక్కు చట్టం కింద సమాచారం అడిగి ఎనిమిది మాసాలు

## -ఎంపీటీసీ కృష్ణ - మండల పరిషత్ నిధులు వివరాలు చెప్పండి

చాట్రాయి, నవంబరు15, ప్రభాతవార్త : మండల పరిషత్తుకు వచ్చిన నిధులు ఖర్చుపెట్టిన వివరాలను ఇవ్వాలని ఈ ఏడాది మార్చి 20న సమాచార హక్కు చట్టం కింద చాట్రాయి ఎండిఓకు దరఖాస్తు చేసినప్పటికీ నేటికీ ఎవరు వివరాలు ఇవ్వలేదంటూ జనార్ధనవరం వై సి పి ఎంపీటీసీ పోతిరెడ్డిపల్లి కృష్ణ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల పరిషత్ వైసిపి ఆధ్వర్యంలో ఉండగా వైసిపి ఎంపీటీసీ కే వివరాలు చెప్పకపోవడం పై ఆయన మండిపడ్డారు. మండల పరిషత్ కు సంబంధించిన నిధులు గోల్ మాల్ అవుతున్నాయని అనవసరమైన వాటికి వేలాది రూపాయలు ఖర్చులు చూపిస్తున్నారని అందువల్లే వివరాల అడుగుతున్నట్టును అడుగుతున్నానని ఆయన తెలిపారు. ప్రభుత్వ నిబంధనలను ప్రకారం సమాచార హక్కు చట్టంలో దరఖాస్తు చేస్తే 15 రోజుల్లో సమాచారం అందించాల్సి ఉండగా ఎనిమిది మాసాలైనా కార్యాలయము నుండి ఎటువంటి సమాచారం అందలేదంటూ వాపోయారు.



ఎంపీటీసీగా తాను బాధ్యతలు చేపట్టిన నాటి నుండి నేటి వరకు మండల పరిషత్ కు వచ్చిన నిధులు వివరాలు తెలియటం లేదని కేవలం సంతకాలు మాత్రమే చేయించుకుంటున్నారని ఆయన ఆరోపించారు. మండల పరిషత్ సమావేశం ముందే తీర్మానాలు చూడకుండానే సభ్యులతో సంతకాలు చేయించుకునే సంస్కృతి చాట్రాయి మండల పరిషత్ లో ఉందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల పరిషత్ కి వచ్చిన నిధులు ఎంపీటీసీ సభ్యులకు తెలియాల్సి ఉండగా ఏమవుతున్నాయని ఆయన ప్రశ్నించారు. కనీసం వివరాలు అడిగిన సభ్యుడికే ఇవ్వకపోవడంపై ఆయన ధ్వజమెత్తారు. 2021 వ సంవత్సరం నుండి ఇప్పటివరకు మండల పరిషత్ కు ఎన్ని నిధులు వచ్చినాయి వాటిని ఏ గ్రామాలకు కేటాయించారు ఆ పనులు ఎవరు చేశారు సమగ్రంగా నివేదిక ఇవ్వాలని ఆయన తెలిపారు. దీనిపై ఉన్నతాధికారులకు అప్పీలు చేయాలని నిర్ణయించినట్లు ఆయన స్పష్టం చేశారు.

# డిప్యూటీ ఎంపీడీవో గా సత్యనారాయణ

అత్తిలి- నవంబర్ 15 (ప్రభాత వార్త): అత్తిలి మండల డిప్యూటీ ఎంపీడీఓ గా జి.వి.వి.సత్యనారాయణ బాధ్యతలు స్వీకరించారు.ఉంద్రాజవరం మండలం చివటంలో గ్రేడ్-1 పంచాయతీ కార్యదర్శి గా విధులు నిర్వహిస్తూ పదోన్నతి పై అత్తిలి మండలం వచ్చినట్లు తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు నూతన డి ఎంపిడిఓ కు స్వాగతం పలికారు.అనంతరం పంచాయతీ కార్యదర్శుల తో సమావేశం నిర్వహించారు విధులలో పారదర్శకంగా పనిచేయాలన్నారు. గ్రామాలలో పారిశుద్ధ్య పనులపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచి అంటువ్యాధులు



ప్రబలకుండా దోమల నివారణకై బ్లీచింగ్ పౌడర్, ఫాగింగ్ చేయిస్తూ చర్యలు చేపట్టాలన్నారు. కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి లు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# బిర్సా ముండా జయంతి

అత్తిలి- నవంబర్ 15 ( ప్రభాత వార్త): గిరిజన పోరాటయోధుడు బిర్సా ముండా జయంతి సందర్భంగా అత్తిలి మండలం కేఎస్ గట్టు గ్రామంలో బీజేపీ ఆధ్వర్యంలో బిర్సా ముండా కి నివాళులు అర్పించారు. జిల్లా బీజేపీ అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవి, అత్తిలి మండల బిజెపి అధ్యక్షుడు మామిడిశెట్టి నాగబాబు, తోట త్రిమూర్తులు, జనరల్ సెక్రెటరీ



రామిశెట్టి అయ్యప్ప, బండి సోమేంద్ర, చింతపల్లి తాతారావు, లంకలపల్లి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన పోరాట యోధుడు బిర్లా

ఆగిరిపల్లి నవంబర్ 15 ప్రభాతవార్త ఆగిరిపల్లి మండలం వడ్లమాను గ్రామం లో బిజెపి మండల అధ్యక్షుడు సంగా రంగారావు ఆధ్వర్యం లో బిర్లామండా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఈ కార్యక్రమంలోముఖ్య అతిథిగా పాల్గొన్న మాగంటి వాసు మాస్టర్ మాట్లాడుతూ,గిరిజన సమాజానికి చెందిన పోరాట యోధుడు బిర్సా ముండా 1876 నవంబరు 15 జార?ండ్ లోనే ఉలిహాట్ గ్రామంలో ఆయన జన్మించారు.కేవలం 25 ఏళ్ల వయసులోనే బ్రిటిష్ వారి వ్యతిరేక పోరాటంలో తుది శ్వాస విడిచారు.ఆయన గిరిజన తిరుగుబాటు, లేవదీశారు.ఆయనకు "జన జాతీయ గౌరవ దివాస్"ప్రకటించడం ద్వారా గిరిజన పోరాటం మరియు పోరాటయోధుడు బిర్సా ముండా వారసత్వాన్ని పునరుద్దించింది అని అన్నారు.ఈ కార్యక్రమంలో



మాజీ మండల అధ్యక్షుడుకొవ్వలి బాబురావు ,మండల ప్రధాన కార్యదర్శి జలసూత్రం శేషగిరిరావు గారు, రెడ్డి రామారావు , మీడియా కన్వీనర్ మట్ట సూరిబాబు,సత్తినపల్లి రామయ్యా, జలసూత్రం శ్రీనివాసరావు,జలసూత్రం శంకరావు, జలసూత్రం జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్యం ప్రతి ఒక్కరి బాధ్యత

## - మండల స్పెషల్ ఆఫీసర్ వెంకటరత్నం

చాట్రాయి,నవంబర్15, ప్రభాతవార్త : పారిశుధ్యంపై ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకుంటే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని చాట్రాయి మండల స్పెషల్ ఆఫీసర్ వెంకటరత్నం అన్నారు. మండలంలోని కొత్తగూడెం గ్రామంలో పారిశుధ్య పనులను మండల పరిషత్ అభివృద్ధి అధికారి సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి నాగరాజు లతో కలిసి పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పరిశుభ్రంగా ఉంటే రోగాలు బారిన పడకుండా ఉండేందుకు అవకాశాలు ఉన్నాయని అన్నారు. పారిశుధ్యం పై దృష్టి సారిస్తే దోమలను నివారించ వచ్చు అని తద్వారా దోమల ద్వారా సంక్రమించే వ్యాధుల నుండి బయటపడే అవకాశాలు ఉన్నాయని చెప్పారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులతో పారిశుధ్యం పై ప్రతిజ్ఞ చేయించారు. ఈ



కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు సుబ్రహ్మణ్యం, పాఠశాల ఉపాధ్యాయులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పురపాలక సంఘంలో స్వర్ణాంధ్ర స్వేచ్ఛాంధ్ర కార్యక్రమం

ప్రభాతవార్త జంగారెడ్డిగూడెం : జంగారెడ్డిగూడెం పురపాలక సంఘంలో శనివారం ఉదయం 10.00 గంటలకు ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు మూడొవ శనివారము స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర లో భాగంగా "వ్యక్తి గత మరియు సామాజిక పరిశుభ్రత" పై చైర్ పర్సన్ బత్తిన లక్ష్మీ అవగాహన కార్యక్రము నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమములో పరిశుభ్రత అంటే ధూళి, మురికి, సూక్ష్మజీవులు లేకుండా శుభ్రంగా ఉండటం. ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి మరియు వ్యాధులు రాకుండా నివారించడానికి సహాయపడే వ్యక్తిగత మరియు పరిసరాల శుభ్రత అలవాట్లను గురించి, చేతులు కడుక్కోవడం, స్నానం చేయడం, పరిశుభ్రమైన బట్టలు ధరించడం మరియు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం వంటివి పరిశుభ్రతలో



ప్రజలు ఆరోగ్యముగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమములో కమిషనర్ .వెంకట రమణ , కౌన్సిలర్ చిటికెల అచ్యుత రామయ్య , మున్సిపల్, సచివాలయ సిబ్బంది మరియు మెప్మా సిబ్బంది అందరూ పాల్గొన్నారు.

# కృష్ణారావు పాలెం లో 104 సేవలు

చాట్రాయి,నవంబర్15, ప్రభాతవార్త :చాట్రాయి మండలం, కృష్ణారావు పాలెం గ్రామంలో శనివారం 104 క్యాంపు నిర్వహించారు. గ్రామస్తులకు వివిధ రకాల పరీక్షలు చేసి నెలవారి మందులను చనుబండ వైద్యాధికారి డాక్టర్ బి. దుర్గాప్రసాద్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఎన్సీడీసీ 4.0 సర్వే కొనసాగుతోందని ఇందులో బీపీ, షుగర్ తో పాటు మూడు రకాల కాన్సర్లకు కూడా స్క్రీనింగ్ చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఈ నెల 17 నుండి కుష్ఠ సర్వే ప్రారంభం కానున్నట్లు అయన తెలిపారు. ఎవరికైనా జ్వరం, దగ్గు, జలుబు, ఒళ్ళు నొప్పులు, తలనొప్పి, తలతిరుగుడు, వాంతులు, గుండె దడ వంటి లక్షణాలు ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలని తెలిపారు. ఇంటి చుట్టూ నీరు నిల్వ ఉండకుండా చూసుకోవడం ద్వారా దోమల



ప్రబలాన్ని తగ్గించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో కృష్ణారావు పాలెం ఎంపీటీసీ చింతగుంట్ల వెంకటేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఇంటి పరిశుభ్రతను పాటించి, దోమలు పెరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ శాంతి, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్ కృష్ణకుమారి, గ్రామ ప్రజలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# సంక్రాంతి నాటికి చింతలపూడి నియోజవర్గంలో రహదారుల పనులు పూర్తి చేయాలి

చింతలపూడి.. ప్రభాత వార్త: సంక్రాంతి నాటికి రహదారుల పనులన్నీ పూర్తి చేసి ప్రజల వినియోగానికి అందుబాటులోకి తేవాలని చింతలపూడి శాసనసభ్యులు రోషన్ కుమార్ ఆర్ అండ్ బి ఉన్నత అధికారులను కోరారు. శనివారం ఏలూరు ఆర్ అండ్ బి సర్కిల్ కార్యాలయంలో అధికారులు మరియు కాంట్రాక్టర్లతో సమీక్ష నిర్వహించారు రోడ్ల మరమ్మతులకు నిధులు మంజూరై నప్పటికీ ,పనులలో జాప్యం చేయడం పట్ల ఒకింత అసహనాన్ని వ్యక్తం చేశారు. ఏలూరు జంగారెడ్డిగూడెం రహదారి ఆరు కిలోమీటర్ల మేర 10:30 కోట్ల వ్యయంతో నిర్మించనున్నట్లు రోషన్ కుమార్ తెలిపారు. సోమవారం నుండి రోడ్డు పనులు ప్రారంభిస్తామని ఆదివారం భూమి పూజ చేస్తామని రోషన్ కుమార్ పేర్కొన్నారు. ఆడమిల్లి వంతెన డైవర్షన్ పనులు 20 లక్షలతో ప్రారంభించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. చింతలపూడి రావికంపాడు రోడ్డు ఆరు కోట్ల వ్యయంతో నిర్మించ నున్నారని వారం రోజులలో పనులు ప్రారంభించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.చింతలపూడి-ఏలూరు, చింతలపూడి మేడిశెట్టి వారి పాలెం రోడ్ల అభివృద్ధికి 4.14 కోట్లు మంజూరు చేయడం జరిగిందని టెండర్ల ప్రక్రియ పూర్తికాగానే పనులు ప్రారంభించ బడతాయన్నారు. చింతలపూడి కామవరపుకోట రోడ్డు 1.8 కోట్ల వ్యయంతో



మరమ్మతులు చేస్తున్నట్టు ఎమ్మెల్యే రోషన్ కుమార్ తెలిపారు.రంగాపురం- తడికలపూడి, రంగాపురం బిజిలకరగూడెం రోడ్ల అభివృద్ధికి రెండు కోట్ల 90 లక్షలు తో ప్రతిపాదన పంపామన్నారు. చింతలపూడి పట్టణంలో మరియు ధర్మాజీగూడెంలో సీసీ రోడ్ల నిర్మాణానికి నాలుగు కోట్లతో ప్రతిపాదన పొందామన్నారు. నియోజవర్గంలో అన్ని ముఖ్య రహదారులు సంక్రాంతి నాటికి పూర్తి చేసే దిశగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అధికారులను ఆదేశించారు

వార్త
విలేకరులు కావలెను
వార్త తెలుగుదిన పత్రిక నందు పని చేయుటకు ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాలకు సంబంధించి వివిధ మండల కేంద్రాలలో పని చేయుటకు విలేకరులు కావలెను.
ఏలూరు జిల్లా... జంగారెడ్డిగూడెం, జంగారెడ్డిగూడెం రూరల్, ఏలూరు, ద్వారకాతిరుమల, కామవరపుకోట, టి.నర్సాపురం, దెందులూరు, పెదవేగి, పోలవరం,కొయ్యలగూడెం
పశ్చిమ గోదావరి జిల్లా... ఆకివీడు, గణపవరం, నిడమర్రు, ఆచంట, పాలకొల్లు, వీరవాసరం, యలమంచిలి, పెనుగొండ
ఆసక్తి గల అభ్యర్థులు ఈ క్రింది ఫోన్ నెంబరుకు సంప్రదించవలెను.
ఫోన్:9704502377

# ధాన్యం కొనుగోలుకు

## 8లక్షల 50 వేల గోనె సంచులు.



అత్తిలి- నవంబర్ 15 (ప్రభాతవార్త): అత్తిలి మండలం కొమ్మర రైతు సేవా కేంద్రాన్ని తాసిల్దార్ దశి క వంశీ తనిఖీ చేశారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేయడం కోసం 8 లక్షల 50వేలు గోనె సంచులు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. సేవా కేంద్రం నిర్వాహకులు రికార్డు నిర్వహించి రైతులకే గోనె సంచలు అందజేయాలని ఆదేశించారు.

# పెనుమత్స అప్పలరాజు మరణం

## వామ పక్ష ఉద్యమాలకు తీరని లోటు



ప్రభాతవార్త జంగారెడ్డిగూడెం : జంగారెడ్డిగూడెం పట్నానికి చెందిన ఎం సిపిఐ యు మాజీ జిల్లా కార్యదర్శి పెనుమత్స అప్పలరాజు ఉదయం ఎనిమిది గంటలకు మృతి చెందారు ఆయన భౌతికకాయాన్ని వామ పక్ష పార్టీ నాయకులు సిపిఐ నాయకులు జంపన రమణ రాజు సిపిఎం నాయకులు సూర్యారావు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు కె.వి రమణ గుడిసె వాసుల సంఘం నాయకులు వంగా గోపి సిఐటియు నాయకులు ఎస్.కె సుభాషిని ప్రగతిశీల మహిళా సంఘం పిఓడబ్ల్యు నాయకులు కె రామలక్ష్మి లు భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జంగారెడ్డిగూడెం ఏరియా ప్రాంతంలో వామపక్ష ఐక్య కార్యచరణ కమిటీ ఉద్యమాలలో అప్పలరాజు చాలా చురుకైన పాత్ర వహించే వారిని నిస్వార్థంగా ప్రజా సేవ చేస్తూ చివరి కంటూ నిలబడ్డారని అటువంటి వారిని కోల్పోవడం బాధాకరమని అన్నారు ఆయన కుటుంబానికి సంతాపం తెలియజేసి జోహార్లు అర్పించారు

# యద్దనపూడి చిరస్మరణీయుడు



తాడేపల్లిగూడెం, ప్రభాతవార్త : సమాజ సేవకునిగా ,జర్నలిస్టుగా ప్రజల అభిమానాన్ని పొందిన పొందిన స్వర్గీయ యద్దనపూడి సూర్యనారాయణమూర్తి చిరస్మరణీయుడని తాడేపల్లిగూడెం ప్రథమ శ్రేణి గ్రంథాలయ అధికారి వి. శ్రీనివాసరావు అన్నారు. శనివారం స్థానిక శాఖా గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా జర్నలిస్ట్ యద్దనపూడి సూర్యనారాయణమూర్తి 97వ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా సిటీ కేబుల్ వీడియో గ్రాఫర్ శీలి రాజు, జర్నలిస్ట్ కే. శ్రీనివాసు కు పురస్కార సన్మానం చేశారు. సభకు అధ్యక్షత వహించిన గ్రంథాలయ శాఖ అధికారి .శ్రీనివాసరావు మాట్లాడుతూ సూర్యనారాయణ మూర్తి సమాజానికి చేసిన సేవలు మరువలేనివని అన్నారు. సీనియర్ జర్నలిస్ట్ గంగాధర్ రావు,ఏపీ యు డబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళి, సీనియర్ జర్నలిస్ట్ చిక్కాల రామకృష్ణ, ఏపీయూడబ్ల్యూజే కార్యదర్శి గజపతి ప్రసాద్, విలేకరి యద్దనపూడి సుబ్బారావు, రామరాజు, కే.మోషేబాబు మాట్లాడారు. శీలి రాజు, సాక్షి సీనియర్ జర్నలిస్ట్ కే. శ్రీనివాసరావు పురస్కార గ్రహీతలకు శాలువా పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టణానికి చెందిన ప్రముఖులు, జర్నలిస్టులు, యద్దనపూడి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# విద్యార్థులు వినూత్న ఆలోచనలపై దృష్టి పెట్టాలి



తాడేపల్లిగూడెం, ప్రభాతవార్త: విద్యార్థులు వినూత్న ఆలోచనలపై దృష్టి పెడితే కొత్త కొత్త ఆవిష్కరణలు రూపుదిద్దుకుంటాయని హైదరాబాద్ ఐఐటి కెమికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి, ప్రొఫెసర్, డాక్టర్ చంద్రశేఖర్ శర్మ సూచించారు. నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆంధ్రప్రదేశ్ (ఏపీ నిట్)లోని కెమికల్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ఫ్రమ్ ఎర్త్ టు మార్స్ పైనీరింగ్ మెటల్ సీవోటు బ్యాటరీ సొల్యూషన్స్ ఫర్ సస్టైనబుల్ ఫ్యూచర్ అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథి ప్రొఫెసర్ చంద్రశేఖర్ శర్మ మాట్లాడుతూ బ్యాటరీలు విద్యుత్తును రసాయన రూపంలో నిల్వ చేసుకుని, అవసరమైనప్పుడు విద్యుత్ శక్తిగా మార్చుకుంటాయని తెలిపారు. ప్రస్తుతం వినియోగిస్తున్న లిథియం అయాన్ బ్యాటరీకి ప్రత్యామ్నాయంగా మెటల్ సీవోటు బ్యాటరీలపై విస్తృత పరిశోధనలు చేస్తున్నామని చెప్పారు. విద్యార్థులు ఆలోచనలకు పదును పెడితే ఎన్నో అద్భుతాలను సృష్టించవచ్చని, ఆ దిశగా కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం రిజిస్ట్రార్ పి.దినేష్ శంకర్ రెడ్డి, కెమికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ వినోత్ కుమార్ రాజా కలిసి చంద్రశేఖర్ శర్మను శాలువా, జ్ఞాపిక, పుష్పగుచ్ఛంతో ప్రత్యేకంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డీన్ రీసెర్చ్ అండ్ కన్సల్టెన్సీ డాక్టర్ జి.రవికిరణ్ శాస్త్రి, ఆచార్యులు డాక్టర్ సురేంద్ర, డాక్టర్ సుదర్శన దీప తదితరులు పాల్గొన్నారు.

వార్త, తాడేపల్లిగూడెం, ఆదివారం 16, నవంబరు 2025

# రాష్ట్రవ్యాప్తంగా 'సర్'

## సిఇఒ సుదర్శన్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, నవంబరు 15:** రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి శనివారం తెలంగాణలోని అన్ని ఇఆర్‌ఒలు, ఏఆర్‌ఒలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమం పురోగతి, అలాగే పెండింగ్ లో ఉన్న ఎన్నికల సంబంధిత అంశాలను ఆయన సమీక్షించారు.ఓటర్ జాబితా నవీకరణ, క్లెయిమ్‌లు–అభ్యంతరాల పరిష్కారం, ఫీల్డ్ ధృవీకరణ, డేటా ఎంట్రీ ఖచ్చితత్వం వంటి ముఖ్య అంశాలపై సీఈఓ అధికారులు నివేదికలు సమర్పించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలను కట్టుబడి అమలు చేయాలని, ప్రతి దశలోనూ ఖచ్చితత్వం, జాగ్రత్త, సమయపాలన పాటించా ల్సిందే అని ఆయన సూచించారు.ఎస్ఐఆర్‌కు సంబంధించిన పెండింగ్ పనులను వేగంగా పూర్తి చేసి, ఓటర్ జాబితా నాణ్యతను మరింత మెరుగుపర్చే దిశగా శ్రద్ధగా పనిచేయాలని సీఈఓ ఆదేశించారు. ఖచ్చితమైన, లోపరహిత ఓటర్ జాబితా ఎన్నికల నిర్వహణకు అత్యంత కీలకమని ఆయన పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డిప్యూటీ సిఇఒ హరిసింగ్, ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# రూ.2,100 కోట్ల రుణానికి సర్కార్ ఇండెంట్

**హైదరాబాద్, నవంబరు 15, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం మరో 2,100 కోట్ల రూపాయల మేర రుణాన్ని సేకరించేందుకు రిజర్వ్ బ్యాంక్‌కు ఇండెంట్ పెట్టింది. ఇందుకు ప్రభుత్వ సెక్యూరిటీ బాండ్లను తనఖా పెట్టనున్నట్లు రాష్ట్ర ఆర్థిక శాఖ ఈ ప్రతిపాదనల్లో పేర్కొంది. ఈ మొత్తాన్ని ఈ నెల 18వ తేదీన రిజర్వ్ బ్యాంక్ బహిరంగ మార్కెట్‌లో నిర్వహించే ఈ వేలం ద్వారా తీసుకుంటామని వెల్లడించింది. ఈ ప్రభుత్వ సెక్యూరిటీ బాండ్లలో 26 ఏండ్ల కాలపరిమితితో 1,100 కోట్ల రూపాయలు, 27 ఏండ్ల కాలపరిమితితో మరో 1,000 కోట్ల రూపాయలు తీసుకుంటామని రాష్ట్ర ఆర్థిక శాఖ తెలియజేసినట్టు ఆర్బీఐ ఓ ప్రకటనలో వెల్లడించింది. కాగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2025–26 వార్షిక అంచనా బడ్జెట్‌లో పేర్కొన్న రుణ సమీకరణ లక్ష్యం 54,009 కోట్ల రూపాయలు కాగా, ఇందులో ఈ 8 నెలల కాలానికే 98 శాతం మేర సమకూర్చుకుంది. ఈ లెక్కన ఇప్పటికే దాదాపు 53 వేల కోట్ల రూపాయల మేర రుణాలు తెచ్చిన రాష్ట్ర ప్రభుత్వం తాజాగా మరో 2,100 కోట్ల రూపాయలు అప్పు కోసం రిజర్వు బ్యాంక్‌కు ఇండెంట్ పెట్టింది.

# హరీశ్‌రావు కోసమే త్రిబుల్‌ఆర్‌లో మార్పులు

### కృష్ణార్జునులు ఎవరో హరీశ్-కెటిఆర్ తేల్చుకోవాలి

### బినామీల పేరుతో హరీశ్ వ్యాపారాలు

### కెసిఆర్ కళ్లు కప్పి ఇద్దరు ఎన్నో అరాచకాలు చేశారు : కవిత ధ్వజం



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న జాగృతి అధ్యక్షురాలు కవిత

**మెదక్ ప్రభాతవార్త, ప్రతినిధి:** జిల్లాల్లో హరీశ్‌రావు భూములని కాపాడుకోవడానికే పేద రైతులకు అన్యాయం చేస్తూ త్రిబుల్‌ఆర్‌లో మార్పులు చేశారని జాగృతి అధ్యక్షురాలు కవిత విమర్శించారు. జాగృతి జనం బాట కార్య క్రమంలో భాగంగా ఆమె శనివారం మెదక్ జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హరీశ్‌రావు తన స్వార్థ రాజకీయం కోసం బీఆర్ ఎస్ పార్టీ ని భ్రష్టు పట్టించారని మండిపడ్డారు. పెద్ద పెద్ద నేతలు ఉన్న మెదక్ జిల్లా వెనుకబాటుకు హరీశ్‌రావు కారణం అన్నారు. బినామీల పేరుతో అనేక వ్యాపారాలు చేశారని చివరకు హాస్టళ్లకు సరఫరా చేసే పాల సైతం వదలకుండా పాల వ్యాపారులకు అన్యాయం చేశార న్నారు. ఉద్యోగాల పేరుతో డబ్బులు వసూలు చేసిన పద్మా దేవేందర్‌రెడ్డిలను కాపాడింది హరీశ్‌రావు కాదా అని ఆమె ప్రశ్నించారు. ఎన్నో సందర్భాల్లో పార్టీ బలపరిచిన అభ్యర్థులు ఓడిపోయేలా హరీశ్ కుట్రలు చేశారన్నారు. రామన్న సోషల్ మీడియా వదిలి జనంలోకి రా....రామన్న సోషల్ మీడియా వదిలి జనం లోకి రావాలి అని కవిత హితవు పలికారు. ఒక్క సభ పెట్టగానే ఏదో సాధించినట్టు కార్టూన్‌లు వేయించుకోవడం తప్ప చేసింది ఏం లేదన్నారు. హరీశ్‌రావు కేటీఆర్‌లు కెసిఆర్ కళ్లు కప్పి రాష్ట్రంలో ఎన్నో అరాచకాలు చేశారన్నారు. కెసిఆర్ సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నారని త్వరలోనే ఆయన బయటకు వస్తారని అప్పుడు చాలా మార్పులు చోటు చేసుకుంటాయన్నారు. వరద బాధితులకు ప్రభుత్వం అండగా నిలవాలి: మెదక్ జిల్లా ధూప్‌సింగ్ తండాలో వరద బాధితులను పరామర్శించిన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఇటీవల పోటెత్తిన వరదలతో దెబ్బతిన్న కల్వర్టు పరిశీలించారు. బ్రిడ్జి నిర్మాణ పనుల ఆలస్యంపై ఆరా.. వరదలతో వాటిల్లిన నష్టం గురించి స్థానికులను అడిగి వివరాలు తెలుసుకొన్నారు. వరద లతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

# నలుగురు నకిలీ పోలీసుల అరెస్టు

### 11 తులాల బంగారం చైన్లు, అరకేజీ వెండి, రెండు కార్లు, పదివేల నగదు స్వాధీనం

**సుల్తానాబాద్, ప్రభాతవార్త:** నలుగురు నకిలీ పోలీసులమని చెప్పి దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తులను శనివారం రాత్రి అరెస్టు చేసినట్లు స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో డీసీపీ కరుణాకర్ విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. ఈనెల 10న మండలంలోని గర్రెపల్లి గ్రామం లోని సుంకరి లక్ష్మి ఇంట్లో ఉదయం ముగ్గురు వ్యక్తులు వచ్చి పోలీసులమని చెప్పి తలుపులు తీయమనగా లక్ష్మి తన కొడుకును లేపి తలుపులు తీయగా మీ ఇంట్లో దొంగ నోట్లు ఉన్నాయని మాకు సమాచారం అందిందని కరీంనగర్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ నుండి వచ్చామని ఇంట్లో సోదాలు జరిపి పదివేల నగదు, బంగారము తీసుకెళ్లి కరీంనగర్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు వచ్చి వివరాలు తెలుపాలని వెళ్లిపోయారని, వెంటనే మేము కరీంనగర్ పోలీస్ స్టేషన్కు వెళ్లి కనుక్కుంటే నకిలీ పోలీసులని తెలియడంతో సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ లో లక్ష్మి ఫిర్యాదు చేయగా డీసీపీ కరుణాకర్ ఆదేశాల మేరకు సీఐ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఎస్సైలు శ్రావణ్ కుమార్, సనత్, వెంకటేష్ పోలీస్ సిబ్బందితో కలిసి టీం ఏర్పడి రెక్కీ నిర్వహించి గాలింపు చేపట్టగా నలుగురు నిందితులు నాగుల కుమారస్వామి రేగడి మద్దికుంట, తిప్పరి రవీందర్ ఉప్పల్ ఘట్కేసర్, పురుషోత్తమ నాగరాజు సుల్తానాబాద్ శాస్త్రి నగర్, పోపరి శ్యామ్ రావు ఆరేపల్లి కాల్వ శ్రీరాంపూర్ మండలం కు చెందిన నలుగురు నిందితులు దొంగతనాలకు ఉపయోగించిన కార్లలో వెళుతుండగా సుల్తానాబాద్ మండలంలోని కాట్నేపల్లిలో పట్టుకున్నట్లు డీసీపీ కరుణాకర్ తెలిపారు. నిందితుల నుండి అరకేజీ వెండి, 11 గ్రాముల బంగారు చైన్లు, బ్లాక్ పూసలు, గుండ్ల రింగ్ చైన్లు, బిస్కెట్ గోల్డ్, , వ్యాగోనర్ కారు, జైలో కారు, పోలీస్ షర్టు, టీవీఎస్ ఎక్సెల్ మోపెడు ఫేక్ నంబర్‌ప్లేట్‌లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితు లను పట్టుకోవడంలో కృషి చేసిన ఎస్ఐలకు, హెడ్ కానిస్టేబుల్ మహేందర్, పోలీసులు రమేష్,

# సినీ పైరసీ కేటుగాడు ఐ బొమ్మ ఇమ్మడి రవి పట్టివేత

### ఫ్రాన్స్ నుంచి హైదరాబాద్‌కు రాగానే అరెస్టు

### భారీగా హార్డ్‌డిస్క్‌లు, కంప్యూటర్లు, ఇతర ఉపకరణాలు జప్తు

**హైదరాబాద్, నవంబరు 15, ప్రభాతవార్త:** తెలుగు, హిందీతో పాటు అనేక భాషల సినిమాలను, ఓటిటి కంటెంట్లను విడుదలకు ముందే పైరసీ సి డిలను తయారు చేసి మార్కెట్లో విడుదల చేస్తూ సినీ రంగానికి వేల కోట్ల రూపాయల నష్టం కలిగిస్తున్న ఘరానా కేటుగాడు ఐ బొమ్మ వెబ్‌సైట్ ని ర్వాహకుడు ఇమ్మడి రవి అలియాస్ రవి కుమార్‌ను హైదరాబాద్ సైబర్ క్రైం పోలీసులు ఎట్టకేలకు అరెస్టు చేశారు. కరేబియన్ దీవుల్లో వుంటూ కొన్ని నెలలుగా తనను దమ్ముంటే పట్టుకోవాలని పోలీసులకు సవాల్ విసిరిన ఇతగాడు శుక్రవారం రాత్రి ఫ్రాన్స్ నుంచి హైదరాబాద్‌కు వచ్చిన తరువా త కూకట్ పల్లిలో తన స్నేహితుడి ఇంట్లో వుండగా పక్కా సమాచారం అందుకున్న సైబర్ క్రైం పోలీసులు దాడిచేసి పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఇతని వద్ద నుంచి భారీగా నగదుతోపాటు పెద్ద మొత్తంలో హార్డ్ డిస్క్‌లు, సినిమాలను పైరసీ చేసేందుకు వాడే కంప్యూటర్లు, ఇతర ఉపకరణాలను జప్తు చేశారు. నిందితు డిని కోర్టు అను మతితో రహస్య ప్రాంతంలో విచారిస్తున్నట్లు సమాచారం.వైజాగ్‌కు చెందిన ఇమ్మడి రవి కొన్నేళ్లుగా దేశ వ్యాప్తంగా అనేక భాషల సినిమాలను, ఓటిటి కంటెంట్లను ముందుగానే తస్కరించి వాటిని పైరసీ చేస్తూ మార్కెట్లో విడుదల చేస్తుండడం తెలిసిందే. ఐ బొమ్మ వెబ్‌సైట్ నుంచి ఇదంతా జరుగుతుందని గ్రహించిన తెలుగు సినీ పరిశ్రమకు చెందిన పెద్దలు దీనిపై ఇటీవల పోలీసు కమిషనర్‌ను కలిసి ఫిర్యాదు చేయడం విదితమే. అనేక భాషల సినిమాలు ఈ పైరసీ వల్ల నష్ట పోతుండడంతో ని ర్మాతలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై ఫిర్యాదు అందిన వెంటనే కేసు నమోదు చేసిన సైబర్ క్రైం పోలీసులు పైరసీ కేడుగాడి కోసం గాలించగా అతగాడి పేరు ఇమ్మడి రవి అని వెలుగు చూసింది. అతని కోసం ఆరా తీస్తుండగా అతనే పోలీసులకు సవాల్ విసిరాడు. తనను దమ్ముంటే పట్టుకోవాలని, తన జోలికి రావద్దని, తన వద్ద వున్న ఒకవేళ వస్తే అనేక మంది ప్రముఖులకు సంబంధించిన రహస్య పత్రాలు, వివరాలు సోషల్ మీడియాలో పెడతానని, ఇందులో సినీ పెద్దల బాగోతాలు కూడా వున్నాయని ఐ బొమ్మ నిర్వాహకుడు బెదిరించాడు. దీనిపై మరింత లోతుగా ఆరా తీసిన పోలీసులకు ఇతగాడు కరేబియన్ దీవుల్లో వుంటూ ఆన్‌లైన్ ద్వారా ఈ గోల్‌మాల్ నడుపుతున్నట్లు, ఈ క్రమంలో కోట్లాది రూపాయలు సంపాదించినట్లు గుర్తించారు. అయితే ఇతను ఒక్కడే ఇదంతా చేస్తున్నాడా...? లేదా ఇతని వెనుక ఇంకా ఎవరైనా వున్నారా...? అనే దాని గురించి పోలీసులు ఆరా తీస్తుండగా రవికి తన భార్యతో గొడవలున్నట్లు తేలింది. ఈ క్రమంలో ఆమెను విచారించగా ఇది నిజమని తేలింది. తన భర్త తన ను కూడా మోసం చేశాడని ఆమె చెప్పడంతో రవికి సంబంధించిన సమాచారం కోసం పోలీసులు ఆమెతో టచ్‌లో వున్నారు. ఈ క్రమంలో తన భా ర్యతో వున్న విబేధాలను పరిష్కరించుకునేందుకు శుక్రవారం రాత్రి రవి హైదరాబాద్‌కు రాగా దీనిపై ఆమె పోలీసులకు సమాచారం అందించింది. దీంతో పోలీసులు పక్కాగా వ్యవహరించి అతన్ని ట్రాక్ చేశారు. హైదరాబాద్ రాగానే నేరుగా కూకట్‌పల్లిలోని తన స్నేహితుడి ఇంట్లో దిగాడు. ఈ విషయమై సమాచారం అందగానే అర్ధరాత్రి సమయంలో సైబర్ క్రైం పోలీసులు స్థానిక పోలీసులతో కలిసి దాడులు చేశారు. ఈ సమయంలో రవితో పాటు అతని స్నేహితుడు కూడా ఇంట్లో వుండగా ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు.



పోలీసులు అరెస్టు చేసిన ఐ బొమ్మ వెబ్‌సైట్ నిర్వాహకుడు ఇమ్మడి రవి

# హైకోర్టు వెబ్‌సైట్‌ను హ్యాక్ చేసిన సైబర్ నేరగాళ్లు

### ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన

**హైదరాబాద్, నవంబరు 15, ప్రభాతవార్త:** తెలంగాణ హైకోర్టు వెబ్‌సైట్‌ను సైబర్ నేరగాళ్లు హ్యాక్ చేశారు. ఈ నెల 11వ తేదీన జరిగిన ఈ ఘటన ఆలస్యంగా శనివారం నాడు వెలుగులోకి వచ్చింది. ఈ ఘటన తరువాత వెంటనే రంగంలో దిగిన సైబర్ క్రైం పోలీసులు, సైబర్ నిపుణులు, ఐటి బృందం అధికారులు వెబ్‌సైట్‌ను సాధారణ పరిస్థితికి తేవడంలో సఫలమవడంతో హైకోర్టులో రోజువారి కార్యకలాపాలు సాఫీగా సాగుతున్నాయి. సైబర్ నేరగాళ్ల బరితెగింపు పెరిగిపోయాయి. రాష్ట్ర హైకోర్టు వెబ్‌సైట్‌ను హ్యాక్ చేసి కొన్ని గంటల పాటు కోర్టు కార్యకలాపాలకు ఆటంకం కలిగిం చారు. ఈ నెల 11వ తేదీన ఉదయం వేళ హైకోర్టు వెబ్ సైట్‌ను ఓపెన్ చేసిన అధికారులు అదులోని పిడిఎఫ్ ఫైళ్లను తనిఖీ చేస్తుండగా వాటికి బదు లు బెట్టింగ్ యాప్‌లు, గేమింగ్ యాప్‌లు దర్శనమిచ్చాయి. బిడిజి స్లాట్ అనే బెట్టింగ్ సైట్‌తో పాటు మరో రెండు బెట్టింగ్ సైట్‌లు, గేమింగ్ యాప్ లు రావడంతో హైకోర్టు రిజిస్ట్రార్ వెంటనే సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై వెంటనే రంగంలో దిగిన సైబర్ క్రైం పోలీసులు, సైబర్ నిపుణులు, ఐటి బృందంతో కలిసి హైకోర్టు రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లి పరిస్థితులను సమీక్షించారు. రెండు గంటల తరువాత వెబ్‌సైట్‌ను సైబర్ నిపుణులు సాధారణ పరిస్థితికి తీసుకు రాగలిగారు. కాగా హైకోర్టు వెబ్‌సైట్ హ్యాకింగ్‌పై సైబర్ క్రైం పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేబట్టా రు. కాగా ఈ వెబ్‌సైట్‌లో హైకోర్టుకు సంబంధించిన అన్ని అంశాలు, రోజువారి కార్యకాపాలు, ఏ కేసు ఎప్పుడు వుంటుందనే వివరాలు, జడ్జిల పే ర్లు వుంటాయి. కాగా హైకోర్టు వెబ్‌సైట్‌ను హ్యాక్ చేసిన నేరగాళ్ల కోసం ఐపి అడ్రస్ ఆధారంగా నిందితుల కోసం పోలీసులు గాలిస్తున్నారు.

# షెడ్యూల్డ్ కులాల విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించే దిశగా ప్రోత్సహించాలి

### జాతీయ కమిషన్ మంత్రిత్వ శాఖ సభ్యులు వడ్డేపల్లి రామచందర్, లవ్‌కుశ్ కుమార్

**కాగజ్‌నగర్ రూరల్, నవంబరు 15, ప్రభాతవార్త ;** షెడ్యూల్డ్ కులాల విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించే దిశగా ప్రోత్సహించాలని జాతీయ కమిషన్, సామాజిక న్యాయం,సాధికారత మంత్రిత్వ శాఖ సభ్యులు వడ్డేపల్లి రామచందర్, లవ్ కుశ్ కుమార్ అన్నారు. శనివారం అధికారిక పర్యటనలో భాగంగా కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా,షెడ్యూల్డ్ కులాల సహకార సంస్థ ఈడి సురేష్ కుమార్,జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి సత్యజిత్ మండల్‌లతో కలిసి కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని కాగజ్‌నగర్ మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ పాఠశాలలు,వసతి గృహాల సందర్శించారు. అనంతరం షెడ్యూల్డ్ కులాల విద్యార్థుల సంక్షేమం, వసతి గృహ సదుపాయాలు, విద్యా ప్రమాణాలపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జాతీయ కమిషన్ సభ్యులు మాట్లాడుతూ షెడ్యూల్డ్ కులముల విద్యార్థులకు సకల సదుపాయాలు కల్పించి ఉన్నత విద్యను అభ్యసించే దిశగా ప్రోత్సహించాలని తెలిపారు.

ప్రభుత్వం అమలు చేస్తున్న మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందిస్తూ వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేసి ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా కృషి చేయాలని తెలిపారు. దళిత అణగారిన వర్గాల సంక్షేమం కోసం కమిషన్ కృషి చేస్తుందని తెలిపారు. భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ షెడ్యూల్డ్ కులాల కమిషన్ కు విశేష అధికారాలను అందించారని, తద్వారా అణగారిన వర్గాలకు ఎలాంటి అన్యాయం జరిగిన కమిషన్ సత్వరమే స్పందించి దళితుల పక్షాన అండగా నిలుస్తుందని తెలిపారు.


అంతకు ముందుసాంఘిక సంక్షేమ పాఠశాలలు,వసతి గృహాల సందర్శనకు వచ్చిన జాతీయ కమిషన్ మంత్రిత్వ శాఖ సభ్యులకు పూలమొక్క అందజేసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బెంగాల్, పఠాన్‌కోట్‌లో ఇద్దరు డాక్టర్ల అరెస్టు!

### ఢిల్లీ పేలుడు వైట్‌కాలర్ మిలిటెంట్లతో లింకులపై ఎన్ఐఏ ఆరా

**న్యూఢిల్లీ, నవంబరు 15:** ఢిల్లీ ఎర్రకోట సమీపంలో జరిగిన కార్ బాంబ్ బ్లాస్ట్‌పై ఎన్ఐఏ దర్యాప్తును వేగవంతం చేసింది. ఈ కేసులో పోలీసులు పంజాబ్‌లోని పఠాన్‌కోట్‌కు చెందిన ఓ సర్జన్‌ను పోలీసులు అరెస్టు చేయగా పశ్చిమ బెంగాల్‌లో ఎంబీబీఎస్ స్టూడెంట్‌ను ఎన్ఐఏ అరెస్టు చేసింది. బెంగాల్‌లోని ఉత్తర దినాజ్‌పూర్‌కు చెందిన ఎంబీబీఎస్ విద్యార్థి నిసార్ అలియాస్ నిసార్ ఆలంను ఎన్ఐఏ అరెస్టు చేసింది. ఉగ్రవాద సంస్థలతో అతనికి సంబంధాలు ఉన్నాయన్న అనుమానంతో అరెస్టు చేసినట్లు ఈడీ వర్గాలు తెలిపాయి. నిసార్ హర్యానాలోని అల్‌ఫలా యూనివర్సిటీ విద్యార్థి కాగా లూధియానాలో నివాసం ఉంటున్నాడు. అతని పూర్వీకుల ఇల్లు దల్ఖోలా సమీపంలోని కోనల్ గ్రామంలో ఉంది.

ఓ కార్యక్రమానికి వెళ్లి వస్తుండగా సూరజ్‌పూర్ మార్కెట్‌లో నిసార్‌ను అరెస్టు చేశారు. అతని మొబైల్ లొకేషన్ డేటా ఆధారంగా అధికారులు అతని కదలికలపై నిఘా వేశారు. అతని నుంచి డిజిటల్ డివైజెస్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఢిల్లీ ఎర్రకోట సమీపంలో ఇటీవల జరిగిన బాంబు దాడికి సంబంధించి ప్రశ్నించేందుకు నిసార్‌ను అదుపులోకి తీసుకున్నట్లు ఈడీ వర్గాలు తెలిపాయి. పేలుడుతో నిసార్‌కు ఉన్న ప్రత్యక్ష సంబంధాలున్నాయా అన్నదానిపై ఈడీ ఇంకా స్పష్టం చేయలేదు. ఎంబీబీఎస్ స్టూడెంట్ నుంచి డిజిటల్ డివైజ్‌లతో పాటు పలు పత్రాలను స్వాధీనం చేసుకుంది. విచారణ సమయంలో నిసార్ తప్పించుకునేందుకు ప్రయత్నించగా ఆ తర్వాత అతన్ని అధికారికంగా అరెస్టు చేశారు.



విచారణ కోసం అతన్ని సిలిగురికి తీసుకెళ్లనున్నారు. నిసార్ అరెస్టుపై కుటుంబ సభ్యులు స్పందించారు. నిసార్ బంధువులు మాట్లాడుతూ అతనికి చదువుకే ప్రాధాన్యం ఇస్తాడని ఎలాంటి చట్ట విరుద్ధమైన కార్యకలా పాలకు పాల్పడలేదని చెప్పారు. అలాగే పంజాబ్ పఠాన్‌కోట్‌కు చెందిన 45 యేళ్ల సర్జన్ రెండు సంవత్సరాలకు పైగా పఠాన్‌కోట్‌లోని ఒక ప్రైవేట్ వైద్య కళాశాలఆసుపత్రిలో పనిచేస్తున్నారని వారు తెలిపారు.

# ఢిల్లీ పేలుడులో రెండు కిలోల అమ్మోనియం నైట్రేట్ వినియోగం

### దర్యాప్తులో తేలిన కీలక అంశం

**న్యూఢిల్లీ, నవంబరు 15:** రాజధాని నగరంలోని ఎర్రకోట సమీపంలో జరిగిన బాంబు పేలుడులో నిందితులు రెండు కిలోలు అమ్మోనియం నైట్రేట్‌ను వాడినట్లు దర్యాప్తులో తేలింది. అపుడు కారు నడుపుతున్న ఉమర్‌నబీ బాంబు తయారీలో నిపు ణుడని కూడా తేల్చాయి ఇప్పటివరకూ లభించిన 52కిపైగా పేలుడు పదార్థాల నమూ నాలను ఫోరెన్సిక్ బృందం పరిశీలించింది.

అమ్మో నియం నైట్రేట్, పెట్రోలియం, ఇతర పదార్థాలతో నబీ పేలుడు పదార్థాలను తయారుచేసి ఉండవచ్చని తెలుస్తోంది. అలాంటి వాటిని ఐదునుంచి పది నిమిషాల్లో తయారు చేయొచ్చని ఫోరెన్సిక్ వర్గాలు తెలిపాయి.

పేలుడు జరగడానికి ముందు దగ్గర్లోని పార్కింగ్‌ప్రాంతం వద్ద నబీ మూడు గంటలపాటు ఎందుకు వేచి ఉన్నాడన్న అంశంపై ఇపుడు దర్యాప్తు కొనసాగు తోంది. పేలుడు జరిగిన మధ్యాహ్నం 3.19 గంటలకు ఉమర్‌కారు పార్కింగ్‌ప్రాంతంలోకి వచ్చింది. సాయంత్రం 6.28 గంటలకు మళ్లీ వెళ్లిపోయాడు. ఆ తర్వాత ఎర్రకోట మెట్రోస్టేషన్ సమీపంలో ట్రాఫిక్ సిగ్నల్‌వద్ద పేలుడు సంభవించింది. ఈ పేలుడుకే 13 మంది ప్రాణాలు కోల్పోయారు. ముందురోజే హరియానాలోని ఫరీదాబాద్ ఉగ్ర మాడ్యూల్ ఛేదించిన అధికారులు పెద్దమొత్తంలో పేలుడు సామగ్రి రికవరీచేసారు. వాటినుంచి శాంపిల్స్ తీస్తుం డగానే జమ్మూకాశ్మీర్‌లోని నౌగామ్ పోలీస్‌స్టేషన్‌లో భారీ పేలుడు సంభవిం చింది. తొమ్మిది మం ది మృతిచెందగా అనేకమంది గాయపడ్డారు.

# రాష్ట్రంలో 2.19 లక్షల టన్నుల గోదాముల నిర్మాణం

**హైదరాబాద్, నవంబరు 15, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పండిన పంటలను నిల్వచేసుకోవడానికి సరిపడా గోదాములు అందుబాటులో లేక రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర వ్యాప్తంగా 26 ప్రాంతాల్లో 2.19 లక్షల టన్నుల సామర్థ్యంతో ఆధునిక పద్ధతిలో కొత్త గోదాములను నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు గాను రూ.295 కోట్లు వ్యయం అవుతాయని అంచనా. రాష్ట్రంలో ప్రస్తుతం ప్రభుత్వ రంగంలో 24.59 లక్షల టన్నుల సామర్థ్యమున్న 253 గిడ్డంగులు న్నాయి. ఇవన్నీ సంప్రదాయ నమూనాలో ఉండడంతో వాటి నిర్వహణలో సమస్యలున్నాయి. అదనంగా ఆధునిక సౌకర్యాలను కల్పించాలన్నా సమస్యగా మారింది. ఈ నేపథ్యంలో కొత్త గోదాములను సరకుల భద్రతకు, రవాణాకు అనుకూలంగా ఆధునిక పద్ధతిలో నిర్మించనుంది. తొలుత రూ.155.68 కోట్లతో 1.51 లక్షల టన్నుల సామర్థ్యమున్న 12 గోదాములను నిర్మించనుంది. వీటిని మెదక్, మంచిర్యాల, కరీంనగర్, హనుమకొండ, ములుగు, నల్గొండ, ఖమ్మం, పెద్దపల్లి, వికారాబాద్ జిల్లాల్లో నిర్మించనుంది. అలాగే రూ.140 కోట్లు నాబార్డు నిధులతో 1.40 టన్నుల సామర్థ్యమున్న 14 గోదాములను నిర్మించనున్నారు. సంగారెడ్డి, జగిత్యాల, కామా రెడ్డి, మహబూబాబాద్, ఖమ్మం, నాగర్‌కర్నూల్, జనగామ జిల్లాల్లో నిర్మించనుంది.

# బెట్టింగ్ యాప్‌ల గోల్‌మాల్ వ్యవహారం..

## రానా, యాంకర్ విష్ణుప్రియను విచారించిన సిఐడి

**హైదరాబాద్, నవంబరు 15, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా అనేక మందిని బలిగొన్న బెట్టింగ్ యాప్‌ల అక్రమాలపై రాష్ట్ర నేర పరిశోధనా విభాగం సి ఐడి ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) చేబట్టిన విచారణ కొనసాగుతోంది. ఈ కేసుకు సంబంధించి ఇప్పటికే సినీ నటులు విజయ్ దేవరకొండ, ప్రకాష్ రాజ్‌లను విచారించిన సిఐడి సిట్ బృందం శనివారం మరో నటుడు దగ్గుబాటి రానా, యాంకర్ విష్ణుప్రియలను విచారించింది. ఉదయం యాంకర్ విష్ణుప్రియను విచారించిన సిట్ బృందం మధ్యాహ్నం సమయంలో రానాను విచారించింది. బెట్టింగ్ యాప్స్‌కు సంబంధించి రాష్ట్రంలోని పంజాగుట్టతో పాటు మియాపూర్ పోలీసు స్టేషన్‌లలో సినీ తారలతో పాటు టివి నటులు, యాంకర్లపై కేసు లుండడం తెలిసిందే. వీరితో పాటు యాప్‌ల యజమానులు మొత్తం 29 మందిపై కేసులు నమోదు చేయడం తెలిసిందే. కాగా కేసులు నమోదైన యాంకర్లు, నటులలో కొందరు విచా రణకు హాజరు కాగా మరికొందరు సమయం కోరారు. కాగా సిఐడి సిట్ బృందం బెట్టింగ్ యాప్‌లపై సినీ తారలతో పాటు నిర్వాహకులకు నోటీసు లు ఇచ్చి విచారణకు పిలిచింది. దీంతో పాటు దేశ వ్యాప్తంగా సోదాలు చేబట్టిన సిఐడి కొన్ని ఆధారాలను సేకరించింది. ఈ క్రమంలో మంగళవారం నాడు సినీ నటుడు విజయ్ దేవరకొండను, బుధవారం నాడు ప్రకాష్ రాజ్‌ను సిట్ బృందం విచారించింది. శనివారం నాటి విచారణలో యాంకర్ విష్ణుప్రియను సిట్ బృందం గంటన్నర పాటు విచారించింది. లకిడీకాపూల్‌లోని సిఐడి కార్యాలయంలో ఈ విచారణ కొన సాగింది, విష్ణుప్రియ విచారణ తరువాత మధ్యాహ్నం సమయంలో రానాను గంటన్నర పాటు విచారించారు. వీరిద్దరిని యాప్‌ల ప్రమోషన్‌తో పాటు ఈ సందర్భంగా ఆ యా సంస్థలతోకు దుర్చుకున్న ఆర్థిక ఒప్పందాల గురించి సిట్ అధికారులు ప్రశ్నించారని తెలిసింది. యాప్‌లకు ప్రమోషన్ చేసినందుకు ఆయా సం స్థలు ఎంత మొత్తం మీకు చెల్లించింది, ఈ చెల్లింపులు ఎలా జరిగాయి...? అని సిట్ అధికారులు ఇద్దరిని ప్రశ్నించారని సమాచారం. దీంతో పాటు ఒప్పంద పత్రాలను, బ్యాంక్ స్టేట్‌మెంట్లను కూడా సిట్ అధికారులు పరిశీలించారు. కాగా విచారణ అనంతరం రానా మీడియాతో మాట్లాడుతూ తా ను ప్రమోట్ చేసిన యాప్ చట్టబద్ధమైనదేనని తెలిపారు. ఆ యాప్‌కు అనుమతి వుందని తెలిసిన తరువాతే ప్రమోషన్ చేసినట్లు, దీనిపై తన లీగల్ బృందం అన్ని విషయాలను ముందుగానే చూసిందని ఆయన తెలిపారు. సిఐడి విచారణలో తనకు తెలిసిన అన్ని వివరాలను చెప్పానని రానా తెలి పారు. కాగా రానా, విష్ణుప్రియల వాంగ్మూలం తీసుకున్న తరువాత అవసరం అయితే మరోసారి రావాలని సిఐడి అధికారులు వారిని కోరినట్లు తెలి సింది. కాగా ఈ యాప్‌లపై ఇప్పటికే కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ విచారిస్తుండడం విదితమే. ఇందులో భాగంగా విజయ్ దేవ రకొండతో పాటు ప్రకాష్ రాజ్, రానా దగ్గుపాటి, మంచు లక్ష్మీ తదితరులను ఈడీ అధికారులు పలుమార్లు విచారించారు.





నివాళులు అర్పిస్తున్న జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, ఎమ్మెల్యే కోవ లక్ష్మి

# మహనీయుల స్ఫూర్తితో గిరిజనుల అభివృద్ధికి చర్యలు

### ఎమ్మెల్యే కోవ లక్ష్మి

**ఆసిఫాబాద్ నవంబరు 15, ప్రభాతవార్త:** మహనీయుల స్ఫూర్తితో గిరిజనుల అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. శనివారం గుజరాత్ రాష్ట్రం దెడియాపాడ నుండి జన జాతీయ గౌరవ వర్స్ వేడుకలను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, గుజరాత్ రాష్ట్ర ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ పాల్గొని వర్చువల్ విధానం ద్వారా నిర్వహించిన భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి ఉత్సవాలను జిల్లా కేంద్రంలోని జనకాపూర్ రైతు వేదిక నుండి ఆసిఫాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు కోవ లక్ష్మి, గిరిజన సంక్షేమ శాఖ అధికారి రమాదేవి, గిరిజన సంఘాల నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిర్సా ముండా చిత్రపటం వద్ద జ్యోతిని వెలిగించి నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భగవాన్ బిరసా ముండా 25 ఏళ్ల వయసులో గిరిజన హక్కుల కోసం బ్రిటిష్ వారిని ఎదిరించి పోరాడారని, ఆయన ధైర్య సాహసాలు అందరికీ స్ఫూర్తిదాయకమని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నవంబర్ 15న జన్ జాతీయ గౌరవ దివస్ గా బిర్సా ముండా జయంతిని ప్రకటించిందని, ఇలాంటి ఎందరో గిరిజన వీరుల గాథలను వెలుగులోకి తీసుకువచ్చేందుకు, సమాజానికి ఆదివాసీలు అందించిన సేవలను స్మరించుకునేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. భగవాన్ బిర్సా ముండా, కొమురం భీం స్ఫూర్తితో గిరిజనుల అభివృద్ధికి జిల్లాలో చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం పలు అభివృద్ధి పనులకు శిలాఫలకాలు ఆవిష్కరించి గిరిజన పెద్దలను, నాయకులను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సర్మేడి మెస్రం దుర్గు, డీడీ అంబాజీ, జి సి సి డీమ్ సందీప్, ఈ ఈ తానాజీ, జెడియం నాగభూషణం, ఏటీడీవో సదానందం మహిళలు,

## పసందైన వంటలు



### సూర్యకళ చంద్రకళ ..

**కావలసినవి:** మైదాపిండి, పంచదార, భోయా 2 కప్పుల చొప్పున, నెయ్యి 4 టేబుల్ స్పూన్లు, , జీడిపప్పుల పొడి పావు కప్పు, పిస్తా గింజల పలుకులు టేబుల్ స్పూన్, ఉప్పు జటికెడు, నిమ్మరసం చెంచా, యాలకుల పొడి అర చెంచా, కుంకుమపువ్వు కొద్దిగా, నూనె సరిపడ. **తయారీ:** మైదాపిండిలో పంచదార, ఉప్పు, నెయ్యి వేసి.. కొద్ది కొద్దిగా నీళ్లు పోస్తూ కలపాలి. మొత్తగా అయ్యాకు మూత పెట్టేసి, అర గంట ఫ్రిజ్లో ఉంచాలి. ఈలోగా భోయాలో బాదం, జీడిపప్పుల పొడి, యాలకుల పొడి, కుంకుమపువ్వు వేసి పక్కనుం చాలి. మరో పాత్రలో బంచదారకు గ్లాసు నీళ్లు, నిమ్మరసం జత చేసి మరిగించాలి. ఏడెనిమిది నిమిషాల తర్వాత దించాలి. ఫ్రిజ్లోంచి పిండి తీసి కొంత చిన్నచిన్న పూరీల్లా ఒత్తుకోవాలి. ఒక దానిమీద ఎమ్మకాయంత భోయా ఫిల్లింగ్ ఉంచి, రెండో దానితో కప్పేయాలి. రెండు అంచులనూ కలుపుతూ... కొంచెం కొంచెం మెలితిప్పినట్లు చేయాలి. ఇవి సూర్యకళ. ఇక చంద్రకళ కోసం.. మిగిలిన పిండితో కాస్త పెద్ద పూరీలు ఒత్తుకోవాలి. ఒక్కో పూరీ మీద.. బోయా ఫిల్లింగ్ ఉంచి, సాగానికి మడిచి, అంచులనూ కలుపుతూ.. మెలితిప్పాలి. అన్నీ తయారయ్యాక.. కాగుతున్న నూనెలో బంగారు రంగు వచ్చే వరకూ వేయించి, పంచదార పాకంలో వేయాలి. రెండు నిమిషాలు ఉంచి.. మరో పాత్రలోకి తీసి.. పిస్తా పలుకులు చల్లాలి. అంతే.. నోరూరించే సూర్యకళ చంద్రకళ తయారైనట్లే..

### పాల కాయలు ..



**కావలసినవి:** బియ్యం 2 కప్పులు, బెల్లం కప్పు, వెన్న పావు కప్పు, నువ్వులు మూడుచెంచాలు, ఉప్పు చిటికెడు, యాలకుల పొడి పావు చెంచా, నూనె వేయించేందుకు సరిపడా తయారీ. బెల్లంలో కొన్ని నీళ్లు పోసి మరిగించి, వడకట్టాలి, బియ్యం కడిగి ఐదు గంటలు వానబెట్టి, శుభ్రమైన వస్త్రం మీద ఆరబోయాలి. పొడిబారక,, గ్రైండ్ చేయాలి. ఈ పిండిలో బెల్లం నీళ్లు, వెన్న, నువ్వులు, ఉప్పు, యాలకుల పొడి వేసి కలపాలి. పిండి మరీ గట్టిగా కాకుండా చలిమిడిలా మెత్తగా ఉండాలి. ఇందు లోంచి చిన్న ముద్దను తీసుకుని అంగుళమంత పొడుగ్గా పాలకాయలు చేసుకోవాలి. ఇంకో అరంగుళం పొడవున్నా బాగానే ఉంటాయి. అన్నీ అయ్యాక.. కాగుతున్న నూనెలో దోరగా వేయించాలి.

### పనస తొనలు..



**కావలసినవి:** గోధుమపిండి, బెల్లం అర కిలో చొప్పున, నెయ్యి అర కప్పు, ఉప్పు చిటికెడు, యాలకుల పొడి అర చెంచ**తయారీ:** బెల్లంలో అర గ్లాసు నీళ్లు, యాలకుల పొడి పోసి మరిగించాలి. కాస్త చిక్కబడ్డాక దించేసి.. వడకట్టాలి. గోధుమపిండిలో ఉప్పు, నెయ్యి వేసి.. కొన్ని చొప్పున నీళ్లు పోస్తూ.. మెత్తగా అయ్యేలా కలపాలి. దాన్ని తడి వస్త్రంతో కప్పి.. అర గంట పక్కనుంచాలి. దీనితో మూడు లేదా నాలుగు మందమైన రొట్టెలు చేయాలి. రొట్టె సాయిజును బట్టి చతురస్రం ఆకారంలో ఆరు లేదా ఎనిమిది ముక్కలు చేయాలి. ఒక్కోదాన్ని చివరి వరకూ తెగకుండా ఐదారు చీలికలు చేసి.. పైన, కింద విడివిడిగా అంచులు కలిపేయాలి. తక్కినవాటితోనూ ఇలాగే చేయాలి. అన్నీ అయ్యాక కాగుతున్న నూనెలో వేయించాలి. వాటిని బెల్లం పాకంలో వేసి.. రెండు నిమిషాలుంచి మరో పాత్రలోకి తీస్తే వడ్డించుకోవడం సరి. □

## అతిపిన్న వయసు ఎమ్మెల్యేగా రికార్డు



ఆమె ఆధ్యాత్మికజానపద గీతాలతో సోషల్ మీడియాలో సంచలనం. ఇప్పుడు బీహార్ రాజకీయాల్లో కూడా రికార్డు సృష్టించింది. ఈ సారి అసెంబ్లీకి ఎన్నికైన అతిపిన్న వయస్కురాలిగా నిలిచింది. ఆమెపేరు మైథిలీ ఠాకూర్. అలీనగర్ (అలీనగర్) నియోజకవర్గం నుంచి భాజపా (బీజేపీ) తరపున రంగంలోకి దిగిన ఆమె స్థానిక ఆర్జేడీ దిగ్గజ నేత వినోద్ మిశ్రాను సుమారు 11 వేల ఓట్ల తేడాతో ఓడించారు. తొలి సారి అసెంబ్లీలో అడుగు పెట్టనుంది.

వాస్తవానికి 2008లో ఆలీనగర్ నియోజకవర్గం ఏర్పడిన తర్వాత తొలిసారి భాజపా ఇక్కడ విజయకేతనం ఎగురేసింది. ఇన్స్టాలో యూట్యూబ్లో కలిపి ఆమెకు 11 కోట్ల మంది ఫాలోయర్లు ఉన్నారు. ఇక ఫేస్బుక్లో అయితే 14 కోట్ల మంది ఆమెను అనుసరిస్తున్నారు. బీహార్,మధుబని జిల్లాలోని బెనిపట్టీ గ్రామానికి చెందిన మైథలీ ఠాకూర్ ప్రముఖ ఫోక్ సింగర్. మైథిలీ, భోజ్పూరీ, హిందీలో భక్తి మరియు ఫోక్ సాంగ్స్ పాడుతూ ప్రత్యేక గుర్తింపు పొందినది. ఇండియాలోనే కాదు, విదేశాల్లోనూ పాటలు పాడింది. ఓటర్ ఎడ్యుకేషన్ బీహార్ ఎలక్షన్ కమిషన్ ఆమెను స్టేట్ ఐకాన్గా కూడా ప్రకటించింది.

**మోడీ ఎందుకు ప్రశంసించారు?**

2024 జనవరిలో అయోధ్యలో జరిగిన రామాలయం ప్రారంభోత్స వ సందర్భంగా ప్రధాని మోడీ మైథిలీ ఠాకూర్ పాడిన 'మా శబరి' పాటను ప్రశంసించారు. రామాయ ణంలో శబరి శ్రీరాముడికి పండ్లు సమర్పించిన ఘట్టాన్ని మైథిలీ తన స్వరంలో అద్భుతంగా పాడిందని మోడీ అన్నారు. కేంద్ర ప్రభుత్వం తొలిసారి జాతీయ స్థాయి క్రియేటర్లకు అవార్డులు ఇచ్చినప్పుడు తొలి 24లో ఆమె కూడా ఉంది. నాడు 'కల్చరల్ అంబాసిడర్ ఆఫ్ ఇయర్'గా ఎంపికైంది.

**సంగీత సాధన కోసం 17 సార్లు ఇల్లు మారాల్సి వచ్చింది...**

మైథిలీ 2000 జులై 25న మధుబనిలోని బేనిపట్టిలో జన్మించింది. ఆమె తండ్రి రమేశ్ ఠాకూర్ శాస్త్రీయ సంగీతకారుడు, గాయకుడు, టీచర్. తల్లి భారతీ గృహిణి. రమేశ్ చిన్నప్పటి నుంచే కుమార్తెకు శాస్త్రీయ సంగీతం నేర్పించారు. ఆమె సోదరులు అయాచీ, రిషబ్ కూడా సంగీతం నేర్చుకొన్నారు. ఆమె తన జానపద పాటలతో సోషల్ మీడియాలో భారీ ఫ్యాన్ ఫాలోయింగ్ను సంపాదించు కుంది. 'ఇండియన్ ఐడియల్'లో పాల్గొంది. ఆ తర్వాత ఐ జీనియస్ యంగ్ సింగింగ్ స్టార్లో విజేతగా నిలిచారు. రైజింగ్ సింగర్ పోటీల్లో రన్నరప్ వచ్చింది. తమ సంగీత సాధన ఇతరులకు ఇబ్బందిగా ఉంది అని 17 సార్లు ఇళ్లు మారినట్లు మైథిలీ తల్లి భారతీ ఓ సందర్భంలో మీడియాకు వచ్చింది. తాము కేవలం ఒక చిన్న గదులను అద్దెకు తీసుకుని జీవనం సాగిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. 2017లో ఎట్టకేలకు ఆ కుటుంబం సొంత ఇల్లు కొనుగోలు చేసింది. ఆ తర్వాత 2020లో అందులోకి మారారు. 2023లో ఎన్నికల కమిషన్ ఆమెను మధుబనికి బ్రాండ్ అంబాసిడర్గా ఎంపిక చేసింది.ఆ తర్వాత సంవత్సరమే ప్రధాని మోదీ నుంచి అవార్డు అందుకొంది. □

## న్యాయం తీర్చే దేవుడికే భయపడాలి..



మనం ఏదైనా తప్పు చేస్తే, అనుమానం లేదు... ఆయన క్షమిస్తాడు. కానీ చేసిన తప్పుకు ప్రతిఫలాన్ని మాత్రం అనుభవించాలి. ఎందుకంటే ఆయన న్యాయం తప్పని దేవుడు. ప్రతిదినం కోపపడు దేవుడు. దేవుడు కోపపడుతూనే దయ చూపించేవాడు. 'ఆయన కోపము నిమిషమాత్ర ముండును..ఆయన దయ ఆయుష్కాలమంతయు నిలుచును' (కీర్తన 30:5). కాబట్టి దేవుడు కరుణించేవాడని జీవితంలో పాపాన్ని తేలిగ్గా తీసుకోకుండా దేవుడియందు భయభక్తులతో మన విశ్వాసయాత్ర ను సాగిద్దాం. న్యాయమైన దేవుడు మనపట్ల తన కఠినమైన న్యాయాన్ని చూపిస్తే మనం ఏఒక్కరం జీవించలేం. అలాగని విశ్వాసయాత్రను తేలిగ్గా తీసుకోవద్దు..

'న్యాయమునుబట్టి ఆయన తీర్పు తీర్చును. ఆయన ప్రతిదినము కోపపడు దేవుడు' (కీర్తన 7:11). అవును మన ప్రభువు న్యాయం తీర్చేదేవుడు. ఆయన న్యాయం తప్పేదేవుడు కాదు. ఎవరు తప్పు చేసినా, ప్రభువు తీర్పు ఒకేలా ఉంటుంది. మనం దేవుడిని విశ్వస్తున్నాం. అలాగని

-పి.వాణిపుష్ప

అంతర్వాణి

## ఎక్కువ సమయం కూర్చోవద్దు..

**ఈ రోజుల్లో ఉద్యోగం చేసే మహిళల సంఖ్య ఎక్కువగానే ఉంది. వాళ్లలో చాలామంది క్షణం తీరికలేని పనిలో నిమగ్నమవుతున్నారు. అలా ఆఫీసులో గంటల తరబడి కూర్చోవడం వల్ల ఆరోగ్యం మీద తీవ్ర ప్రభావం చేపుతుంది అంటున్నారు నిపుణులు.**



✦ ఆఫీసుకి వెళ్లిన వెంటనే కూర్చుంటారు. ఆపై పని కారణంగా లేవలేని పరిస్థితి అలా గంటల కొద్దీ కూర్చోవడం వల్ల శరీరంలో కణాలు బలహీనపడతాయి. దీని కారణంగా రోగనిరోధక వ్యవస్థ ప్రభావితమవుతుంది. మెడ, వెన్నునొప్పి సమస్యలు మొదలవుతాయి. కాబట్టి, ఎంత బిజీగా ఉన్నా, పని మధ్యలో కొంత విరామం తీసుకోవడానికి ప్రయత్నించాలి. పని ముగిసిన తర్వాత కొదిపాటి వ్యాయామం చేస్తూ ఉంటే కండరాలు చురుకుగా పనిచేస్తాయి.

✦. నిరంతరం ఒకే చోట కూర్చొని పనిచేయడం వల్ల కెలోరీలు ఖర్చుకావు. దాంతో ఊబకాయం, బరువు పెరగడం జరుగుతుంది. పని మధ్యలో నీళ్లు తాగుతూ, విరామం సమయంలో నడవడం చేస్తుండాలి. ✦. ఇల్లు లేదా ఆఫీసులో ఎక్కువసేపు ఒకే భంగిమలో కూర్చోవడం వల్ల మోకాళ్లు, పడుము నొప్పి వచ్చే అవకాశం కూడా ఎక్కువగా ఉంటుంది. □

## పెదవులు గులాబీ రేకుల్లా ..



ముఖం అందంగా ఉండాలంటే పార్లర్ల వద్దకే వెళ్లాల్సి న పనిలేదు. మన ఇంట్లో దొరికే వాటితోనే చక్కటి నిగారింపును సొంతం చేసుకోవచ్చు. పైగా ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవు. అందుకోసం ముఖంపై కాస్త శ్రద్ధ పెట్టి ఇంట్లో ఉంటే సహజసిద్ధమైన వాటిని అప్లై చేసి మచ్చలేని చందమామలా ఉండే ముఖాన్ని సొంతం చేసుకుండి. అందకు ఈ సింపుల్ రెమిడీస్ని ఫాలోకండి. ✦ రోజూ పెదవులకు కాస్తంత మీగడ రాసిన సున్నితంగా మర్దన చేస్తే పదవులు పగడలకుండా గులాబీ రేకుల్లా మెరుస్తాయి. ముఖాన్ని రోజుకు రెండు మూడుసార్లు గోరువెచ్చటి నీటితో కడుకుని పొడి టబల్తో చక్కగా తుడిచేస్తే మొటిమల వంటివిరావు. ✦ లేత కొబ్బరిని మెత్తగా మెదిపి ముఖానికి ప్యాక్లా వేసుకుని, ఆరిన తర్వాత కడిగేసు కుంటూ ఉండాలి. ఇలా చేస్తుంటే ముఖం చక్కగా అందంగా కనబడు తుంది. . రకరకాల షాంపూల బదులు కుంకుడుకాయ రసం లేదా సీకాయ పొడితో తల స్నానం చేయడం వల్ల చుండ్రు, కేశ సంబంధమైన సమస్యలు రాకుండా జుట్టు ఆరోగ్యంగా నిగనిలాడు తుంది. □

## చేతులు మండుతున్నాయా!



వంటన్నాక ప్రతి దానిలో పచ్చి మిర్చిని తప్పక వడుతుంటాం. కొంతమందికి వీటిని కోస్తే చేతులు మండుతాయి. దీనికి కారణం మిర్చిలో ఉండే క్యాప్సైసిన్ అనే రసాయం. ఈ చిట్కాలు పాటించడంతో ఉపశమన పొందవచ్చు. ✦ పచ్చిమిరపకాయలు కోసిన వెంటనే టొమాటోలను కోయడమో లేదా ఆ గుజ్జుతో చేతులను శుభ్రం చేసుకుంటేనో మంట తగ్గుతుంది. మరీ ఎక్కువ మంట అనిపస్తే చపాతీపిండి లేదా పూరీపిండిని కలపడంతో ఉపశమనం కలుగుతుంది. ✦ నిమ్మరసంలో విటమిన్-సి, యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు పుష్కలంగా ఉండి మంటను తగ్గిస్తాయి. పచ్చిమిర్చి కోస్తే సమస్య ఉన్నవారు నిమ్మచెక్క లేదా రసంతో చేతులను రుద్ది కడిగితే యాంటీసెప్టిక్ పనిచేసి మంటను తగ్గిస్తాయి. చేతులూ ఎర్రబడవు. ✦ పచ్చిమిర్చిని కోసిన తరవాత ఐస్క్యూబ్స్తో కాసేపు చేతులను రుద్దాలి. లేదా కలబంద గుజ్జు రాసినా, చక్కెరతో చేతులను కడిగినా ఉపశమనం లభిస్తుంది. □

# తెర


## 'సంతాన ప్రాప్తిరస్తు'కు ప్రేక్షకుల ప్రశంసలు



విక్రాంత్, చాందినీ చౌదరి జంటగా నటించిన "సంతాన ప్రాప్తిరస్తు" సినిమా ఈ రోజు గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వచ్చి అన్ని వర్గాల ప్రేక్షకుల ఆదరణ పొందుతోంది. రెండు తెలుగు రాష్ట్రాల్లోని అన్ని సెంటర్స్ నుంచి ఈ సినిమాకు సూపర్ హిట్ టాక్ వస్తోంది. నిర్మాత మధుర శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ మా "సంతాన ప్రాప్తిరస్తు" సినిమా మంచి ఫ్యామిలీ ఎంటర్ టైనర్ అంటూ ప్రేక్షకుల ఆదరణ లభిస్తోంది. ఒక ఎంటర్ టైనింగ్ మూవీ కోసం ప్రేక్షకులు ఎంతగా ఎదురుచూస్తున్నారో మా సినిమా సక్సెస్ తో అర్థమైంది. ఆయ్, లిటిల్ హార్ట్స్ తర్వాత అలాంటి హోల్ సమ్ ఎంటర్ టైనర్ మా మూవీ అని అంటున్నారు. హీరో విక్రాంత్ మాట్లాడుతూ సినిమా రిలీజ్ కు ముందు రోజు రాత్రి టెన్షన్ తో నిద్రపట్టలేదు. మార్నింగ్ బుక్ మై షో చూస్తే మేజర్ థియేటర్స్ లో బుకింగ్స్ బాగా జరగడం చూసి సర్ ప్రైజ్ అయ్యాను. హీరోయిన్ చాందినీ చౌదరి మాట్లాడుతూ "సంతాన ప్రాప్తిరస్తు" సినిమా క్లీన్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ అని మేము ప్రమోషన్ లో చెబుతూ వచ్చాం. ఈ రోజు థియేటర్స్ లో సినిమా చూస్తున్న ఆడియెన్స్ కూడా అదే ఫీడ్ బ్యాక్ ఇస్తున్నారు. థియేటర్స్ కు వెళ్లి చూశాను. ఆడియెన్స్ ఎలా రెస్పాండ్ అవుతున్నారో చూశాక హ్యాపీగా అనిపించిందిడైరెక్టర్ సంజీవ్ రెడ్డి మాట్లాడుతూ ఒక సోషల్ ఇష్యూ చుట్టూ ఎంటర్ టైన్ మెంట్ ఫిల్ చేసి ఎంగేజ్ చేసేలా సినిమా చేశారంటూ ప్రశంసలు వస్తున్నాయి. మ్యూజిక్ డైరెక్టర్ అజయ్ అరసాడ మాట్లాడుతూ థియేటర్ లో మా ఫ్యామిలీ మెంబర్స్ తో సినిమా చూశాను. హీరో విక్రాంత్ క్యారెక్టర్ కొన్ని స్ట్రగుల్స్ లో ఉన్నప్పుడు మా అమ్మ బాధపడుతూ చెబుతోంది. పెద్దవాళ్లు మా మూవీలోని ఎమోషన్కు కనెక్ట్ అయితే యూత్ కామెడీని ఎంజాయ్ చేస్తున్నారు.

## 'జెట్లీ' టైటిల్ పోస్టర్ రిలీజ్

టాలీవుడ్ ఫేవరేట్ ద్వయం సత్య, దర్శకుడు రితేష్ రానా 'జెట్లీ'తో అలరించబోతున్నారు. ఈరోజు ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదలైంది. ఇప్పటికే ఇంటర్నెట్లో వైరల్గా మారింది.సత్య ఒక విమానం పైన కూర్చుని వుండగా "I am done with comedy" అనే లైన్ అభిమాను లకు నవ్విస్తుంది. ఇది రితేష్ రానా మార్క్ ఇంటర్టైన్మెంట్ ని సూచిస్తోంది.క్లాప్ ఎంటర్టైన్మెంట్ చిరంజీవి (చెర్రీ) , హేమలత పెద్దమల్లు నిర్మిస్తున్న జెట్లీని మైత్రి మూవీ మేకర్స్ సమర్పిస్తున్నారు. భారీ బ్యానర్లు చేతులు కలపడంతో ఇది స్కై లెవెల్ ఎంటర్టైనర్ రాబోతుందనే విషయం స్పష్టమవుతోంది.మిస్ యూనివర్స్ ఇండియా రియా సింఘా ఈ చిత్రంతో తెలుగు సినిమాల్లోకి ఎంట్రీ ఇస్తున్నారు. సత్యతో ఆమె జంటగా కనిపించనుంది. వెన్నెల కిషోర్, అజయ్ ఈ ప్రాజెక్ట్లో కీలక పాత్రలు పోషిస్తున్నారు. డైరెక్టర్ రితేష్ రాణా మత్తు వదలరా యూనివర్స్ అభిమానులకు సిగ్నేచర్ ఎక్స్పీరియన్స్ - క్లైవర్ రైటింగ్, యూనిక్ క్యారెక్టర్స్, అద్భుతమైన ఎంటర్టైన్మెంట్ తో రాబోతున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన రెగ్యులర్ షూటింగ్ హైదరాబాద్లో ప్రారంభం కానుంది



## 'అఖండ 2' సాంగ్ లాంచ్

గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, బ్లాక్ బస్టర్ మేకర్ బోయపాటి శ్రీను, ఎస్ థమన్ తీతీ4 అఖండ 2: తాండవం నుంచి ది తాండవం సాంగ్ గ్రాండ్ గా లాంచ్ గాడ్ ఆఫ్ ది మాసెస్ నందమూరి బాలకృష్ణ, బ్లాక్ బస్టర్ దర్శకుడు బోయపాటి శ్రీను పవర్ ఫుల్ కొలాబరేషన్ లో వస్తున్న మోస్ట్ అవైటెడ్ డివైన్ యాక్షన్ ఎక్స్ట్రావగాంజా ఖిఅఖండ 2: తాండవంఖి. ముంబైలోని జుహూలోని 'పివిఆర్' మాల్లో జరిగిన ఈవెంట్ లో పూర్తి పాటను లాంచ్ చేశారు. శంకర్ మహదేవన్, కైలాష్ ఖేర్ పవర్ ఫుల్ వోకల్స్ పాటకు డివైన్ వైబ్ ని యాడ్ చేశాయి. లిరిసిస్ట్ కళ్యాణ్ చక్రవర్తి శివుని మహోన్నత శక్తిని పదాల్లో అద్భుతంగా మలిచారు. నందమూరి బాలకృష్ణ మాట్లాడుతూ.. మీడియా మిత్రులకు, నా అభిమానులకు ఈ ఈవెంట్ కి వచ్చిన అందరికీ ధన్యవాదాలు. నాకు ధన్యమైన జన్మనిచ్చినటువంటి నా తల్లిదండ్రులకు ముందుగా ప్రణామాలు. వారి ఆశీర్వాదంతోనే నేను ఈరోజు మీ ముందు నిల బడి ఉన్నాను. మా నాన్నగారి అడుగు జాడల్లో ముందుకు వెళుతున్నాను.



ప్రొడ్యూసర్స్. జార్జియా, మధ్యప్రదేశ్ ఇలా చాలా అద్భుతమైన లొకేషన్స్ లో షూట్ చేసిన సినిమా ఇది. సినిమాని ప్రజెంట్ చేస్తున్న నందమూరి తేజస్విని మా అమ్మాయి. నేను హోస్టుగా చేసిన అన్ స్టాపబుల్ ఇండియాలో నెంబర్ వన్ షో. ఆ షోకి మా అమ్మాయి క్రియేటివ్ కన్సల్టెంట్గా వర్క్ చేశారు. డైరెక్టర్ బోయపాటి శ్రీను మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం, ఇది ఒక సినిమా కాదు భారతదేశ ఆత్మ. భారతదేశం యొక్క ధర్మం. ఈ సినిమా చూసిన తర్వాత మీరు అదే ఫీల్ అవుతారు. మ్యూజిక్ డైరెక్టర్ తమన్ మాట్లాడుతూ.. బాలయ్య గారు లాయల్ .. రాయల్. ఆయన అందిస్తున్న సేవలు వెలకట్టలేనివి. ప్రజలు అంటే ఆయనకి చాలా ప్రేమ. ఆది పినిశెట్టి మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. బాలయ్య బాబు గారితో వర్క్ చేయడం వండర్ఫుల్ ఎక్స్పీరియన్స్. బంగారం లాంటి మనసు ఉన్న మనిషి. బోయపాటి గారు బాలయ్య గారు తమన్ ఈ కాంబినేషన్లో సినిమా చేయడం చాలా ఆనందంగా ఉంది. ఇది బ్లాక్ బస్టర్ కాంబినేషన్. ఈ సినిమా సునామీ సృష్టించబోతోంది.

## 'ఇట్లు మీ ఎదవ' 21న రిలీజ్



త్రినాథ్ కఠారి హీరోగా ఆయన స్వీయ దర్శకత్వంలో సంజీవని ప్రొడక్షన్స్ బ్యానర్ పై నిర్మాత బళ్లారి శంకర్ నిర్మిస్తున్న యూత్ఫుల్ ఎంటర్టైనర్ ఇట్లు మీ ఎదవ. సాహితీ అవాంచ హీరోయిన్ గా నటిస్తున్నారు. వెయ్యేళ్ళు ధర్మంగా వర్ధిల్లు అనేది ట్యాగ్ లైన్. ఈ సినిమా ట్రైలర్ మంచి రెస్పాన్స్ తో సినిమాపై అంచనాలు పెంచాయి.నవంబర్ 21న ఈ సినిమా విడుదల కానుంది. నైజాంలో ఈ చిత్రాన్ని మైత్రి మూవీ డిస్ట్రిబ్యూటర్స్ విడుదల చేయనుండగా, ఆంధ్ర, సీడెడ్ లో ప్రైమ్ షో ఎంటర్టైన్ మెంట్ రిలీజ్ చేయనుంది. ఈ రెండు ప్రముఖ సంస్థల భాగస్వామ్యంతో సినిమా గ్రాండ్గా విడుదల కానుంది. ఈ చిత్రంలో తనికెళ్ల భరణి, గోపరాజు రమణ, దేవీ ప్రసాద్ కీలక పాత్రలు పోషించారు. పట్నాయక్ మ్యూజిక్ అందించిన ఈ చిత్రానికి జగదీష్ చీకటి డీవోపీ, ఎడిటర్ ఉద్ధవ్ .తారాగణం: త్రినాథ్ కఠారి, సాహితీ అవాంచ, తనికెళ్ల భరణి, గోపరాజు రమణ, దేవీ ప్రసాద్, నవీన్ నేని, సురభి ప్రభావతి, మధుమణి, తాగుబోతు రమేష్, చలాకీ చంటి, జబర్దస్త్ నూకరాజు, జెమిని సురేష్, డీడీ శ్రీనివాస్, రామజగన్.

## ఈ రోజు నీ గురించి ఆలోచిస్తున్నా: మహేశ్బాబు



ఇండస్ట్రీలో పండగ వాతావరణ నెలకొంది. ఎన్నో ఏళ్ల ఎదురుచూపులకు ఫుల్స్టాప్ పెడుతూ.. రాజమౌళి-మహేశ్బాబు సినిమా ఈవెంట్ జరిగింది. శనివారం సూపర్స్టార్ కృష్ణ వర్ధంతి సందర్భంగా తండ్రిని గుర్తు చేసుకుంటా మహేశ్బాబు పోస్ట్ పెట్టారు. 'నాన్న.. ఈ రోజు నీ గురించి కొంచెం ఎక్కువగా ఆలోచిస్తు న్నాను. మీరుంటే చాలా గర్వపడేవారు' అంటు చిన్ననాటి ఫొటోను పంచుకున్నా. ఈ ఈవెంట్ కోసం ఒక అభిమాని సింగపూర్ నుంచి హైదరాబాద్ వచ్చారు. దీనిపై రాజమౌళి తనయుడు కార్తికేయ స్పందిస్తూ.. ఒక తెలుగోడు మాత్రమే గర్వంగా భావించే భావోద్వేగం ఇది. అభిమానానికి ఆకాశం కూడా హద్దుకాదు. అని పోస్ట్ పెట్టారు.

## 'రాజు వెడ్స్ రాంబాయి' ఆదరిస్తారనే నమ్మకం - సాయిలు కంపాట

అఖిల్, తేజస్విని జంటగా నటిస్తున్న సినిమా "రాజు వెడ్స్ రాంబాయి". ఈ చిత్రాన్ని ఈటీవీ విన్ ఒరిజినల్స్ ప్రొడక్షన్ ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తోంది. "రాజు వెడ్స్ రాంబాయి" చిత్రాన్ని డా.నాగేశ్వరరావు పూజారి సమర్పణలో డోలాము సుబల్టర్న్ ఫిలింస్, మాన్ సూన్స్ టేల్స్ బ్యానర్స్ పై వేణు ఊడుగుల, రాహుల్ మోపిదేవి నిర్మిస్తున్నారు. సాయిలు కంపాటి దర్శకత్వం వహిస్తున్నారు. నవంబర్ 21న "రాజు వెడ్స్ రాంబాయి" సినిమాను వంశీ నందిపాటి ఎంటర్ టైన్ మెంట్స్, బన్నీ వాస్ వర్క్స్ బ్యానర్స్ పై వంశీ నందిపాటి, బన్నీ వాస్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు తీసుకొస్తున్నారు. ఈ రోజు జరిగిన ఇంటర్వ్యూలో సినిమా హైలైట్స్ తెలిపారు డైరెక్టర్ సాయిలు కంపాటి.మాది వరంగల్ జిల్లా. చిన్నప్పటి నుంచే సినిమాల మీద ఆసక్తి ఉండేది. అప్పుడు 16 టీన్స్, సంపంగి ఇలాంటి మూవీస్ చూసి సినిమాల పట్ల ఆకర్షితుడిని అయ్యాను. బీటెక్ పూర్తి చేసిన తర్వాత ఉద్యోగాల ప్రయత్నాలు చేసినా, నా మనసంతా సినిమాల వైపే ఉండేది. కొన్ని స్క్రిప్ట్స్ రెడీ చేసుకోవడం మొదలుపెట్టా. మొదట్లో కమర్షియల్ స్క్రిప్ట్స్ గురించి ఆలోచించినా, ఆ తర్వాత మనదైన నేటివిటీ, మన ఆత్మ ఆ మూవీలో కనిపించాలి అనిపించింది. ఆ తరహా స్క్రిప్ట్స్ రాయడం ప్రారంభించా. డైరెక్టర్స్ వేణు ఊడుగుల, శ్రీకాంత్ అడ్డాల గారి దగ్గర డైరెక్షన్ డిపార్ట్ మెంట్ లో వర్క్ చేశా. ఒకరోజు వేణు ఊడుగుల అన్నకు "రాజు వెడ్స్ రాంబాయి" కథ చెప్పాను. ఆయనకు బాగా నచ్చింది. ఆ తర్వాత అది చేశాక. సినిమా అవకాశం ఇచ్చారు.ఇది పరువు హత్యకు సంబంధించిన కథ కాదు. కానీ అలాంటిదే. రాజు తన ప్రేయసి రాంబాయిని పెళ్లి చేసుకున్నట్లే ఊహించుకుని రాజు వెడ్స్ రాంబాయి అని రాస్తుంటాడు. ఈ కథలో ప్రేమికులకు ఏం జరిగింది అనేది మాత్రం తెరపైనే చూడాలి. నేను చిన్నప్పుడు ఈ ఘటన గురించి విన్నాను. అప్పట్లో మా దగ్గర సొసైటీలో ఎవరికైనా ఏదైనా గొడవ జరిగితే అన్నలు వచ్చి కొట్టి, బెదిరించి ఆ ఇష్యూను సెటిల్ చేసేవాళ్లు. ఈ కథలో బాధిత కుటుంబం వాళ్లను కలిసి ఇలా సినిమా చేస్తున్నానని అడిగితే, సినిమా చేయి గానీ మా పేర్లు, ఫొటోస్ బయటకు రాకుండా చూడమని కోరారు. 2004లో ఈ ఘటన జరిగింది.



## కుమామోటో మాస్టర్స్:
# సెమీస్‌లో లక్ష్య ఓటమి

**న్యూఢిల్లీ:** కుమామోటో మాస్టర్స్ 2025, సెమీస్‌లో కెంటా నిషిమోటో చేతిలో భారత్ షట్లర్ లక్ష్య సేన్ ఓటమిపాలయ్యాడు. జపాన్‌లోని కుమామోటో నగరంలో శనివారం జరిగిన మాస్టర్స్ సూపర్ 500 టోర్నమెంట్‌లో భారత ఏస్ లక్ష్య సేన్ సెమీఫైనల్స్ నుంచి నిష్క్రమించాడు. 77 నిమిషాల పాటు జరిగిన మూడు గేమ్‌ల మ్యాచ్‌లో అతను హోమ్



ఫేవరెట్ కెంటా నిషిమోటో చేతిలో 19-21, 21-14, 12-21 తేడాతో పరాజయం చెందాడు. దీంతో ఈ సంవత్సరంలో తన రెండవ ఫైనల్‌కు చేరుకోలేక పోయాడు. ఇండోనేషియా ఓపెన్ ప్రిక్వార్టర్ ఫైనల్ తర్వాత నిషిమోటోపై సేన్ వరుసగా ఇది రెండో ఓటమి. ఇప్పుడు వారి హెడ్‌టుహెడ్ రికార్డును 3-3తో సమం చేసింది. ఈరోజు జరిగిన సెమీస్‌లో లక్ష్య తొలి గేమ్‌లో మంచి ఆరంభాన్ని పొందినా, నిషిమోటో అతనిపై కొంత ఒత్తిడి తెచ్చాడు. గట్టి పోటి ఉన్న మొదటి గేమ్‌లో 19-21తో ఓడిపోయాడు. అదేవిధంగా, నిషిమోటో రెండవ గేమ్‌లో మంచి ఆరంభాన్ని పొందాడు, కానీ ఈసారి దాన్ని గోల్‌గా మార్చలేక పోవడంతో 14-21 తేడాతో ఓడిపోయాడు. ఇక చివరి గేమ్‌లో అనుభవజ్ఞుడైన జపనీస్ షట్లర్ ఆట అంతటా తన ఆధిక్యాన్ని కొనసాగించాడు. దీంతో టోర్నీని సులభంగా 21-12తో స్కోరు చేశాడు. ఫలితంగా మిగిలిన ఏకైక పోటీదారు లక్ష్య ఈ ఓటమితో కుమామోటో మాస్టర్స్‌లో సెమీఫైనల్ దశలో భారత్ ప్రచారం ముగిసినట్లయింది. ఈ ఫలితం ఈ సంవత్సరం వరల్డ్ టూర్ ఫైనల్స్‌లో స్థానం కోసం లక్ష్య ప్రయత్నం కూడా దాదాపు ముగిసింది. అతను ప్రస్తుతం టూర్ ర్యాంకింగ్స్‌లో 13వ స్థానంలో ఉన్నాడు. ఈ సంవత్సరం వరల్డ్ టూర్ ఫైనల్స్, ఆస్ట్రేలియన్ ఓపెన్ వరకు అతనికి పోటీ మాత్రమే మిగిలి ఉంది, కానీ అందుబాటులో ఉన్న టాప్8 స్థానాల కోసం లక్ష్య ఇంకా చాలా తేడాతో వెనుకబడి ఉన్నాడు.

# తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 189 రన్స్‌కు ఆలౌట్
## 63 పరుగుల ఆధిక్యంలో దక్షిణాఫ్రికా

**న్యూఢిల్లీ:** సౌతాఫ్రికాతో తొలి టెస్ట్ తొలి ఇన్నింగ్స్‌లో 189 పరుగులకు టీమిండియా ఆలౌట్ అయింది. 30 పరుగుల లోటుతో రెండో ఇన్నింగ్స్‌ను ప్రారంభించిన దక్షిణాఫ్రికా రెండో రోజు శనివారం ఆట ముగిసే సమయానికి 35 ఓవర్లలో 7 వికెట్లకు 93 పరుగులు చేసింది. మొత్తంగా దక్షిణాఫ్రికా 63 పరుగుల ఆధిక్యంలో ఉంది. క్రీజులో కెప్టెన్ టెంబా బవుమా(29 బ్యాటింగ్) ఒంటరి పోరాటం చేయగా మిగతా బ్యాటర్లు విఫలమయ్యారు. బవుమాతో పాటు



టెయిలెండర్ కోర్బిన్ బోష్(1 బ్యాటింగ్) క్రీజులో ఉన్నాడు. భారత బౌలర్లలో రవీంద్ర జడేజా(4/29) నాలుగు వికెట్లు, కుల్దీప్ యాదవ్(2/12) రెండు వికెట్లు, అక్షర్ పటేల్‌కు ఓ వికెట్ దక్కింది. అంతకుముందు 37/1 ఓవర్‌నైట్ స్కోర్‌తో రెండో రోజు ఆటను ప్రారంభించిన భారత్ 189 పరుగులకు ఆలౌటైంది. కేఎల్ రాహుల్(39), వాషింగ్టన్ సుందర్(29) టాప్ స్కోరర్లుగా నిలిచారు. రిషభ్ పంత్(27), రవీంద్ర జడేజా(27) పర్వలేదనిపించారు. సౌతాఫ్రికా బౌలర్లలో మార్కో జాన్సెన్(3/35), సిమన్ హార్మర్(4/30) భారత్ పతనాన్ని శాసించగా.. కేశవ్ మహరాజ్, కోర్బిన్ బోష్ చెరో వికెట్ పడగొట్టారు. పిచ్ పూర్తిగా బౌలర్లకు సహకరించడంతో శనివారం ఒక్క రోజే 17 వికెట్లు నేలకూలాయి. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన సౌతాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో 159 పరుగులకు ఆలౌటైంది. ఎయిడెన్ మార్క్‌రమ్(48 బంతుల్లో 5 ఫోర్లు, సిక్స్‌తో 31), వియాన్ మల్డర్(51 బంతుల్లో 3 ఫోర్లతో 24), ర్యాన్ రికెల్టన్(22 బంతుల్లో 4 ఫోర్లతో 23), టోనీ డీ జోర్జి(55 బంతుల్లో ఫోర్, సిక్స్‌తో 24) టాప్ స్కోరర్లుగా నిలిచారు. భారత బౌలర్లలో జస్‌ప్రీత్ బుమ్రా(5/27) ఐదు వికెట్లతో సఫారీ పతనాన్ని శాసించగా, మహమ్మద్ సిరాజ్(2/47), కుల్దీప్ యాదవ్(2/36) రెండేసి వికెట్లు పడగొట్టారు. అక్షర్ పటేల్‌కు ఒక వికెట్ దక్కింది.




బిల్లీ జీన్ కింగ్ కప్ ప్లేఆఫ్స్‌లో

# స్లోవేనియా విక్టరీ

**న్యూఢిల్లీ:** బిల్లీ జీన్‌కింగ్‌కప్ 2025లో భారత్‌తో తలపడే ముందు ప్లేఆఫ్స్‌లో స్లోవేనియా 2-1 తేడాతో నెదర్లాండ్స్‌ను ఓడించింది. దీంతో స్లోవేనియాకు చెందిన తమరా జిడాన్సెక్ (ప్రపంచ నంబరు 162), కాజా జువాన్ (98) వరుసగా అరాంక్సా రస్(139),సుజాన్ లామెన్స్ (87) లలో ఉన్నతర్యాంక్ పొందిన ప్రత్యర్థులను ఓడించడం ద్వారాస్థాయిని పెంచుకుంది. శనివారం జరిగిన డబుల్స్ లో,డచ్ ద్వయం లామెన్స్-డెమి షుర్స్ డాలియా జాకుపోవిక్-నికా రాడిసిక్‌పై జోడీపై విజయం సాధించింది. 2021 ఫ్రెంచ్ ఓపెన్ సెమీఫైనలిస్ట్ తమరా, సౌత్ పా అరాంటెక్సాపై షార్ట్‌వర్క్ చేసి, ప్రతిభను ప్రదర్శించింది. మొదటి సెట్‌లో షార్ట్ బాల్స్‌పై విజృంభించింది. 34 ఏళ్ల అరాంటెక్సా రెండవ సెట్‌లో ఫ్లాట్ గ్రౌండ్ స్ట్రోక్‌లను కొట్టి టైబ్రేక్ వచ్చింది. ఓవర్‌హెడ్ ఫోర్‌హ్యాండ్‌ను కొట్టడంలో నిష్ణాతు రాలు తమరా అప్రోచ్ షాట్ కార్నర్‌ల నేపథ్యంలో నెట్‌లోకి దూసుకెళ్లి పాయింట్లను అధికమించేందుకు వీలు కల్పించింది. ఇక గ్రూప్‌లోని ఇద్దరు ఆటగాళ్లలో సుజాన్ శక్తివంతమైన ఫోర్‌హ్యాండ్‌లను కొట్టగా, కాజా 2-5 తేడాతో ఉన్న ప్రతికూ లతను అధిగమించి మొదటి సెట్‌ను 76(7)తో గెలుచుకున్నాడు. ఆతర్వాత సుజాన్ ప్రత్యర్థిని ఓడించి, కీలకమైన సమయాల్లో సర్వీస్‌ను నిలబెట్టుకుని రెండవ సెట్‌ను ముగించాడు. ఇక ఆతిథ్య భారత్ ఫేవరెట్ స్లోవేనియాతో తలపడుతుంది. స్లోవేనియా భారత్‌ను ఓడిస్తే, మాజీ జట్టు ఈ మూడు జట్ల గ్రూప్‌లో తొలి విజేతగా నిలుస్తుంది.

## ఐపిఎల్ ట్రేడ్ విండో:
# 8 మంది ప్లేయర్లు ఫిక్స్
## సంజూ నుంచి అర్జున్ వరకు డీల్



**న్యూఢిల్లీ:** ఐపీఎల్ 2026కు సంబంధించి వచ్చే నెలలో జరగనున్న మినీ వేలానికి ముందు ప్లేయర్ల ట్రేడింగ్ విండో ముగిసింది. ఈ పద్ధతి ద్వారా మొత్తం 8 మంది ఆటగాళ్లను వివిధ ఫ్రాంచైజీలు పరస్పరం మార్పిడి చేసుకున్నారు. సీనియర్ ఆల్ రౌండర్, చెన్నై సూపర్ కింగ్స్ మాజీ కెప్టెన్ రవీంద్ర జడేజా రాబోయే ఐపీఎల్ సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తాడు. చెన్నై తరపున 12 సీజన్లు ఆడిన జడేజా 250 కంటే ఎక్కువ మ్యాచ్‌లు ఆడాడు. ఐపీఎల్ సీనియర్ ఆటగాళ్లలో ఒకడుగా ఉన్న జడేజా వాణిజ్య ఒప్పందంలో భాగంగా అతని లీగ్ ఫీజును రూ.18 కోట్ల నుండి రూ.14 కోట్లకు సవరించారు. రాజస్థాన్ కెప్టెన్, వికెట్ కీపర్ బ్యాటర్ సంజూ సామ్సన్ ప్రస్తుత లీగ్ ఫీజు రూ.18 కోట్లతో చెన్నై తరపున ప్రాతినిధ్యం వహిస్తాడు.

లీగ్‌లో అత్యంత అనుభవజ్ఞులైన ఆటగాళ్లలో ఒకరైన సామ్సన్ 177 ఐపీఎల్ మ్యాచ్‌లు ఆడాడు. సంజూ ఐపీఎల్ కెరీర్‌లో ఇప్పటి వరకు ఢిల్లీ, రాజస్థాన్ తరుపున ఆడాడు. సీఎస్‌కే అతడికి మూడో ఫ్రాంచైజీ అవుతుంది. ఇక ఇంగ్లాండ్ ఆల్ రౌండర్ సామ్ కర్రాన్ చెన్నై నుండి రాజస్థాన్‌కు మారాడు. అతని ప్రస్తుత లీగ్ ఫీజు రూ.2.4 కోట్ల మొత్తాన్నే అందుకోనున్నాడు. 27 ఏళ్ల ఈ ఆటగాడు ఇప్పటి వరకు 64 ఐపీఎల్ మ్యాచ్‌లు పంజాబ్ కింగ్స్, చెన్నై సూపర్ కింగ్స్ తరుపున ఆడాడు. రాజస్థాన్ అతడికి మూడో ఫ్రాంచైజీ కానుంది. కాగా భారత్ వెటరన్ పేసర్ మహ్మద్ షమీ సన్‌రైజర్స్ హైదరాబాద్ నుంచి లక్నో కు మారాడు. ప్రస్తుత ఫీజు రూ.10 కోట్ల మొత్తాన్నే అతడు ఐపీఎల్ 2026 సీజన్‌లోనూ జీతంగా అందుకోనున్నాడు.

2013లో ఐపీఎల్ లో అరంగ్రేటం చేసిన షమీ ఇప్పటి వరకు 119 ఐపీఎల్ మ్యాచ్‌లు ఆడాడు. లెగ్ స్పిన్నర్ అయిన మయాంక్ మార్కండే కోల్‌కతా నుంచి తన పాత ఫ్రాంచైజీ అయిన ముంబైకు తిరిగి వచ్చాడు. తన ప్రస్తుత ఫీజు రూ.30లక్షలతోనే అతడు ముంబైలో చేరాడు. మార్కండే తన ఐపీఎల్ కెరీర్‌ను ముంబైతోనే ప్రారంభించాడు. ఆ తరువాత అతడు రాజస్థాన్, సన్‌రైజర్స్ హైదరాబాద్, కేకేఆర్ తరుపున తరుపున ఆడాడు. అలాగే గత కొన్నాళ్లుగా ముంబైలో భాగమైన అర్జున్ టెండూల్కర్ లక్నోకు మారాడు. అతడి ప్రస్తుత ఫీజు రూ.30లక్షలతోనే అతడు లక్నోలో చేరాడు. రాజస్థాన్ ట్రేడ్ ద్వారా నితీష్ రాణా ఢిల్లీ క్యాపిటల్స్‌కు మారాడు. అతడు ప్రస్తుత ఫీజు రూ.4.2 కోట్లతోనే ఢిల్లీకి వెళ్లాడు. ఐపీఎల్‌లో అతడు 100కు పైగా మ్యాచ్‌లు ఆడాడు.

ఢిల్లీ నుండి విజయవంతమైన ట్రేడ్ తర్వాత ఆల్ రౌండర్ డోనోవన్ ఫెరీరా తన మొదటి ఫ్రాంచైజీ రాజస్థాన్‌కి తిరిగి వచ్చాడు. బదిలీ ఒప్పందం ప్రకారం అతని ఫీజును రూ.75 లక్షల నుండి రూ.1 కోటికి పెంచారు.

# శ్రీలంకపై పాకిస్థాన్ ఘన విజయం

**న్యూఢిల్లీ:** వైట్‌బాల్ క్రికెట్‌లో పాకిస్తాన్ తమ జైత్ర యాత్రను కొనసాగిస్తోంది. రావల్పిండి వేదికగా శ్రీలంకతో జరిగిన రెండో వన్డేలో 8 వికెట్లు తేడాతో పాకిస్తాన్ ఘన విజయం సాధించింది. తీంతో మూడు వన్డేల సిరీస్‌ను మరో మ్యాచ్ మిగిలిఉండగానే 2-0 తేడాతో పాక్ సేన సొంతం చేసుకుంది.

ఈ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన శ్రీలంక నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్లు నష్టానికి 288 పరుగులు చేసింది. లంక ఇన్నింగ్స్‌లో జనిత్ లియానగే (54) టాప్ స్కోరర్‌గా నిలవగా, కమిందు మెండిస్ (44), హసరంగా (37 నాటౌట్), సమరవిక్రమ (42) రాణించారు. పాకిస్తాన్ బౌలర్లలో అబ్రార్ అహ్మద్, హారిస్ రవూఫ్ తలా మూడేసి వికెట్లు పడకొట్టారు. అనంతరం 289 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన పాకిస్తాన్ కేవలం 2 వికెట్లు మాత్రమే కోల్పోయి 48.2 ఓవర్లలో ఛేదించింది. పాక్ స్టార్ ప్లేయర్ ఆజం అజేయ సెంచరీతో చెలరేగాడు. సుమారు రెండున్నరేళ్ల తర్వాత బాబర్ అంతర్జాతీయ సెంచరీ మార్క్‌ను అందుకున్నాడు. ఈ మాజీ కెప్టెన్ 119 బంతుల్లో 8 ఫోర్ల సాయంతో 102 పరుగులు చేసి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు.

పాక్ బ్యాటర్లలో ఓపెనర్ ఫఖర్ జమాన్ (78), మహ్మద్ రిజ్వాన్ (51 నాటౌట్) హాఫ్ సెంచరీలతో రాణించారు. బాబర్ అజం, మహ్మద్ రిజ్వాన్‌లు మూడో వికెట్‌కు 103 పరుగుల అజేయ భాగస్వామ్యం నెలకొల్పారు. లంక బౌలర్లలో చమీరా ఒక్కడే రెండు వికెట్లు పడగొట్టాడు.

# వాణిజ్యం

# 2043నాటికి 20వేల కొత్త విమానాలు
## భారత్, చైనాల్లోనే పెరుగుతున్న విమానయాన రంగం!

**న్యూఢిల్లీ, నవంబరు 15:** విమానయాన రంగంలో ఆసియాపసిఫిక్‌ప్రాంతం ప్రపంచంలోనే అతిపెద్ద ఏవియేషన్‌మార్కెట్‌గా నిలుస్తుందని, రానున్న రెండు దశాబ్దాల్లో ఇదే నమోదవుతుందని ప్రముఖ విమాన తయారీ సంస్థ ఎయిర్‌బస్ అంచనావేసింది. 2043 నాటికి 19,560 కొత్త విమానాలు



అవసరం అవుతాయని అంచనావేసింది. ఆర్థిక వృద్ధి, పట్టణీకరణ పెరగడం, ఎయిర్‌ట్రావెల్‌పట్ల ఆసక్తిపెరగడంతో ఆసియా పసిఫిక్ ప్రాంతంలో విమానయాన రంగానికిమంచి భవిష్యత్తు ఉంటుందని అంచనావేసింది. అత్యధికంగా భారత్,చైనాలనుంచే ఈ వృద్ధినమోదుకాగలదని కూడా స్పష్టంచేసింది. భారత్‌లో దేశీయ ఎయిర్‌ట్రాఫిక్ శరవేగంగాపెరుగుతోంది. ప్రాంతీయ కనెక్టివిటీ పెరగడం కూడా ఇందుకు కారణం. వచ్చే 20 ఏళ్లకు భారత్‌కు 2200 కొత్త విమానాలు అవసరం అవుతాయని స్వల్పదూరం రూట్లలో సింగిల్ ఐసిల్ జెట్‌లు కూడా ఉంటాయని వెల్లడించింది. చైనా ఇప్పటికే ప్రపంచ వైమానికరంగ మార్కెట్‌లో అతిపెద్ద మార్కెట్ అన్నది తేలింది. నేషనల్ ఏవియేషన్‌నెట్‌వర్క్‌లో ద్వితీయ శ్రేణి నగరాలకు చైనా విస్తరిస్తోంది. సింగిల్ ఐసిల్, వైడ్‌బాడీ విమానాలు కూడా ఎక్కువ అవసరం అవుతాయి. పాతవాటిస్థానంలో కొత్తవాటిని చేర్చుకుంటుందని ఎయిర్‌బస్ అంచనావేసింది. ఆసియా పసిఫిక్ రీజియన్‌లో నిర్వహణ,శిక్షణ, డిజిటల్ ఆపరేషన్లపరంగా శరవేగంగా పెరుగుతుందని వెల్లడించింది. ఈ మార్కెట్ 2043 నాటికి రెట్టింపుస్థాయిలో వృదిధచెందుతుందని తెలిపింది. అయితే మౌలికవసరుల కల్పనపరంగా ఈ రెండుదేశాలకు కొన్ని కొత్తసవాళ్లు ఎదురుకావచ్చని కూడా వెల్లడించింది.

# టిమ్‌కూక్ వారసుడిపై అంచనాల జోరు!

**కాలిఫోర్నియా, నవంబరు 15:** ప్రపంచంలోనే అత్యంత పెద్దదయిన మొబైల్ తయారీ సంస్థ యాపిల్ సిఇఒ టిమ్‌కూక్ 65 ఏళ్ల పూర్తిచేసుకోవడంతో ఆయన సిఇఒ బాధ్యతలనుంచి వైదొలుగుతారన్న ప్రచారం జోరందుకుంది. దీంతో టిమ్ కుక్ తర్వాత యాపిల్‌కు తదుపరి సీఈవో ఎవరన్న చర్చ మొదలైంది. టిమ్ కుక్ వారసుడిగా సీఈవో రేసులో సంస్థలో



పనిచేస్తున్న జాన్ టర్నస్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. జాన్ ప్రస్తుతం యాపిల్‌లో హార్డ్‌వేర్ ఇంజినీరింగ్ విభాగంలో సీనియర్ వైస్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. టిమ్ కుక్ తర్వాత ఆ అత్యున్నత పదవిని చేపట్టబోయే వ్యక్తి జాన్ టర్నస్‌గా ప్రచారం జరుగుతోంది. జాన్ దాదాపు 24 సంవత్సరాలుగా యాపిల్‌లో ఉంటూ కీలక పదవులను చేపట్టారు. ప్రస్తుతం ఆయన వయసు 50 ఏళ్లు. యాపిల్ సీఈవోగా బాధ్యతలు తీసుకున్నప్పుడు టిక్ కుక్ వయసు కూడా 50 సంవత్సరాలే. 2011లో టిమ్ కుక్ యాపిల్ సీఈవోగా బాధ్యతలు స్వీకరించారు. అప్పటి నుంచి సంస్థను ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లడంలో ఎంతో కృషి చేశారు. ఆయన నాయకత్వంలో కంపెనీ తన ఉత్పత్తి శ్రేణిని భారీగా విస్తరించింది. టిమ్ కుక్ యాపిల్ ఆపరేషనల్ మాస్టర్ మైండ్ అయితే జాన్ టర్నస్ హార్డ్‌వేర్ ఆర్కిటెక్ట్. టర్నస్ 2001 లో యాపిల్‌లో చేరారు. ఆయనకు టిమ్ కుక్ దగ్గర మంచి పేరు ఉంది. అయితే సీఈవో బాధ్యతల నుంచి వైదొలిగే అంశం గురించి టిమ్ కుక్ ఇప్పటివరకు ఎలాంటి బహిరంగప్రకటన చేయలేదు.

# ఉద్యోగులకు ఇన్ఫోసిస్ బోనస్!





**బెంగళూరు, నవంబరు 15:** ఐటి దిగ్గజకంపెనీ ఇన్ఫో సిస్ ఉద్యోగులకు పనితీరు ఆధారిత బోనస్‌ను ప్రకటించింది. వివిధ కేటగిరీల్లో ఉన్న ఉద్యోగులకు వారి జీతాలు ఆధారంగా పనితీరును బట్టి బోనస్‌ను ప్రకటించింది. 75 శాతంమంది ఉద్యోగులు బోనస్‌కు అర్హత సాధించినట్లు కంపెనీ ప్రకటించింది. కీలక పోస్టుల్లో ఉన్నవారు, మధ్యస్థాయి ఉద్యోగులు చెల్లింపుల్లో కొంత తగ్గినట్లుగుర్తించారు. ఏప్రిల్ జూన్ సైకిల్‌తోపోలిస్తే సెప్టెంబరులో తగ్గిందన్న ఆందోలన ఉంది. మొత్తంగా కంపెనీ బోనస్ సగటున 80శాతంవరకూ ఉంది. ఔట్‌స్టాండింగ్ కేటగిరీవారికి 83శాతం లభించింది. 78.5శాతం కమెండబుల్ పనితీరుచూపినవారికి, 75శాతం అంచనాలు చేరుకున్నవారికి బోనస్ లభించింది. బోనస్ శాతం దిగువస్థాయి ఉద్యోగులవరకూ క్రమేపీ తగ్గుతూ వచ్చింది. మొత్తంగా అర్హత పొందిన ఉద్యోగులకు 70.5శాతంనుంచి 83శాతం వరకూ బోనస్ లభించింది. తమకు లభించిన బోనస్ గత త్రైమాసికం కంటే 5నుంచి 7శాతం తక్కువ ఉందని వెల్లడించారు. 4,5,6 లెవల్ ఉదోనయగులు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు, టెక్నికల్ లీడ్స్, సీనియర్‌మేనేజర్లు వంటి వాఉన్నారు.

# కొత్తసంస్థల్లో బెర్క్‌షైర్ హాత్‌వే పెట్టుబడులు!

**న్యూయార్కు, నవంబరు 15:** స్టాక్ గురు 95ఏళ్ల బెర్క్‌షైర్ హాత్‌వే సిఇఒ వారెన్ బఫెట్ సిఇఒ పదవినుంచి ఈ ఏడాది చివరిలో వైదొలగాలని నిర్ణయించుకన్నారు. ఈ లోపు ఆయన తన సంపదలో మరికొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నారు. 382 బిలియన్ డాలర్లవరకూ ఉన్న నగదు నిల్వలను కొత్త విభాగాల్లో పెట్టుబడులు పెడుతున్నారు. ఒక్సిడెంటల్‌పెట్రోలియమ్ పెట్రోకెమికల్ యూనిట్‌లో 9.7 బిలియన్ డాలర్లు, యునైటెడ్ హెల్త్‌గ్రూప్‌లో 1.6 బిలియన్ డాలర్ల వాటాను కొనుగోలుకు నిర్ణయించారు. అలాగే తమ పెట్టుబడులను క్రమబద్ధీకరించేక్రమంలో కొన్ని సంస్థల్లో



పెట్టుబడులు కుదించారు. బ్యాంక్ ఆఫ్ అమెరికాలో 37.2 మిలియన్ షేర్లను విక్రయిస్తున్నారు. బ్యాంకులో 7.7శాతం వాటా ఉంది. అలాగే యుఎస్ హోం బిల్డర్ డి.ఆర్ హోర్టన్‌నుంచి పూర్తిగా వైదొలిగింది. యాపిల్‌లో కూడా తన వాటా పరిస్థితిని సమీక్షిస్తోంది. కంపెనీ 280 మిలియన్ వాటాలను 238.2 మిలియన్ వాటాలకు కుదించింది. ఒకప్పుడు అత్యధికంగా ఉనన యాపిల్‌లోని వాటాలను 90 కోట్లవరకూ విక్రయించింది. ఇప్పటికీ బెర్క్‌షైర్ కంపెనీకి యాపిల్‌లో అతిపెద్ద వాటాగా ఉంది. 60.7 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. అలాగే కంపెనీ గూగుల్ మాతృసంస్థ ఆల్ఫాబెట్‌లో కూడా పెట్టుబడులు పెట్టింది. యాపిల్, బ్యాంక్ ఆఫ్ అమెరికాల్లో కుదించిన తర్వాత ఇపుడు ఆల్ఫాబెట్‌వైపు బెర్క్‌షైర్ దృష్టిపెట్టింది.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.